Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 76, పేజీలు - 12
గురువారం, జూన్ 1, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# పయనం ఎటు.?

## - కమలం పార్టీ ఎందుకు కలవర పడుతోంది.?





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భారత రాష్ట్ర సమితి బహిష్కృత నేతలు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కమలం పార్టీలో చేరేందుకు ఇష్టపడటం లేదా? ఈటెల రాజేందర్, రఘునందన్ రావు వంటి వారు వెళ్ళినప్పటికీ భవిష్యత్తు మీద ఆశలు కనిపించడం లేదా? పైగా భారతీయ జనతా పార్టీలో వర్గ పోరు ఎక్కువైందా? ఇదే వారిని కమలం పార్టీకి దూరంగా అడుగులు వేయిస్తోందా? దీనికి అవును అనే సమాధానాలు చెప్తున్నారు రాజకీయ విశ్లేషకులు. భారత రాష్ట్ర సమితి నుంచి బహిష్కరణకు గురైన తర్వాత తాము ఏ పార్టీలో చేరుతాం అనే విషయాన్ని ఇంతవరకు వారు స్పష్టం చేయలేదు. పైగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ కేసీఆర్ పై విమర్శల దాడి పెంచారు. అయితే ఇదే సమయంలో అటు పొంగులేటి, ఇటు జూపల్లి కృష్ణారావు అనుచరులు రాజకీయ ప్రయాణం ఎటువైపో చెప్పాలని ఒత్తిడి తెస్తున్నారు. అయితే వారు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం మొన్నటిదాకా ఒకింత సందిగ్ధానికి గురి చేయగా ఇప్పుడు వారి అడుగులు కమలానికి దూరంగా జరుగుతున్నాయనే సంకేతాలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి.

### కాంగ్రెస్ లో చేరతారనే ప్రచారం

బీఆర్ఎస్ బహిష్కృత నేతలు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ లోనే చేరుతారంటూ ప్రచారం ఊపందుకుంది. బీజేపీ చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ మొన్న చేసిన ఓ ప్రకటనతో జూపల్లి, పొంగులేటి కాంగ్రెలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్టు స్పష్టం కాగా, జూన్ 8వ తేదీన వారిద్దరూ హస్తం గూటికి వెళ్తారని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. చర్చోపచర్చల అనంతరం వారిద్దరూ కాంగ్రెస్ లోనే చేరేందుకు నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. జూపల్లి కృష్ణారావు సొంత నియోజకవర్గం నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్‌లోని తన అనుచరులు, అభిమానుల నుంచి విస్తృత స్థాయిలో వచ్చిన అభిప్రాయాలకు తోడు, ఉమ్మడి పాలమూరు జిల్లాలోని వనపర్తి, నాగర్‌కర్నూల్, అలంపూర్, గద్వాల, అచ్చంపేట నియోజకవర్గాల్లో తనతో కలిసొచ్చేవారి అభిప్రాయాల మేరకు కాంగ్రెస్ లోనే చేరాలనే తుది నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని జూపల్లి సన్నిహితులు, అనుచరులు బహిరంగంగానే తెలియజేస్తున్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జూపల్లిని కాంగ్రెస్ తో పాటు బీజేపీ నేతలు సైతం తమ పార్టీలో చేర్చుకునేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. కాంగ్రెస్ అధిష్ఠాన దూతలతో పాటు, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సైతం జూపల్లిని కాంగ్రెస్ లోకి ఆహ్వానించినట్లు ఆయన అనుచరుల్లో ప్రచారం సాగుతోంది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజునే కాంగ్రెస్ లో చేరాలని తొలుత నిర్ణయించిన ప్పటికీ, తాజాగా జూన్ 8వ తేదీన చేరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

### పొంగులేటి జూన్ 20 లోపు.?

ఖమ్మంలో జూన్ 20లోపు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు సభ ఉండనుండగా ఆ సభ అనంతరం పొంగులేటి ఆయన అనుచరులు కాంగ్రెస్ లో చేరే నిర్ణయాన్ని ప్రకటిస్తారని తెలుస్తోంది. జూన్ నెలాఖరులోపు ఖమ్మంలో మరో భారీ బహిరంగ సభ పెట్టి కాంగ్రెస్ ముఖ్య నేతలను ఖమ్మం ఆహ్వానించి ఆ పార్టీలో చేరే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్ తో విభేదించినప్పటి నుంచి మిగతా 8లో

# బీజేపీలోనూ లొసుగులున్నాయ్

## - ప్రతిపక్షాలు కలిసి నడిస్తే ఓడించటం సులువే



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్నారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో ఓ యూనివర్సిటీలో ఎన్ఆర్ఐ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనేక అంశాలపై తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. అదే సమయంలో ప్రధాని మోదీ సర్కార్‌పైనా విమర్శలు చేశారు. ఇటీవల కర్ణాటకలో కాంగ్రెస్ ఘన విజయం సాధించడాన్నీ ప్రస్తావించారు. ఇందుకు పార్టీ అనుసరించిన వ్యూహాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు రాహుల్ గాంధీ. 2024 ఎన్నికల్లోనూ ఇదే స్ట్రాటెజీతో ముందుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. మిగతా 8లో

# బ్రాహ్మణులపై వరాల జల్లు

## - అర్చకులకు సీఎం కేసీఆర్ గుడ్‌న్యూస్
## - గౌరవభృతి పెంచుతూ నిర్ణయం - ఇక నుంచి ప్రతి నెలా రూ. 5 వేలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలోని అర్చకులకు సీఎం కేసీఆర్ గుడ్ న్యూస్ చెప్పారు. బ్రహ్మణ పరిషత్ ద్వారా వేదశాస్త్ర పండితులకు ప్రతినెలా ఇస్తున్న గౌరవ భృతిని రూ.2500 నుంచి రూ. 5 వేలకు పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటంచారు. హైదరాబాద్ శేరిలింగంపల్లి నియోవర్గపరిధిలోని గోపన్‌పల్లిలో నిర్మించిన విప్రహిత బ్రహ్మణ సంక్షేమ సదనాన్ని సీఎం కేసీఆర్ మిగతా 8లో

# జగన్ చేతికి చంద్రబాబు అస్త్రం

## - ఎన్నికల వేళ సెల్ఫ్ గోల్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు ఆత్మరక్షణలో పడ్డారా. మహానాడు వేదికగా చంద్రబాబు సెల్ఫ్ గోల్ చేసుకున్నారు. జగన్ రూటే కరెక్ట్ అంటూ పరోక్షంగా సర్టిఫికెట్ ఇచ్చేసారు. ముఖ్యమంత్రి ట్రాప్ లో చంద్రబాబు చిక్కుకున్నారు. టీడీపీ తాను అమలు చేస్తున్న సంక్షేమం అడ్డుకుంటున్నారనే ప్రచారం తిప్పికొట్టేందుకు వేసిన ఎత్తుగడ బూమ్ రాంగ్ అయింది. ఇప్పుడు ఎన్నికలు సంక్షేమం కేంద్రంగా జరిగేలా అవకాశం ఇచ్చారు. సహజంగానే అధికారంలో ఉన్న జగన్ కు ఈ అవకాశం అస్త్రంగా మారుతోంది

### నవ్ ఆర్ నెవర్ గా

రానున్న ఎన్నికలను టీడీపీ అధినేత చంద్రబాబు నవ్ ఆర్ నెవర్ గా తేల్చారు. కురుక్షేత్రంగా అభివర్ణించారు. మహానాడు లో ఎన్నికల సమరశంఖం పూరించారు. ఇదే వేదిక నుంచి ఎన్నికల తొలి విడత మేనిఫెస్టో విడుదల చేసారు. అదిరిపోయే సంక్షేమం అందిస్తామని ప్రకటించారు. మేనిఫెస్టోలో మహిళలు, యువత, రైతులు, బీసీ వర్గాలను ఆకట్టుకొనే ప్రయత్నాలు చేసారు. అక్కడే వ్యూహం బెడిసి కొట్టింది. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమం పైన టీడీపీ ఇప్పటి వరకు విమర్శలు చేస్తూ వచ్చింది. ఇదే సమయంలో జగన్ తాను అందిస్తున్న సంక్షేమానికి టీడీపీ అడ్డుపడుతోందని..టీడీపీ అధికారంలోకి వస్తే స్కీంలు ఆగిపోతాయని వ్యూహాత్మక మిగతా 8లో

# బీజేపీ బిగ్ స్కెచ్

- ఈ ప్లాన్ వర్కౌటయ్యేనా.?
- కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవతరణ వేడుకలు
- గోల్కొండ కోటలో నిర్వహణ
- ఎన్నికల స్కెచ్ అంటున్న రాజకీయ విశ్లేషకులు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఎన్నికలు సమీపిస్తున్నాయి. మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈసారి హ్యాట్రిక్ విజయం సాధించాలని బీఆర్ఎస్, అధికారంలోకి రావాలని కాంగ్రెస్, బీజేపీలు ఉవ్విలూరుతున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోకుండా రాజకీయంగా వాడుకునేందుకు పావులు కదుపుతున్నాయి. అందులో భాగంగా జూన్ 2న జరిగే రాష్ట్ర ఆవతరణ వేడుకలను వ్యూహాత్మకంగా వాడుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీలు సిద్ధమయ్యాయి. రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలను వైభవోపేతంగా, ఘనంగా నిర్వహించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. గ్రామ స్థాయి నుంచి రాజధాని హైదరాబాద్ వరకు జూన్ 2 నుంచి 21 రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సీఎం కేసీఆర్ ఇప్పటికే ప్రకటించారు.
తాజాగా రాష్ట్ర ఆవతరణ వేడుకల నిర్వహణపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక నిర్ణయం వెల్లడించారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం తరుపున గోల్కొండ కోటలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ గవర్నర్ మిగతా 8లో

## కాంగ్రెస్ హయాంలో ప్రధాని పైనా
# సూపర్ పవర్ ఉండేది

## - ప్రధాని మోడీ తీవ్ర విమర్శలు



**జైపూర్ (ప్రశ్న న్యూస్)** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజస్తాన్‌లో నిర్వహించిన ఓ పబ్లిక్ ర్యాలీలో కాంగ్రెస్ పై తీవ్ర విమర్శలు చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రధానమంత్రి పైనా ఒక సూపర్ పవర్ ఉండేదని అన్నారు. అందుకే ఏ నిర్ణయమైనా సకాలంలో తీసుకునేది కాదని చెప్పారు. '2014 కంటే ముందు మన దేశంలో పరిస్థితులు ఎలా ఉండేవో మీకు గుర్తున్నాయా? అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు వీధుల్లో ఉండేవారు. పెద్ద పెద్ద నగరాలపై ఎప్పుడూ ఏదో ఉగ్రవాదుల దాడి జరిగేది. ప్రధాని పైనా ఒక సూపర్ పవర్ మిగతా 8లో

## ఎక్కడ పని చేయమంటే
# అక్కడ రెడీ

## - జగన్ గురించి తర్వాత మాట్లాడతా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) బలోపేతం కోసం ఇకపై కష్టపడి పని చేస్తానని ఇటీవలే ఆ పార్టీలో చేరిన మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. తనకున్న రాజకీయ అనుభవంతో.. బీజేపీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. హైదరాబాద్, జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు, పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి మధుకర్‌లతో కిరణ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ బీజేపీ అధిష్టానం ఎక్కడి నుంచి పని చేయమంటే, అక్కడే పని చేస్తానని స్పష్టం చేశారు. ఏపీలో పని చేయమంటే అక్కడికే వస్తానని.. తెలంగాణలో పనిచేయమంటే ఇక్కడి నుంచే పని చేస్తానని మిగతా 8లో

# కల్లాల కాడనే కాటికి పోతున్న రైతులు



## - కేసీఆర్‌పై నిప్పులు చెరిగిన షర్మిళ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వరి వేస్తే ఉరేనన్న మాటలను సీఎం చంద్రశేఖర్ రావు అమలు చేస్తున్నాడని వైసీపి తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేసారు. యాసంగి పంటను కొనకుండా కల్లాల కాడనే రైతులను కాటికి పంపుతున్నాడని ఆవేదన వ్యక్తం చేసారు. రెండు నెలలైనా వడ్లు కొంటలేరని, రోడ్లపై పడి ధర్నాలు చేస్తున్నా, ఐకేపీ సెంటర్ల ముందే పారబోసి ధాన్యాన్ని కాలబెడుతున్నా దొరకు చీమ కుట్టినట్లైనా లేదనన్నారు షర్మిళ. రైతులు వరిగోస పడుతున్నా ఒక రివ్యూ కూడా నిర్వహించలేదని ధ్వజమెత్తారు. రాష్ట్రమంతా ధాన్యం కొంటలేరని రైతన్నలు సహనాన్ని వ్యక్తం మిగతా 8లో

# ఎంఐఎం ఆ పని చేయగలదా.?

- అసద్‌కు బండి సంజయ్ సవాల్
- ఎంఐఎం చేతుల్లోనే బీఆర్ఎస్ స్టీరింగ్
- అయినా పాతబస్తీ అభివృద్ధిని విస్మరించారు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఫైర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్‌ల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. బీఆర్ఎస్ స్టీరింగ్ ఎంఐఎం చేతుల్లోనే ఉందని బీజేపీ నేతలు కామెంట్లు చేయగా.. స్టీరింగ్ తన చేతుల్లో ఉంటే పాతబస్తీ ఎందుకు అభివృద్ధి చెందటం లేదని అసద్ ప్రశ్నించారు. పాత బస్తీకి మెట్రో, మిగతా 8లో

# టీడీపీ ఇంఛార్జ్‌గా 'కన్నా'

## మరి 'కోడెల' పరిస్థితి ఏంటీ?

- సత్తెనపల్లి టీడీపీ ఇంఛార్జ్‌గా కన్నా లక్ష్మీనారాయణ
- కన్నాకు బాధ్యతలు అప్పగించిన చంద్రబాబు
- కోడెల వారసుడి పరిస్థితి ఏంటని జోరుగా చర్చలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం పార్టీ చీఫ్ చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గ ఇంఛార్జ్‌గా ఇటీవల టీడీపీలో చేరిన కన్నా లక్ష్మీనారాయణ ను నియమించారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఒక ప్రకటన విడుదల చేశారు. కన్నా ఎంట్రీతో మంత్రి అంబటి రాంబాబుకు చెక్ పెట్టొచ్చని చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. అయితే.. అంబటి రాంబాబు విషయం ఎలా ఉన్నా.. కోడెల వారసుడు శివరామ్ పరిస్థితి ఏంటనే చర్చ జరుగుతోంది. సత్తెనపల్లి పేరు వినగానే అందరికీ కోడెల శివప్రసాదరావు గుర్తొస్తారు. ఈ నియోజకవర్గం నుంచే ఆయన చాలాసార్లు విజయం సాధించారు. కానీ 2019లో సీన్ రివర్స్ అయ్యింది. ఆయన ఓడిపోయారు. ఆ తర్వాత కొన్ని రోజులకే 2019 సెప్టెంబర్‌లో ఆయన మిగతా 8లో

## భావి భారత ప్రధాని కేసీఆర్ కావాలిచల్లా నారాయణ రెడ్డి



**మంథని( ప్రశ్న న్యూస్)**కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు చావు నోట్లో తలపెట్టి నీళ్లు,నిధులు ,నియామకాలు నినాదంతో తెలంగాణ సాధించాడని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పి ఎ సి ఎస్ ఛైర్మెన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు.బుధవారం మంథని లోని మంత్రపురి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో వంద సంవత్సరాల అభివృద్ధి తొమ్మిది సంవత్సరాల లోనే చేసి చూపించిన ఘనత కేసీఆర్ దని అన్నారు.విద్యా వైద్యం,ఉపాధి రంగాలలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందనీ అన్నారు.కేసీఆర్ సుఖ సంతోషాలతో భావి ప్రధాని కావాలని ఆకాంక్షిస్తూ జూన్ 5వ తేదీన కాటారం మండలం గారేపల్లిలో సుదర్శన యాగం నిర్వహిస్తున్నామని తెలిపారు.గ్రూప్ 1,గ్రూప్ 2 విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు.

## దీర్ఘకాలిక ఋణాల చెక్కులు పంపిణీ చేసిన సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని (ప్రశ్న న్యూస్)**మంథని మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు రైతులకు మంజూరైన దీర్ఘకాలిక ఋ ణాలకు సంభందించిన రూ.23లక్షల విలువ గల చెక్కులను సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పంపిణీ చేశారు. మంథనికి చెందిన శెట్టి సతీష్ కు బోర్ వెల్, పైపులైన్, సబ్ మెర్సిబుల్ పంపుసెట్ కు గానూ రూ.5లక్షలు, సిరిపురం గ్రామానికి చెందిన నల్లవెల్లి శ్రీనివాస్ కు రూ.6లక్షలు, గోపాల్ పూర్ గ్రామానికి చెందిన దాసరి రమాదేవికి రూ.3లక్షలు, చిన్న ఓదాల గ్రామానికి చెందిన నాగుల సమ్మయ్యకు రూ.5 లక్షలు, మోతుకు కుమారస్వామికి రూ.4లక్షల విలువ గల చెక్కులను సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీని వాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు ఆపివేసేందుకు ఆర్డీవోకు వినతిపత్రం



**మంథని( ప్రశ్న న్యూస్ )**మంథని మండలం విలోచవరం నుంచి పుట్టపాక మీదుగా వెళుతున్న జాతీయ రహదారి నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని పుట్టపాక గ్రామస్తులు ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. తమ పట్టా భూములు కోల్పోతున్నందున గౌరవ హైకోర్టును ఆశ్రయించినట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. కోటి తీర్పు వచ్చేవరకు నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆర్డీవోకు వినతి పత్రం అందించారు. వినతి పత్రం అందించిన వారిలో స్థానిక ఎంపిటిసి పెగడ శ్రీనివాస్, ముత్తారం, సర్వారం, లక్కారం, రామగిరి రైతులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న చైర్ పర్సన్ పుట్ట శైలజ



**మంథని( ప్రశ్న న్యూస్)**రామగిరి మండలం బేగంపేట గ్రామంలో పల్లపు దేవక్క-మల్లేష్ కుమార్తె అంజలి-శేఖర్ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మంథని మున్సిపల్ ఛైర్పర్సన్ పుట్ట శైలజ ఆమె వెంట బత్తుల విజయలక్ష్మి బు ద్యార్థి రాణి మహిళా సర్పంచులు మహిళ ఎంపీటీసీలు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలందరు సంతోషంగా ఉండాలి

### - ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**పెద్దపల్లి (ప్రశ్న న్యూస్)** రామగుండం నియోజకవర్గం ప్రజలందరు సంతోషంగా ఉండాలనీ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. పాలకుర్తి మండలం పుట్నూర్ గ్రామంలో బోడ్రయి అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం లో రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేసారు. అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా వర్ధిలాలన్నారు. ఎమ్మెల్యే వెంట వైస్ ఎంపీపీ స్వామి సర్పంచ్ రావుల శారద సాగర్ ఎంపిటిసీ గంగధరి రమేశ్ మార్కెట్ కమిటి చైర్మన్ అల్లం రాజన్న నాయకులు మదన్ మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుంది

**- రైతును అగ్రభాగాన నిలిపిన ముఖ్యమంత్రి కేసీఅర్**

**- మాల్కార పి ఎ సి ఎస్ చైర్మన్ బూర్కుంత సతీష్**





శంషాబాద్( ప్రశ్న న్యూస్) రైతు సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని దేశంలో రైతును అగ్ర భాగాన నిలుపుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని రంగారెడ్డి జిల్లా డిసిసీబీఐ డైరెక్టర్ మల్కారం పీఏసీఎస్ చైర్మన్ భూర్కుంట సతీష్ తెలిపారు. శంషాబాద్ మండల పరిధిలోని మల్కారం గ్రామంలో బుధవారంపలు గ్రామాల రైతులకు ఎల్ టి లోన్స్ కింద 24 లక్షల రూపాయలు రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా పిఎసిఎ స్ చైర్మన్ బూర్కుంట సతీష్ రైతు సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి అన్ని కులాల వారికి రైతులకు కూడా అగ్ర పదాలను నిలిపే విధంగా రైతు సంక్షేమం కోసం నిధులు కేటాయించి రైతులకు స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలు అందజేస్తూ వ్యవసాయంపై భరోసా కల్పించే ముఖ్యమంత్రిగా కేసీఆర్ మారారని ఆయన అన్నారు. గతంలో రైతులు ఎన్నో ఇబ్బందులు ఎన్నో అగచాట్లు పద్దారని ఎంతోమంది రైతులకు గిట్టుబాటు ధరలు లేక ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత బీడు భూములు సైతం సిరిసంపదలతో రైతుల కుటుంబాలు సంతోషం నింపుతున్నాయని సతీష్ అన్నారు. రైతులు కూడా సహకార వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా అందుకునే రుణాలు సద్వినియోగం చేసుకోవాలని అధిక దిగుబడి పండించే పంటలు పండించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ డైరెక్టర్లు శివాజీ గారు కాసుల బాలరాజు గారు రామ్ రెడ్డి గారు మరియు ఇతర డైరెక్టర్లు బ్యాంక్ సి ఓ సురేందర్ గారు ఇతరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

**- బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కే.చంద్రారెడ్డి**



**శంషాబాద్.(ప్రశ్న న్యూస్)** మండల పరిధిలోని పెద్దగోల్కొండ గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సహదేవ్ ముదిరాజ్ కూతురు లిఖిత చంద్రశేఖర్ వివాహ0 బుధవారం నాడు అమీర్ పేట్ ఆవుల చిన్న అంజయ్య ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ వివాహ వేడుక కు ముఖ్య అతిథిగా మండల పార్టీ అధ్యక్షుడు కే.చంద్రారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,ఎం.పీ.పీ జయమ్మ శ్రీనివాస్,జడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్,శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి,చిన్నగోల్కొండ సొసైటీ చైర్మన్ బొమ్మ దవణాకర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి మోహన్ రావు,నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్,పెద్దగోల్కొండ ఉపసర్పంచ్ ఆనేగౌని స్వరూప గౌడ్,వార్డు సభ్యులు సాయిలమ్మ మరియు నాయకులు దేవులపల్లి శ్రీనివాస్, పారేపల్లి శ్రీనివాస్ గౌడ్,శ్రీధర్ గౌడ్ బోజి.రెడ్డి,చిరంజీవి,బాబు కిరణ్,దేవేందర్,భి.యాదయ్య,భి నరసింహ,శేఖర్ ముదిరాజ్,నవీన్,సంతోష్ తదితరులు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## దయామయురాలు సర్పంచ్ రామగిరి లావణ్య



**పెద్దపల్లి( ప్రశ్న న్యూస్)** ఏదైనా ప్రమాదం జరిగితే చాలు అక్కడ ప్రత్యక్షం అవ్వడమే ఆమె ధ్యేయం ఆపదలో ఉన్నవారిని గమ్యస్థానం చేర్చడం ఆమె విధి వివరాలకు వెళ్తే రామగిరి మండలం సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజులు చేస్తున్న సహాయాలు పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామం లో నూతన రోడ్డు దగ్గర బుధవారం రోడ్డు ప్రమాదం జరిగిందనీ తెలిసిన వెంటనే సంఘటన జరిగిన దగ్గరకు వెళ్లగా రెక్క విరిగి రక్తం కారుతూ ఉన్న వ్యక్తిని వెంటనే సర్పంచ్ తమ కారులో ఎక్కించుకుని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగింది. ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తిది ఉప్పట్ల గ్రామానికీ చెందిన వ్యక్తి అనసూరి రామన్న అనే వ్యక్తీ రోడ్డు ప్రమాదం లో గాయపడటం జరిగిందనీ వాళ్ళ కుటుంబం సభ్యులకు తెలియజేయడం జరిగింది. గోదావరిఖని ఆస్పత్రిలో ఆయనను చేర్పించారు. గాయపడ్డ వ్యక్తిని ఆసుపత్రిలో చేర్పించినందుకు పలువురు సర్పంచ్ లావణ్య నాగరాజు లను అభినందించారు.

## ఎస్.ఎల్.జీ ఆస్పత్రి ఆధ్వర్యంలో 5కె రన్

**- పొగాకు దుష్ప్రభావాలపై అవగాహన**



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన బాచుపల్లి ఎస్ఎల్జీ ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం 5కె రన్, వాక్ నిర్వహించారు. పొగాకు వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ఈ రన్లో ఐదేళ్ల నుంచి 80 ఏళ్ల వయసు వరకు ఉన్న సుమారు 800 మందికి పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎల్జీ ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డీవీఎస్ సోమరాజు మాట్లాడుతూ "పొగాకు వాడటం వల్ల కలిగే నష్టాలు, దుష్ప్రభావాలతో పాటు వాడకపోతే వచ్చే లాభాల గురించి కూడా కూకట్పల్లి, నిజాంపేట్, బాచుపల్లి పరిసర ప్రాంత వాసులకు అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతోనే ఈ 5కె రన్ నిర్వహించామన్నారు. పొగాకు వాడకం వల్ల గుండె, నాడీ, మూత్రపిండాలు, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు వస్తాయని, దీనికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిదన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఈ సారి మనకు పొగాకు వద్దు.. ఆహారం కావాలి అనే థీమ్ తీసుకుందని, చాలా మంది అన్నపానీయాలు లేక అలమటిస్తున్నారని, అలాంటి వారిని ఆదుకునేందుకు ముందుకురావాలన్నారు. ఈ 5కె రన్ ఆస్పత్రి ప్రాంగణం నుండి మొదలుపెట్టి, నిజాంపేట్ మెట్రో వాటర్వర్క్స్ వరకు, తిరిగి అక్కడినుంచి ఆస్పత్రికి ఈ పరుగును నిర్వహించినట్లు ఆస్పత్రి డైరెక్టర్ యశ్వంత్ వర్మ తెలిపారు. యువత పొగాకు అలవాటును వదిలిపెట్టాలని, రాబోయే తరాల వారు కూడా దీనిపై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు. చిన్నపిల్లలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో తమ ఉద్దేశం చాలావరకు నెరవేరినట్లేనని భావిస్తున్నామన్నారు.

## పనుల్లో వేగం పెంచితే ఇబ్బందులు తలెత్తవు పిల్లోని గూడా మక్త గూడా బ్రిడ్జి పనులు

**- గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు జుర్కి రమేష్ పటేల్.**





**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** పిల్లో ని గూడా మాక్తా గూడ ల మధ్య వాగు పై బ్రిడ్జి పనులు పనులు జరుగుతున్నాయి కానీ ఇంకా కొంచం వేగంగా పనులు జరిగితే ఇరు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని పిల్లో నీ గూడ గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు జు ర్కి రమేష్ పటేల్ అన్నారు.శంషాబాద్ మండల పరిధి లోని పిల్లోనీ గూడా మక్త గూడా గ్రామాల మధ్య వాగు పై బ్రిడ్జి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా రమేష్ పటేల్ మాట్లాడుతూ గతం లో కురిసిన వర్షాలకు వాగు ఉధృతంగా ప్రవహించి రహదారి మొత్తం పూర్తిగా ధ్వంసం అయిందని. ఈ విషయంపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యేకు స్థానిక ప్రజలు మొర పెట్టుకోవడంతో వెంటనే ఆయన స్పందించి ఇరు గ్రామాల ప్రజలకు ఎలాంటి వర్షం వచ్చిన ఇబ్బందులు కాకుండా లక్షల నిధులు బ్రిడ్జి కోసం కేటాయించారని దీనితో పనులు నడుస్తున్నాయని ఇంకా కొంచెం వేగంగా నడిస్తే ఎరువ గ్రామాల ప్రజలకు రహదారి అందుబాటులోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయేది వర్షాకాలం కాబట్టి ప్రజలు ఇబ్బందులు పడకుండా పనులు వేగం పెంచితే గ్రామాల ప్రజలకు వినియోగంలోకి వస్తుందని ఆయన అన్నారు.

శరవేగంగా కొనసాగుతున్న పిల్లోని గూడ మక్తగూడ బ్రిడ్జి పనులు వర్షాకాలం రాకముందే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరిన గ్రామ సర్పంచ్ బుచ్చమ్మ పార్టీ నాయకులు కే నరసింహ. పి సుధాకర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందండి: ఏ సత్తయ్య





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఓం ప్రణామం భారత్ స్వభిమాన్ ట్రస్ట్ పతాంజలి యోగ భాగ్యనగర్ దక్షిణ జిల్లా ఆధ్వర్యంలో భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి ఆశ్రమంలో విక్టోరియా ప్లేగ్రౌండ్ యోగ సాధకులు బుధవారం పిల్లలతో యోగ చేసి వివిధ రకాలైనటువంటిది పండ్లు టవల్సు, భోజన వ్యవస్థ ఏర్పాటు చేశారు. సత్తయ్య సీనియర్ యోగ విస్తారప్పుడు గురువుకి గురు సన్మానం చేశారు. ప్రతి ఒక్కరూ ప్రతినిత్యం యోగ సాధన చేసి సంపూర్ణ ఆరోగ్యానికి పొందాలని యోగ గురు సత్తయ్య విన్నవించడం జరిగింది. జూన్ 21 తేదీ 9వ యోగ దినోత్సవానికి ప్రతి ఇంట్ల ప్రతి ఒక్కరు యోగ సెంటర్లో కెళ్ళి మీ ఇళ్లల్లో కూడా ప్రతిరోజు ఒక ప్యాసన్ చేసి సంపూర్ణ ఆరోగ్యానికి పొందాలని తెలిపారు. సంప్రదించవలసిన నెంబరు 9490995238.

## బాధతో ఉన్న వారిని పరామర్శించిన చైర్ పర్సన్ పుట్ట శైలజ



**మంథని (ప్రశ్న న్యూస్)**కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో బోయపోతుల కుమార్ పిక్కల సారయ్య లు అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించిన మంథని మున్సిపల్ ఛైర్పర్సన్ పుట్ట శైలజ వారితో పాటు బత్తుల విజయలక్ష్మి రాణి కమాన్పూర్ మండల మహిళా కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు జెడ్పిటిసిలు ఎంపీపీలు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# సంపాదకీయం

## మళ్లీ బరిలోకి వచ్చిన కాంగ్రెస్

కర్ణాటక ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌లో కొత్త జోష్ తెస్తున్నాయి.కర్ణాటక కాంగ్రెస్ ఫలితాలు జాతీయ, ప్రాంతీయ రాజకీయ పరిణామాల మార్పు కొత్త పొత్తులకు ఉత్ప్రేరకమనే చెప్పవచ్చు. కర్ణాటక రాష్ట్రంలో ప్రాంతీయ పరిస్థితులు, ప్రభుత్వ వ్యతిరేకత, లోకల్ నాయకత్వ లేమి, బీజేపీలో అంతర్గత కలహాలు, వికటించిన ప్రయోగాలు కాంగ్రెస్ గెలుపునకు దోహదం చేసాయి. అధికారం కోసం భేషజాలు, వైవిధ్యాలు, వైషమ్యాలు మరచి కాంగ్రెస్ పార్టీని ఏకం చేసి విజయం చేకూర్చిన నాయకుల కృషి ఇతర రాష్ట్రాల కాంగ్రెస్ శ్రేణులకు పాఠం. దెబ్బతిన్న బెబ్బులిలా బీజేపీ కొత్త వ్యూహాలతో సిద్ధమౌతోంది తెలంగాణలో కాంగ్రెస్‌కు ఆదరణ లేదని పార్టీ వీడిన నేతలు తిరిగి ఆలోచనలో పడినట్లు తెలుస్తోంది. బీజేపీ వర్సెస్ బీఆర్ఎస్‌గా మారిన తెలంగాణ రాజకీయాల్లో సమీకరణాలు మారుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్‌కు కొత్త ఇంఛార్జ్ రావటం, ప్రియాంక గాంధీ రాష్ట్ర పార్టీ వ్యవహారాలపై దృష్టిసారించడంతో పరిస్థితుల్లో మార్పు కనిపించింది. ఎన్నికలకు సమయం సమీపిస్తున్న వేళ బీజేపీలో ఆశించిన విధంగా పరిస్థితులు కనిపించటం లేదనే అభిప్రాయంతో ఉన్నట్లు తెలుస్తోంది. పైగా ఇతర పార్టీల ముఖ్య నేతలెవరూ బీజేపీలో చేరే అవకాశం లేదు. కాబట్టి పార్టీని వీడే ఆలోచన ఉన్న నేతలు ఆ దిశగా ప్రయత్నాలు విరమించారు. పార్టీని వీడిన వారు సొంతగూటికి చేరాలని మంతనాలు జరుపుతున్నారు.కర్ణాటక ఎన్నికల ఫలితాలు ఇచ్చిన జోష్‌తో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దూకుడుగా రాజకీయం మొదలుపెట్టారు. తెలంగాణ ప్రజలను ఆకట్టుకునేందుకు తనదైన శైలిలో ముందుకెళుతున్నారు. ఇప్పటికే రాహుల్ గాంధీ చేత రైతు డిక్లరేషన్ ప్రకటించిన రేవంత్.. తాజాగా ప్రియాంక గాంధీ చేత యూత్ డిక్లరేషన్ ప్రకటించారు. యువతకు పలు హామీలు ఇచ్చారు. ఇదే క్రమంలో జూన్‌లో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ తెలంగాణకు వస్తారని తెలుస్తోంది. ఈ సారి ఓబీసీ డిక్లరేషన్, మైనారిటీ, మహిళా డిక్లరేషన్‌లు సైతం ప్రకటిస్తామని రేవంత్ అంటున్నారు. సెప్టెంబర్ 17న కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేస్తామని.. ఈలోపు తొమ్మిది డిక్లరేషన్‌లు విడుదల చేస్తామని చెప్పుకొచ్చారు. ఆర్థిక అంశాలను పరిగణనలోకి తీసుకున్నాకే ఈ హామీలు ఇస్తున్నామని స్పష్టతనిచ్చారు. మరోవైపు రేవంత్ మాత్రం కాంగ్రెస్, సహా ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరిన నేతలను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఈటల రాజేందర్, వివేక్ వెంకటస్వామి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వంటి నేతలు కాంగ్రెస్‌లోకి రావాలని ఆయన బహిరంగంగానే విజ్ఞప్తి చేశారు.కర్ణాటక ఫలితాలు కమలం పార్టీకి దిమ్మదిరిగే షాక్ ఇచ్చాయి. ఇక సమీప భవిష్యత్‌లో ఉన్నది తెలంగాణ ఎన్నికలే. ఈ క్రమంలో బీజేపీ జాతీయ నాయకత్వం తెలంగాణపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. ఇప్పటికే వరుస కార్యక్రమాలు, ర్యాలీలు, సభల ద్వారా ఓటర్లను ఆకర్షిస్తున్న కమలం పార్టీ ఈ దూకుడు మరింత పెంచాలనే ఆలోచనలో ఉంది. కొంతకాలంగా తెలంగాణ బీజేపీలోకి భారీగా చేరికలు జరుగుతాయని పెద్ద ఎత్తున ప్రచారం జరిగినా అది ఇప్పటివరకు సాధ్యం కాలేదు. దీంతో మళ్ళీ బీజేపీ చేరికలపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే చేరికల కమిటీకి చైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఈటల అసంతృప్తిగా ఉన్నట్టు వార్తలొస్తున్నాయి. దీంతో ఆయనను బుజ్జగించే పనిలో బీజేపీ అధిష్ఠానం ఉందని అందుకే ఆయన పలుమార్లు ఢిల్లీకి వెళ్ళివస్తున్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. నిజానికి ఈటలకు రాష్ట్రంలో బీఆర్ఎస్ నేతలతో మంచి పరిచయాలు ఉన్నాయి. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన వారు ఆయనతో చాలామంది టచ్‌లో ఉన్నారు. దీంతో ఈటలకు ఏదైనా కీలక పదవి ఇస్తే.. పార్టీకి ప్లస్ అవుతుందని బీజేపీ అగ్రనాయకత్వం భావిస్తోంది. దీంతో పాటు రాష్ట్రంలో ఎన్నికల వ్యూహాలు, బీఆర్ఎస్‌ను ఎదుర్కోనేందుకు అనుసరించాల్సిన మార్గం, మిషన్ 90 సాధనలో క్షేత్రస్థాయిలో పరిస్థితి, బీజేపీ అధిష్ఠానం అనుసరించవలసిన మార్గదర్శకాలను ఈటల ద్వారా తెలంగాణ బీజేపీ పార్టీ శ్రేణులకు ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది.తెలంగాణ రాష్ట్రంపై కర్ణాటక ఎన్నికల ప్రభావం ఏ విధంగానూ ఉండదని, వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని బీఆర్ఎస్ నేతలు ధీమాతో ఉన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్, బీజేపీలలో కర్ణాటక ఫలితాలను బట్టి ఏ పార్టీకి ప్రజల మద్దతు ఎక్కువగా ఉంటుంది అన్నది అంచనా వేసే పనిలో ఉన్నారు. ఇక ఏ పార్టీ అంచనాలు ఎలా ఉన్నా కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాల్లో కీలక మార్పులకు కారణం అవుతుంది అన్నది ప్రస్తుతం జరుగుతున్న చర్చ. నవీన్ పట్నాయక్ 2024 ఎన్నికలకు ముందు భారతీయ జనతా పార్టీయేతర ప్రతిపక్ష ఫ్రంట్‌లో చేరడానికి సుముఖంగాలేరు. 2024 ఎన్నికలకు ముందు మమతా బెనర్జీ కాంగ్రెసేతర థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేసే ఉద్దేశాన్ని విరమించుకున్నారు.

ఆమె కాంగ్రెస్‌తో కూడిన ఐక్య ప్రతిపక్ష ఫ్రంట్ ఏర్పాటుకు సానుకూలం. ఇక ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకేతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుంటుందని ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో 2024లో జరిగే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ)గా శివసేన, కాంగ్రెస్, ఎన్‌సీపీ మూడు పార్టీలు కలిసి పోరాడాలని భావిస్తున్నాం అన్న శరద్ పవార్ వ్యాఖ్యలు ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. ఈ పరిణామక్రమం బీఆర్ఎస్‌ను అంతర్మథనంలోకి నెట్టింది. ప్రాంతీయంగా పార్టీ బలంగా ఉన్న ఇటీవల పరిణామాలు, ప్రభుత్వ వ్యతిరేకత, పార్టీలో అసమ్మతి పార్టీని కలవరపెడుతున్నాయి. ఈ మేరకు బీఆర్ఎస్ జాతీయ స్థాయిలో తన ప్రాబల్యాన్ని, ప్రభావాన్ని ఎలా చూపుతుందో వేచి చూడాలి.

# పూలను వండుదాం..





క్యాలి ఫ్లవర్ పువ్వులు వెన్నముద్దల్లా ఉంటాయి. సరిగ్గా వండితె గొంతులోకి రుచిగా జారుతాయి. తెలుగువారి వంట గదుల్లోకి లేటుగా వచ్చినా లేటెస్ట్ రెసిపీతో ఎప్పటికప్పుడు తన రుచిని చాటుకుంటూనే ఉంది ఈ పువ్వు. ఫైబర్ ఎక్కువగా ఉండే క్యాలీ ఫ్?వర్ ఆరోగ్య ప్రియుల పట్టికలో మొదటి వరుసలో ఉండాలి. ఈ ఫ్లవర్ ఫ్లేవర్స్‌ని ఎంజాయ్ చేయండి.

**పాప్‌కార్న్ క్యాలీఫ్లవర్ :** కావలసినవి: పంచదార– 4 టీ స్పూన్లుబీ ఉప్పు - టీ స్పూనుబీ కారం - టీ స్పూనుబీ పసుపు - టీ స్పూనుబీ ఉల్లి పొడి - అర టీ స్పూనుబీ వెల్లుల్లి పొడి - అర టీ స్పూనుబీ క్యాలీఫ్లవర్ - చిన్న పువ్వుబీ కుకింగ్ స్ప్రే - తగినంతబీ (ఇందులో పదార్థాలు సూపర్ మార్కెట్లలో కాని బేకరీలలో కాని దొరుకుతాయి).







**తయారీ:**ముందుగా అవెన్‌ను 400 డిగ్రీల ఫారెన్‌హీట్ దగ్గర వేడి చేసుకోవాలి బేకింగ్ షీట్ మీద అల్యూమినియం ఫాయిల్ వేయాలి ఒక పాత్రలో పంచదార, ఉప్పు, కారం, పసుపు, ఉల్లి పొడి, వెల్లుల్లి పొడి వేసి బాగా కలపాలి క్యాలీఫ్లవర్‌ను చిన్న చిన్న ముక్కలుగా తరిగి వేడి నీళ్లలో శుభ్రంగా కడిగి తడిపోయే వరకు నీడలో ఆరబెట్టాలి బేకింగ్ షీట్ మీద క్యాలీ ఫ్లవర్ తరుగు పల్చగా పరవాలి కుకింగ్ స్ప్రేను అన్నిటి మీద తేలికగా స్ప్రే చేయాలి కలిపి ఉంచుకున్న మసాలాను వీటి మీద చల్లాలి సుమారు 30 నిమిషాలు అవెన్‌లో ఉంచి తీసి వేడివేడిగా అందించాలి.

**ఆలూ గోబీ :** కావలసినవి: నూనె - టేబుల్ స్పూనుబీ జీలకర్ర



- టీ స్పూనుబీ వెల్లుల్లి రేకలు - 4బీ అల్లం తురుము - టీ స్పూనుబీ బంగాళ దుంపలు -2 (ఉడికించి తొక్క తీసి, పెద్ద పెద్దబీ ముక్కలుగా కట్ చేయాలి)బీ పసుపు - అర టీ స్పూనుబీ మిరప కారం - అర టీ స్పూనుబీ జీలకర్ర పొడి - టీ స్పూనుబీ కరివేపాకు - 2 రెమ్మలుబీ ఉప్పు - తగినంతబీ క్యాలీఫ్లవర్ - చిన్నది (1)బీ కొత్తిమీర తరుగు - టీ స్పూను.

**తయారీ:** బాణలిలో నూనె వేడయ్యాక జీలకర్ర, వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము వేసి వేయించాలి బంగాళ దుంప ముక్కలు వేసి బాగా కలపాలి పసుపు, కారం, జీలకర్ర, గరం మసాలా, ఉప్పు, కరివేపాకు, ఆరేడు నిమిషాలు మధ్యమధ్యలో కలుపుతుండాలి

క్యాలీ ఫ్లవర్, కొత్తిమీర తరుగు జత చేసి బాగా కలపాలి మూత పెట్టి పది నిమిషాలు ఉడికించి దింపేయాలి.

**క్యాలీఫ్లవర్ ఆవకాయ** కావలసినవి: క్యాలీఫ్లవర్ తరుగు - మూడు కప్పులుబీ ఆవాలు - ఒకటిన్నర టీ స్పూన్లుబీ మెంతులు - అర టేబుల్ స్పూనుబీ నిమ్మరసం - 2 టేబుల్ స్పూన్లుబీ కారం - 100 గ్రా.బీ నువ్వుపప్పు నూనె - పావు కేజీబీ పసుపు - పావు టీ స్పూనుబీ ఉప్పు - తగినంతబీ వెల్లుల్లి రెబ్బలు - 10.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా కడగాలి ఉప్పు జత చేసిన నీళ్లు గోరు వెచ్చని నీళ్లలో క్యాలీఫ్లవర్ తరుగును సుమారు పది నిమిషాలు ఉంచాక, నీళ్లను వడకట్టాలి తడి పూర్తిగా పోయేవరకు క్యాలీఫ్లవర్‌ను నీడలో ఆరబెట్టాలి బాణలిలో నూనె పోసి కాగాక, క్యాలీఫ్లవర్ తరుగు వేసి సన్న మంట మీద



సుమారు ఐదు నిమిషాలు వేయించి, నూనె తీసి పక్కన ఉంచాలి (నూనెలోనే ఉంచితే ముక్కలు మెత్తబడిపోతాయి)

బాణలిలో నూనె లేకుండా మెంతులు వేయించి, చల్లారాక పొడి చేసి పక్కన ఉంచుకోవాలి ఆవాలను ఎండబెట్టి, మిక్సీలో వేసి మెత్తగా పొడి చేయాలి పెద్ద పాత్రలో క్యాలీఫ్లవర్ ముక్కలు, పక్కన ఉంచిన నూనె వేసి కలపాలి ఆవ పొడి, మెంతి పొడి, కారం, ఉప్పు, పసుపు, మెత్తగా చేసిన వెల్లుల్లి వేసి బాగా కలపాలి నిమ్మరసం వేసి మరోమారు కలపాలి˘తడి లేని జాడీలో నిల్వ



చేసుకోవాలి (ఫ్రిజ్‌లోఉంచితే నెల రోజుల వరకు నిల్వ ఉంటుంది విడిగా ఉంచితే 15 రోజులు మాత్రమే నిల్వ ఉంటుంది)

వేడివేడి అన్నంలో, కమ్మటి నెయ్యితో క్యాలీఫ్లవర్ ఆవకాయ అందిస్తే రుచిగా ఉంటుంది.

**ఉల్లిపాయ క్యాలీఫ్లవర్ సూప్** కావలసినవి: రౌండ్ బ్రెడ్ - 1 స్లైసుబీ వెన్న - 2 టేబుల్ స్పూన్లు (కరిగించాలి) సూప్ కోసంబీ ఉల్లి తరుగు - కప్పుబీ క్యాలీఫ్లవర్ తరుగు - కప్పుబీ వెల్లుల్లి రెబ్బలు -2 (సన్నగా తరగాలి)బీ బటర్ లేదా ఆలివ్ ఆయిల్ -



2 టేబుల్ స్పూన్లుబీ మైదా పిండి - టేబుల్ స్పూనుబీ ఉడికించిన కూరగాయల నీళ్లు (వెజిటబుల్ స్టాక్) - 2 కప్పులుబీ పాలు- కప్పు (చిక్కటివి)బీ కుంకుమ పువ్వు - చిటికెడుబీ ఉప్పు - తగినంతబీ మిరియాల పొడి - 2 టీ స్పూన్లు.

**బ్రెడ్ బౌల్ తయారీ:** బ్రెడ్ పై భాగంలో గుండ్రంగా కట్ చేసి బౌల్ మాదిరి చేసుకోవాలి

కరిగించిన బటర్‌ను బ్రెడ్ లోపలి భాగమంతా పూతలా పూయాలి అవెన్‌ను 350 డిగ్రీల దగ్గర ప్రీహీట్ చేసి, బ్రెడ్ బౌల్స్‌ను సుమారు 20 నిమిషాలు బేక్ చేయాలి.

సూప్ తయారీ: పాన్‌లో బటర్ లేదా ఆలివ్ ఆయిల్‌ను వేడి చేసి వెల్లుల్లి రెబ్బలు వేసి కొద్ది సేపు వేయించాలిఉల్లి తరుగు, క్యాలీఫ్లవర్ తరుగు జత చేసి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి మైదా పిండి వేసి బాగా కలపాలి˘వెజిటబుల్ స్టాక్ జత చేసి బాగా కలపాలి పాలలో కలిపిన కుంకుమ పువ్వు, ఉప్పు, మిరియాల పొడి వేసి బాగా కలిపి, మరిగాక సన్నని మంట మీద సుమారు పది నిమిషాలు ఉంచితే సూప్ బాగా చిక్కబడుతుంది సూప్‌ను బ్రెడ్ బౌల్స్‌లో వేసి వేడివేడిగా అందించాలి. (బ్రెడ్ బౌల్స్ అవసరం లేదనుకుంటే, మామూలు పాత్రలో సూప్ సర్వ్ చేసుకోవచ్చు).

**క్యాలీఫ్లవర్ పరాఠా** కావలసినవి: క్యాలీఫ్లవర్ - చిన్నది (1)బీ పచ్చి మిర్చి ముద్ద - టీ స్పూనుబీ ధనియాల పొడి - టీ స్పూనుబీ ఉప్పు -తగినంతబీ నూనె -తగినంతబీ గోధుమపిండి - 3 కప్పులు.

**తయారీ:**ముందుగా క్యాలీఫ్లవర్‌ను చిన్నచిన్న ముక్కలుగా కట్‌చేసి, గోరువెచ్చని నీటిలో పది నిమిషాలు ఉంచి తీసేయాలి తగినన్ని నీళ్లు, ఉప్పు జత చేసి మెత్తగా ఉడికించాలి

పెద్ద పాత్రలో గోధుమ పిండి, ఉడికించిన క్యాలీఫ్లవర్, పచ్చి మిర్చి ముద్ద, ధనియాల పొడి, ఉప్పు వేసి చపాతీలా కలపాలి (అవసరమనుకుంటేనే నీళ్లు జత చేయాలి) పెద్ద నిమ్మకాయ పరిమాణంలో ఉండలు చేసి పక్కన ఉంచాలి ఒక్కో ఉండను పరాఠాలా జాగ్రత్తగా ఒత్తి, పెనం మీద వేసి రెండు వైపులా నూనె వేసి కాల్చాలి కుర్మాతో కాని, పెరుగుతో కాని తింటే రుచిగా ఉంటాయి.

**క్యాలీ ఫ్లవర్ 65 :** కావలసినవి: క్యాలీఫ్లవర్ - 1 (మీడియం సైజుది)బీ కరివేపాకు - 3 రెమ్మలుబీ మైదా పిండి - 2 టేబుల్ స్పూన్లుబీ బియ్యప్పిండి - 1 టేబుల్ స్పూనుబీ కార్న్ ఫ్లోర్ - 1 టేబుల్ స్పూనుబీ మిరప కారం - 2 టీ స్పూన్లుబీ గరం మసాలా - ఒక టీ స్పూనుబీ ఉప్పు - తగినంతబీ పసుపు - పావు టీ స్పూనుబీ అల్లం వెల్లుల్లి ముద్ద - రెండు టీ స్పూన్లుబీ నూనె - వేయించటానికి తగినంత.

**తయారీ:** ఒక పాత్రలో మైదా పిండి, బియ్యప్పిండి, కార్న్ ఫ్లోర్, మిరప కారం, గరం మసాలా, ఉప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద వేసి కొద్దిగా నీళ్లు జత చేసి కలపాలి క్యాలీఫ్లవర్‌ను శుభ్రం చేసి, చిన్న చిన్న ఫ్లవర్స్‌లా వచ్చేలా విడదీయాలి ఒక పాత్రలో నీళు,, పసుపు, కొద్దిగా ఉప్పు వేసి స్టౌ మీద ఉంచి కొద్దిగా వేడయ్యాక, విడదీసిన క్యాలీఫ్లవర్‌ను అందులో వేసి కొద్దిసేపు ఉడికించి తీసేసి, కలిపి ఉంచుకున్న పిండి మిశ్రమానికి జత చేయాలి స్టౌ మీద బాణలిలో నూనె కాగాక, కొద్దికొద్దిగా తీసుకుంటూ నూనెలో వేసి బాగా వేగాక, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి కరివేపాకుతో అలంకరించి వేడివేడిగా సర్వ్ చేయాలి˘అన్నం, చపాతీలలోకి మాత్రమే కాదు, స్నాక్‌లా తిన్నా కూడా రుచిగా ఉంటుంది.

**క్యాలీ ఫ్లవర్ బోండా** కావలసినవి: క్యాలీ ఫ్లవర్ - అర కేజీ (చిన్న చిన్న పువ్వులుగా విడదీసుకోవాలి)బీ సెనగ పిండి - పావు కేజీబీ బియ్యప్పిండి - 50 గ్రా.బీ పచ్చి మిర్చి - 7బీ మిరప కారం - అర టీ స్పూనుబీ ఉప్పు - తగినంతబీ నూనె - 2 టేబుల్ స్పూన్లు (పిండి కలుపుకోవటానికి)బీ జీలకర్ర - అర టీ స్పూనుబీ కొత్తిమీర తరుగు - 2 టేబుల్ స్పూన్లుబీ బేకింగ్ సోడా - పావు టీ స్పూనుబీ నీళ్లు - తగినన్నిబీ నూనె - వేయించడానికి తగినంత.

**తయారీ:** పచ్చి మిరపకాయలను శుభ్రంగా కడిగి మిక్సీలో వేసుకుని మెత్తగా చేసుకోవాలి˘జీలకర్ర జత చేసి మరోమారు మిక్సీ పట్టి, ఒక ప్లేటులోకి తీసుకోవాలి క్యాలీఫ్లవర్ తరుగును ఉప్పు వేసిన గోరు వెచ్చని నీళ్లలో శుభ్రంగా కడిగి, మంచినీళ్లు జత చేసి, స్టౌ మీద ఉంచి, కొద్దిగా ఉడికించాలి ఒక పాత్రలో సెనగ పిండి, బియ్యప్పిండి, ఉప్పు వేసి బాగా కలపాలి నూనె జత చేసి మరోమారు ఉండలు లేకుండా బాగా కలపాలి

తగినన్ని నీళ్లు జత చేసి బజ్జీల పిండిలా కలుపుకోవాలి మిరప కారం, పచ్చిమిర్చి ం జీలకర్ర మిశ్రమం జత చేసి మరోమారు కలపాలి చివరగా కొత్తిమీర జత చేసి మరోమారు కలిపి, మూత పెట్టి, అరగంటసేపు పక్కన ఉంచాలి స్టౌ మీద బాణలిలో నూనె వేసి కాగనివ్వాలి˘కలిపి ఉంచుకున్న పిండికి బేకింగ్ సోడా జత చేయాలి

కొద్దిగా ఉడికించుకున్న క్యాలీఫ్లవర్ ముక్కలను బొండాల మాదిరిగా పిండిలో ముంచుతూ నూనెలో వేయాలి బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించి, పేపర్ టవల్ మీదకు తీసుకోవాలి సాస్, కెచప్, చట్నీలతో సర్వ్ చేయాలి.(నూనెలో వేయించినవి తిన్న తరవాత మజ్జిగ తాగితే మంచిది. నూనె పదార్థాలకు మజ్జిగ విరుగుడుగా పనిచేస్తుంది)

**గోబీ మంచూరియా :** కావలసినవి: క్యాలీఫ్లవర్ - 1బీ మైదా పిండి - కప్పుబీ కార్న్ ఫ్లోర్ - కప్పుబీ పచ్చి మిర్చి - 6బీ అల్లం తురుము - టీ స్పూనుబీ వెల్లుల్లి ముద్ద - టీ స్పూనుబీ ఉప్పు - తగినంతబీ ఉల్లి తరుగు - కప్పుబీ ఉడికించిన బఠాణీ - కప్పుబీ సోయా సాస్ - టీ స్పూనుబీ అజినమోటో– అర టీ స్పూనుబీ నూనె– డీప్ ఫ్రైకి సరిపడాబీ ఉల్లికాడల తరుగు - పావు కప్పు.

**తయారీ:** ముందుగా క్యాలీఫ్లవర్‌ను శుభ్రంగా నీళ్లతో కడిగి చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసి కొద్దిగా ఉడికించాలి మిక్సీలో



పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి వేసి మెత్తగా చేయాలి

పెద్ద పాత్రలో క్యాలీ ఫ్లవర్ తరుగు, అల్లం వెల్లుల్లి పచ్చిమిర్చి ముద్ద, ఉడికించిన బఠాణీ, ఉల్లి తరుగు, ఉప్పు వేసి బాగా కలపాలి

కార్న్‌ఫ్లోర్, మైదా పిండి వేసి పకోడీల పిండిలా కలపాలి (నీళ్లు పోయకూడదు)

బాణలిలో నూనె కాగాక క్యాలీఫ్లవర్ మిశ్రమాన్ని చిన్న చిన్న మంచూరియాలుగా వేసి దోరగా వేయించి కిచెన్ న్యాప్‌కిన్ మీదకు తీసుకోవాలి వేరొక బాణలిలో కొద్దిగా నూనె వేసి కాగాక వెల్లుల్లి రెబ్బలు, అల్లం తురుము, పచ్చి మిర్చి తరుగు, ఉల్లి కాడల తరుగు వేసి వేయించాలి తయారైన మంచూరియాలను వేసి అన్నీ కలిసేలా కలుపుతుండాలి

చిన్న గిన్నెలో కొద్దిగా కార్న్‌ఫ్లోర్, తగినన్ని నీళ్లు వేసి పల్చగా పిండి కలిపి, బాణలిలోని మంచూరియాల మీద వేసి కలపాలి సోయాసాస్, అజినమోటో వేసి మరోమారు కలిపి రెండు నిమిషాలలో దింపేసి, టొమాటో సాస్‌తో సర్వ్‌చేయాలి.

విశ్లేషణలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే వాటితో పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు: ఎడిటర్

# తెలంగాణ ముఖ్యమంత్రి చేతుల మీదుగా మహా కార్యం

**- గోపన్నపల్లిలో ఘనంగా బ్రాహ్మణ సదన్ భూమి పూజ**

**- అర్చకులకు గౌరవ వేతనం పెంచిన కేసీఆర్ రుణం తీర్చ లేనిది**

**- రాష్ట్ర వ్యాప్తంగా హర్షం వ్యక్తం చేస్తున్న బ్రాహ్మణులు దూప దీప నైవేద్య సభ్యులు**





**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు చేతుల మీదుగా ప్రజా పతినిధులు అధికారులుబ్రాహ్మణులు ధూపదీప నైవేద్య సభ్యుల సమక్షంలో బుధవారం గోపన్న పల్లిలో హట్ట హాసంగ బ్రాహ్మణ సదన్ భవన్ భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్. దూప దీప నైవేద్య అర్చక అర్చకులకి 6000 ఉన్నటువంటి గౌరవభత్యాన్ని పదివేల రూపాయలకి పెంచారు. అదే విధంగా అత్యాధునికమైన గ్రంథాలయాన్ని కూడా ఇబ్రాహ్మణ సభలో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. వాస్తు జ్యోతిష్య రామాయణ భారత ఇతిహాసాలకు సంబంధించిన సాహిత్యాన్నంతా కూడా ఆ లైబ్రరీలో ఉంచుతామని తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందరికీ అందాలనే సదుద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ఆదర్శ రాష్ట్రంగా దేశంలోనే ముందంజలో ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్రవ్యాప్త సభ్యులందరూ కూడా కేసీఆర్ గారి రుణపడి ఉంటామని ఈ సందర్భంగా తెలియజేస్తూ కేసీఆర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అన్నారు. ధూపదీప నైవేద్య అర్చక సంఘం వారికి 6000 రూపాయల జీవన భృతిని 10000 చేసినందుకు గాను రాష్ట్ర ధూపదీప నైవేద్యాలు సభ్యులందరూ కూడా కేసీఆర్ గకి కృతజ్ఞతలు తెలియజేస్తుమని అన్నారు.అదే విధంగా వివిధ వృత్తుల్లో కొనసాగుతున్న కార్మికులకు కర్షకులకు అభివృద్ధి సంక్షేమాలు అందజేస్తున్న తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత మార్గదర్శకులు రాష్ట్ర దిక్సూచి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి ధన్యవాదాలు తెలుపుతున్నా మని అన్నారు.ధూప దీప నైవేద్య సభ్యులకు 10,000 పెంచడం ముఖ్యమంత్రి దార్శనికతకు నిదర్శనంరంగారెడ్డి జిల్లా ధూపదీప నైవేద్య సంఘ అధ్యక్షులు సుబ్రహ్మణ్య శర్మ.ముఖ్యమంత్రి కేసీఆర్ మాట ఇచ్చిన విధంగానే కోట్ల నిధులు వెచ్చించి బ్రాహ్మణ సదన్ భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం ఎంతో గర్వకారణంగా ఉందని ఆయన అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ధూపదీప నైవేద్య సభ్యులకు 10,000 పెంచుతూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషదాయకమని సుబ్రహ్మణ్య శర్మ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో వృత్తుల్లో ఉన్నవారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ఒక ఆదర్శ నేతగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలుస్తున్నారని ఆయన అన్నారు. ధూప దీప నైవేద్య సభ్యులకు జీతాలు పెంచిన ముఖ్యమంత్రి కి సహకరించిన ప్రజాప్రతినిధులకి అధికారులకి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు.

# రోజుకో చోట నిరసన..!!

**- డబుల్ బెడ్రూమ్ ఇళ్లకోసం నిరసన తీవ్రరూపం..**

**- సర్పంచ్ ఇంటి ముందు పురుగుల మందు తాగిన మహిళ..**

**- విచారణ చేపట్టిన. తహసీల్దార్..సర్కిల్ ఇన్స్పెక్టర్..**









**జూలూరుపాడు (ప్రశ్న న్యూస్)** భద్రాద్రి జిల్లా జూలూరుపాడు మండలపరిధిలోని పాపకొల్లు గ్రామపంచాయతీ. భీమ్లా తండాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం గత 16 రోజులుగా మొదలైన ఆందోళన తీవ్ర రూపం దాల్చి సర్పంచ్ ఇంటిముందు బుధవారం నాడు డబుల్ బెడ్రూమ్ బాధితులు పురుగుమందు డాబ్బతో. నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో భూక్యా జెమిలీ. అనే మహిళలు పురుగుమందు తాగగా. బాధవత్ శాంతి, ఎండ వేడికి సోమ్మసిల్లీ పడిపోగా, స్థానికులు వెంటనే 108కు ఫోన్ చేసి ఇద్దరు మహిళలను జూలూరుపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వైద్యం అందజేస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక సీఐ వసంత్ కుమార్. మిగిలిన బాధితులను జూలూరుపాడు మండల తహసిల్దార్ కార్యాలయానికి పిలిపించి. డబల్ బెడ్రూమ్ పై విచారణ చేపట్టారు ఐదు రోజులలో సమస్యను పరిష్కరిస్తామని. తహసిల్దార్ శారద హామీ ఇవ్వడంతో బాధితులు వెనుతిరిగారు ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండల.ఆర్ఐ. తిరుపతిరావు. టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రోకటి సురేష్ . పాపకొల్లు సర్పంచ్. బాదావత్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు నాట అందరికీ ఆయుర్వేదం అమృత బాండాగారం

**- మొండి రోగాలకు ఆయుర్వేదమే ఆయుధం**

**- మన మహర్షులు మనకు అందించిన మహావరం ఆయుర్వేదం**

**- ఎలాంటి అనారోగ్యానికైనా అందుబాటులో దివ్య ఔషధం**

**- ఆయుర్వేదంలో అపార అనుభవం గడించిన డా.కూర విశ్వనాథం**





**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ )**మహర్షుల ఆయుర్వేదానికి ఆధునికత జోడించడం, వాటిని నేటి పరిస్థితులకు అనుగుణంగా రోగులకు అందించడం ఆయన స్టైల్. ఆయనో సీనియర్ ఆయుర్వేద వైద్య నిపుణులు. ఆయన దగ్గరికి వెళ్తే ఎలాంటి అనారోగ్యనైనా సహజసిద్ధంగా, దివ్యమైన ప్రకృతి సిద్ధంగా లభించిన వనమూలికలతో తయారు చేసిన మందులను అందిస్తారు. ఆయనే ఆయుర్వేదంలో దాదాపుగా నాలుగు దశాబ్ధాలకుపైగా అనుభవమున్న డాక్టర్. కూర విశ్వనాథం. 70 ఏళ్ల వయసులోనూ వాతావరణ పరిస్థితులను తట్టుకుంటూ తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ విస్తృతమైన వనమూలికల వైద్య సేవలు అందించడంలో ఎక్కడా రాజీపడటం లేదు.

**తెలుగు రాష్ట్రాల్లో పర్యటనలు..**

తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో సుడిగాలి పర్యటనలు చేయడం, వన్ డే క్యాంప్ నిర్వహించి, అవసరమైన వారికి ఆయుర్వేదం వైద్య చికిత్సలు అందిస్తుంటూరు. ఒక రోజు నిజామాబాద, మరోరోజు విజయవాడ. ఇంకోరోజు విశాఖపట్నం. మళ్లోరోజు తాడేపల్లిగూడెం. మరునాడు వేల్పూరు. రాజమండ్రి, తణుకు, కామారెడ్డి, కర్నూలు, కడప ఒక్కటేంటి తెలుగు వారు ఎక్కడుంటే విశ్వనాథం డాక్టర్ అక్కడుంటారు. తెలుగు ప్రజల కోసం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై లాంటి మహానగరాలను సైతం ఇట్టే చుట్టేసి వారికి వైద్యచికిత్సలు అందించి రావడం ఆయన వృత్తి నిబద్ధతకు నిదర్శనం.

**పండిత మహర్షి ఏల్చూరి సహకారంతో..**

ప్రసిద్ధ సిద్ధ నాగార్జున ఆయుర్వేద ఔషధాలయం, ఏల్చూరి వారి అందరికీ ఆయుర్వేదం ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో ఆయుర్వేద వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. పండిత మహర్షి ఏల్చూరి మార్గదర్శకంలో, సీనియర్ ఆయుర్వేద వైద్యులు డా.కూర విశ్వనాథం, ఏల్చూరి కుమారుడు డా. రాజా రంజిత్, ఏల్చూరి జ్ఞానేశ్వరి దంపతులు నిర్విరామంగా తెలుగు ప్రజలకు ఆయుర్వేద ఔషధాలను, వైద్య సేవలను నిరంతరం అందిస్తూ వస్తున్నారు.

**పీడించే వ్యాధులకు ఆయుర్వేదమే ఆయుధం..**

మనుషులను పట్టి పీడించే అనేక దీర్ఘకాలిక వ్యాధులకు అనేక వైద్య శిబిరాలతో చక్కటి పరిష్కార మార్గం అందిస్తున్నట్లు డాక్టర్. విశ్వనాథం వెల్లడించారు. నాణ్యమైన ప్రకృతి వైద్య చికిత్సలతో, మూలికల ఔషధాలతో నేటి ఆధునిక జీవనశైలితో వచ్చే ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టి ప్రశాంతమైన జీవనం గడపాలని సూచించారు. ప్రస్తుత కాలుష్య ప్రపంచంలో, మంచి జీవనం కొనసాగించాలంటే ప్రకృతి సిద్ధంగా లభించే ప్రకృతి పరమైన ఔషధాలను అందిపుచ్చుకుని జీవన ప్రమాణాలు మెరుగుపర్చుకోవాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా అందరికీ ఆయుర్వేదం దివ్య ఔషధాలతో లక్షలాది మంది తెలుగు ప్రజలకు వైద్యసేవలు అందించిన ఘనత అందరికీ ఆయుర్వేదానిదేనని విశ్వనాథం స్పష్టం చేశారు. అన్ని దీర్ఘకాలిక మొండి సమస్యలకు సనాతన, సాంప్రదాయ పద్ధతుల్లో మహర్షులు, మునులు మనకు అందించిన ఆయుర్వేద పద్ధతులను, వివిధ చెట్ల ఉపయోగాలను అనుసరించి చక్కటి పరిష్కార మార్గాలను, ఉపశమన చిట్కాలను అందిస్తున్నామని డాక్టర్. విశ్వనాథం స్పష్టం చేశారు.

**హైదరాబాద్ కేంద్రంగా మాదాపూర్ లో..**

మహానగరం హైదరాబాద్ పరిధిలోని మాదాపూర్ కేంద్రంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆయుర్వేదం వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉన్నాయని విశ్వనాథం వెల్లడించారు. శ్రీ అయ్యప్ప సొసైటీ సమీపంలో ప్లాట్ నంబర్ 143, సీజీఆర్ స్క్వార్ వెనుక వైపున, మూడో ఎడమ పక్కన, రోడ్డు నంబర్ 8 నందు తాము అందుబాటులో ఉంటామని ఆయన వివరించారు.

# ప్రభుత్వ నిధులతో ప్రయివేటు వెంచర్ లో అభివృద్ధి పనులు

**కొత్తగూడెం (ప్రశ్న న్యూస్)** లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని ఓ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న వారు సీసీ రోడ్డు సౌకర్యం లేకుండా అవస్థలు పడుతున్నారు. కానీ పట్టుమని 10 ఇళు ్ళ కూడ లేని ఓ ప్రయివేట్ వెంచర్ లో నిబంధనలకు వ్యతిరేకంగా సీసీ రోడ్డు వేశారు. గ్రామంలో మారుమూల ఉన్న ఒక్క ఇంటికైనా మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన భాద్యత ప్రభుత్వానిది పాలన చేస్తున్న ప్రజాప్రతినిధులదే దీన్ని ఎవరు తప్పు పట్టరు అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎటువంటి అనుమతి లేకుండా కనీసం నాలా కన్వర్షన్ కూడ లేని ప్రయివేట్ వెంచర్ లో ఎన్ఆర్ జిఎస్ నిధులతో రోడ్డు వేయడం ఏమిటంటు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ సర్వే నంబర్ లో ఉన్న భూమికి నాలా కన్వర్షన్ చేశారా? ఆ వెంచర్ కు ప్రభుత్వ పరమైన అనుమతులు ఉన్నాయా ? ఒకవేళ ఆ వెంచర్ కు పంచాయతీ అనుమతి ఏదైనా ఉంటే అప్పుడు వెంచర్ నిర్వాహకులు పంచాయతీకి ఇచ్చిన గ్రీన్ ల్యాండ్ ఎంత అన్న వివరాలు ప్రస్తుత పాలకవర్గం బహిరంగ పరచాల్సిన అవసరం ఉంది. కాగా ప్రజాప్రతినిధి తన ఇష్టానుసారంగా ప్రభుత్వ సొమ్మును ప్రైవేట్ వెంచర్లకు మళ్లించడం చర్చానీయాంశమైంది.

# లోన్ యాప్ లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-నాయుడుపేట సీఐ వైవి సోమయ్య**



**ఓజిలి (ప్రశ్న న్యూస్)**వాట్సప్ లోన్ యాప్ లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాయుడుపేట సీఐ వైవి సోమయ్య అన్నారు. బుధవారం ఓజిలి ఆటో స్టాండ్ లో ఆటో డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోయాయని . సైబర్ నేరగాళ్లు కొత్త మార్గాల్లో ప్రజలు, ముఖ్యంగా యువతను దోచుకుంటున్నారు. చేతిలో ఉన్న మొబైల్ ఫోన్‌కు వచ్చే పలు రకాల మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా లేకపోతే భారీగా సొమ్ములను పొగొట్టుకునే పరిస్థితి ఉందని. సైబర్ నేరగాళ్ల విషయంలో అప్రమత్తంగా ఉంటూ కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వారి వలలో చిక్కుకోకుండా అప్రమత్తంగా ఉండాలని సిఐ వై వి సోమయ్య అన్నారు. అపరిచితులు సోషల్ మీడియాలో పంపే రిక్వెస్ట్‌లకు స్పందించకుండా ఉండాలని. మీ కెవైసి వివరాలను అప్‌డేట్ చేస్తున్నట్లు నటిస్తూ ఫోన్ చేయడం, మీకు ఉద్యోగం వచ్చిందంటూ ఫోన్ చేయడం ద్వారా సైబర్ నేరగాళ్లు పలు మెసేజ్లు పంపుతారని ఆన్‌లైన్ కొనుగోళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.మన అకౌంట్‌లో సైబర్ నేరగాడు చూపించిన నగదు జమ అయినట్లు చూపిస్తుంది కాని అవి అకౌంట్‌లోకి రావు. మన ఆశను ఆసరా చేసుకుని మన సొమ్ము మొత్తం లాగేసుకుంటారు సైబర్ నేరగాళ్ళు. అందువల్ల ఎటువంటి లింక్‌లు క్లిక్ చేయరాదు అని ఆయన అన్నారు. క్రెడిట్ కార్డు ఆఫర్లతో జాగ్రత్త అవసరం మీ క్రెడిట్ కార్డు బ్లాక్ అయింది అని లేదా మీ లిమిట్ డబల్ చేస్తాం అని కాల్స్ వస్తే నమ్మవద్దని సూచించారు. అది సైబర్ నేర గాళ్ళు మన అకౌంట్‌లో ఉన్న నగదు మొత్తాన్ని దోచుకోవడం కోసం వేసే ఎత్తుగడ అని ప్రజలు తె సుకోవాలన్నారు. మీ మీ క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు వివరాలు, ఓటిపి ఎవరికీ చెప్పకండి. మోసపూరిత మెయిల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దు అని అన్నారు.వాళ్ళు పంపిన యాప్‌ను మనం ఇన్‌స్టాల్ చేయగానే మన వ్యక్తిగత సమాచారం చోరీ చేస్తారు అని జాగ్రత్త వహించాలన్నారు.ముఖ్యంగా మహిళలు లోన్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి.ప్రజలు తెలియని వారితో మొబైల్ ద్వారా ఆర్థిక లావాదేవీలు జరిపి పెద్ద మొత్తంలో నగదు పోగొట్టుకోవడం కాకుండా నిరంతరం తమ మొబైల్‌కు వస్తున్న మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

# అర్జీదారుడు సంతృప్తి చెందేలా స్పందన లో సమస్యలను పరిష్కరించాలి

**- గూడూరు ఆర్డిఓ కిరణ్ కుమార్.**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)**స్పందనకు వచ్చిన అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలనిస్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ కుమార్ అధికారులను అదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం 1902 టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేసిందని దీనికి వచ్చిన ఫిర్యాదులపై పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామని గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ వెల్లడించారు.

గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఆర్డీవోకిరణ్ కుమారి ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం 'కు వచ్చిన ఫిర్యాదులపై పలు శాఖల అధికారులు ఫిర్యాదుదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫిర్యాది దారులు తమ సమస్యలను ఆర్డిఓ దృష్టికి తీసుకువచ్చారు ఈ సమస్యలపై అధికారులతో చర్చించారు. ఆర్డీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు వేగవంతంగా సమస్యలు పరిష్కారం అయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్నకు చెబుదాం 1902 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసిందని ప్రజలు ఈ నెంబర్ కి ఫోన్ చేసి వారి సమస్యను తెలియజేయాలని కోరారు. ఇప్పటివరకు జగనన్నకు చెబుదాం కు వచ్చిన ఫిర్యాదులు వాటిపై సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై సమీక్ష జరిపామని ప్రతివారం డివిజనల్ స్థాయిలో సమావేశం నిర్వహించి త్వరితగతిన ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు ఈ సమావేశంలో డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి, కమిషనర్ సాయినాథ్, డివిజన్ లోని తాసిల్దార్లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆటల్లోనే కాదు రాజకీయాల్లో యువత ముందుండాలి: తలసాని సాయికిరణ్ యాదవ్



**కాప్రా (ప్రశ్న న్యూస్)**యువత తలుచుకుంటే సాధ్యం కానిది లేదని, యువతకు పూర్తిస్థాయిలో ప్రోత్సాహం అందిస్తామని రాజకీయాల్లో కూడా యువత ముందుండాలని యువకులు తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని నేటి యువత అన్ని రంగాల్లో ముందుండాలని సికింద్రాబాద్ పార్లమెంట్ భారాస పార్టీ ఇంఛార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ అన్నారు. బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాప్రా, ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని క్రీడాకారులకు ఈసీఐఎల్ గ్రౌండ్ లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ 3 రోజుల పాటూ ఫ్రీ ఎంట్రీ తో సాగిన క్రికెట్ ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథిగా విచ్చేసి ఫైనల్ విజేత గాంధీ నగర్ టీమ్ కి 50,000/- రూపాయల నగదుతో పాటు షీల్డ్ మరియురన్నరప్ కమలా నగర్ జట్లకు 25,000/- రూపాయలు బహుమతులు అందించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో 36 క్రికెట్ జట్లు పోటీ పడ్డాయని, క్రీడల్లో గెలుపోటములు సహజమని, మరింత ఉత్సాహంతో ముందుకుసాగాలన్నారు.క్రీడలు అంటేనే ఉత్సాహంగా ఉంటుందని, క్రీడలతో మానసిక ఉత్సాహం తో పాటు శరీరం దారుఢ్యం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కప్ ఆర్గనైజర్ బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి బైరి నవీన్ గౌడ్, కాప్రా,ఏఎస్ రావు నగర్ డివిజన్ అధ్యక్షులు సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, భారాస రాష్ట్ర నాయకులు సాయి జేన్ శేకర్, ఇందయ్య ,రవీందర్ రావు, బైరి భాస్కర్ గౌడ్ ఇంద్ర,రహీం, శ్రీకాంత్ గౌడ్, కొండల్ గౌడ్, తాజా పాషా, కాశీనాద్, గణేశ్ యాదవ్, డప్పు బాబు, బి ఎల్ ఆర్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ వైన్ తాగడం వల్ల ఈ ప్రయోజనాలు ఉన్నాయని సైన్స్ కూడా ఒప్పుకుంది

రెడ్ వైన్ తాగడం వల్ల ఎన్నో అనారోగ్యాలను దూరం పెట్టవచ్చని శాస్త్రీయంగా నిరూపణ అయింది. రెడ్ వైన్ తాగడం వల్ల ఈ ప్రయోజనాలు ఉన్నాయని సైన్స్ కూడా ఒప్పుకుంది రెడ్ వైన్లో ఆల్కహాల్ కలిపినదే కాదు, ఆల్కహాల్ కలపని రెడ్ వైన్ కూడా ఉంటుంది. ఆల్కహాల్ కలపని రెడ్ వైన్ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు జరుగుతుంది. ఈ విషయాన్ని సైన్స్ నిర్ధారించింది. అధ్యయనాల ప్రకారం స్త్రీలు, పురుషులు మితంగా రెడ్ వైన్ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను దూరం పెట్టవచ్చు. ఈ పానీయంలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని కాపాడతాయి.



## మధుమేహుల కోసం

డయాబెటిస్ ఉన్నవారు రెడ్ వైన్ తాగవచ్చా లేదా అనే సందేహం వారిలో ఉంది. అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ చెబుతున్న ప్రకారం ఆల్కహాల్ లేని రెడ్ వైన్ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు ఎంతో మంచిది. రెడ్ వైన్ రక్తంలో చక్కెరను నియంత్రించడానికి సహాయపడుతుంది. రెడ్ వైన్ తాగాక 24 గంటల వరకు రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా అదుపులో ఉంచగలుగుతుంది. అందుకే మితంగా డయాబెటిక్ రోగులు రెడ్ వైన్ తాగడం వల్ల మంచే జరుగుతుంది.

## జ్ఞాపక శక్తికి

రెడ్ వైన్లో పాలీఫెనాల్స్ ఉంటాయి. ముఖ్యంగా రెస్వరాట్రాల్ అనే పాలీఫెనాల్ అధికంగా ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. సరిగా నిద్రపోకపోవడం వల్ల జ్ఞాపకశక్తి తగ్గే అవకాశం ఉంది. అలాంటి సమయంలో ఆ శక్తిని తగ్గకుండా కాపాడుతుంది రెడ్ వైన్. అభ్యాస సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది.

## క్యాన్సర్‌కు చెక్

రెడ్ వైన్ తాగడం వల్ల శరీరంలో క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించవచ్చు. ముఖ్యంగా రొమ్ము, అన్నవాహిక క్యాన్సర్‌ను తగ్గించే సామర్థ్యం రెడ్ వైన్‌లో ఉన్నట్టు శాస్త్రీయంగా నిరూపణ అయింది.

## గుండె కోసం

రెడ్ వైన్‌లో ఉత్తమమైన పాలీఫెనాల్స్ ఉంటాయని ముందే చెప్పుకున్నాం. అవి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సాయపడతాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచి కొలెస్ట్రాల్ ను బయటకు పంపేందుకు ప్రయత్నిస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు రెడ్ వైన్ ఎంతో సహాయపడుతుంది.

## కళ్ళకు

రెడ్ వైన్‌లో ఉండే రెస్వరాట్రాల్ కంటి ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. వయసు సంబంధంగా వచ్చే చూపు క్షీణత, మధుమేహం వల్ల కలిగే డయాబెటిక్ రెటినోపతి వంటి కంటి సంబంధిత సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది.

## దంతాల ఆరోగ్యానికి

రెడ్ వైన్ తాగడం వల్ల నోటిలో హానికరమైన బ్యాక్టీరియా కూడా బయటికి పోతుంది. ఆ బాక్టీరియా నోట్లో ఉంటే దంత క్షయం, చిగుళ్ల ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఎక్కువ. కాబట్టి రెడ్ వైన్ తాగడం వల్ల దంతాలు కూడా శుభ్రపడతాయి. ఆ ల్కహాల్ కలిపిన రెడ్ వైన్ తాగడం వల్ల ఇన్ని ప్రయోజనాలు కలిగే అవకాశం తక్కువ. కాబట్టి నాన్ ఆల్కహాలిక్ రెడ్ వైన్ ఎంచుకుని తాగడం ఉత్తమం.

**గమనిక:** పలు అధ్యయనాలు, పరిశోధనలు, హెల్త్ జర్నల్స్ నుంచి సేకరించిన సమాచారాన్ని మీ అవగాహన కోసం ఇక్కడ యథావిధిగా అందించాం. ఈ సమాచారం వైద్యానికి లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. ఆరోగ్యానికి సంబంధించి.. ఎలాంటి సందేహాలున్నా మీరు తప్పకుండా డాక్టర్‌ను సంప్రదించాలి. ఈ ఆర్టికల్‌లో పేర్కొన్న అంశాలకు 'ఏబీపీ దేశం', 'ఏబీపీ నెట్‌వర్క్' ఎటువంటి బాధ్యత వహించవని గమనించగలరు.

# మెదడుకు హాని చేసే ఆహారాలు ఇవే

## - వీటికి దూరంగా ఉండండి

మెదడు శరీరంలోని ముఖ్యమైన అవయవాల్లో ఒకటి. నిద్ర, తిండి దగ్గర నుంచి ఎప్పుడు ఏం చేయాలనేది నిర్ణయించేది మెదడు. అన్ని వ్యవస్థలు బాగా పని చేయడంలో సహాయపడటమే కాకుండా గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు వంటి ఇతర అవయవాలు తమ విధులను చక్కగా నిర్వహించడంలో సహాయపడుతుంది. అందుకే మెదడు ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. అందుకోసం పోషకాహారం తీసుకోవాలి. మనం తీసుకునే ఆరోగ్యకరమైన ఆహారాలు మెదడు ఆరోగ్యంపై అద్భుతమైన ప్రభావాన్ని చూపిస్తాయి. తాజా పండ్లు, కూరగాయలు, కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు మెదడు కణజాలాన్ని నిర్మించడంలో, వాపును తగ్గించడంలో సహాయపడతాయి. పోషకాహారం తీసుకోవడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. మెదడు చురుకుగా ఉంచే ఆహారం తీసుకోకపోతే డీమెన్షియా, అల్జీమర్స్, పార్కిన్సన్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 65 మిలియన్ల మందిపై చిత్త వైకల్యం ప్రభావం చూపే ప్రమాదముందని ఒక నివేదికలు వెల్లడించాయి. ఈ ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకుంటే మీ మెదడుని మీరే ప్రమాదంలోకి నెట్టుకున్న వాళ్ళవుతారు. అలాగే తరచూ ఈ పదార్థాలు తీసుకుంటే మెదడుని ఆరోగ్యంగా ఉంచుతుంది.



## మెదడుకి ఉత్తమమైన ఆహారాలు

### బెర్రీలు

బెర్రీలలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి మెదడు శక్తిని పెంచుతాయి. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, బ్లాక్ బెర్రీస్ వంటి బెర్రీ పండ్లు సలాడ్, లేదా అల్పాహారం కోసం స్మూతీస్ లో తీసుకోవచ్చు. ముదురు రంగు పండ్లలో ఫ్లేవనాయిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మంటని తగ్గించడంలో సహాయపడతాయి. మెదడు పనితీరుని వేగవంతం చేస్తాయి.

### గుడ్లు

ప్రోటీన్స్ కి గుడ్లు పవర్ హౌస్ లాంటివి. రుచికరంగా ఉండటంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. కొలిన్, లూటిన్ వంటి పోషకాలతో నిండిన గుడ్లు మెదడు పనితీరుకి మద్దతునిస్తాయి. ఏకాగ్రత పెంచుకునేందుకు రోజుకొక గుడ్డు తింటే మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

### కొవ్వు చేపలు

సాల్మన్, ట్యూనా వంటి కొవ్వు చేపల్లో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి మెదడు ఆలోచనా శక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అభిజ్ఞా క్షీణతని నెమ్మదించేలా చేస్తుంది. మెదడు వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. కొవ్వు ఆమ్లాలు పొందటం కోసం ఆహారంలో చేపలు చేర్చుకోవాలని సిఫార్సు చేస్తున్నారు.

### నట్స్

ఆరోగ్య ప్రయోజనాలు అందించడంలో ముందుండేవి నట్స్. రోజువారీ ఆహారంలో నట్స్ చేర్చుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. వాల్ నట్స్ మెదడుకి సూపర్ ఫుడ్. ఇతర గింజలలో లేని వివిధ రకాల పాలీఫెనొలిక్ సమ్మేళనాలు ఇందులో లభిస్తాయి. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఇవి రెండు బలమైన యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలని కలిగి ఉంటాయి. వాల్ నట్స్ తినడం వల్ల మతిమరుపు, అభిజ్ఞా క్షీణత వంటి సమస్యల నుంచి బయటపడొచ్చు.

### చక్కెర

చక్కెర, సోడా, ఎనర్జీ డ్రింక్స్, పండ్ల రసాలు మెదడుకి మాత్రమే కాదు సాధారణ ఆరోగ్యానికి కూడా హాని చేస్తాయి. చక్కెర పానీయాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల మధుమేహం, గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. బరువు పెరుగుతారు. చక్కెర పానీయాలు అధికంగా తీసుకోవడం వల్ల అల్జీమర్స్, చిత్త వైకల్యం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

### ప్రాసెస్ చేసిన ఆహారాలు

చిప్స్, స్వీట్లు, ఇన్స్టంట్ నూడుల్స్, సాస్, రెడీ మేడ్ మీల్స్ వంటి ప్రాసెస్ చేసిన ఆహారాలు మొత్తం ఆరోగ్యాన్ని నాశనం చేస్తాయి. వీటిలో కెలరీలు ఎక్కువగా ఉంటాయి. పోషకాలు తక్కువ. మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి.

### మద్యం

ఆల్కహాల్ వంటి చెడు అలవాట్లు మెదడు పనితీరుకి ఆటంకం కలిగిస్తాయి. దీర్ఘకాలికంగా మద్యపానం చేయడం వల్ల జీవక్రియలో మార్పులు సంభవిస్తాయి. మెదడుని దెబ్బతీస్తుంది.

# పది నిమిషాల్లోనే నోరూరించే చాకోచిప్ కుకీస్

నచ్చిన వంటలు చేసుకుని తినడంలో వచ్చే కిక్కే వేరు. ఇక ప్రస్తుతం లాక్‌డౌన్‌లో ఇంట్లో బోరింగ్ ఫీల్ అవుతున్నవారు రకరకాల వంటలతో బిజీగా గడుపుతున్నారు. సాధారణ ప్రజల నుంచి సెలబ్రిటీల వరకు లాక్‌డౌన్‌లో గరిటె తిప్పడంపై శ్రద్ధ పెడుతున్నారు. వంటలు, స్నాక్స్, సలాడ్స్ ఇలా ఎన్నో రకాల రుచికరమైన వాటిని చేసుకుని ఎంజాయ్ చేస్తున్నారు. అయితే ఎప్పుడూ ఒకే విధమైన వంటకాలు చేయడం నచ్చలేని వాళ్లు కొత్తగా ఏదైనా తయారు చేయాలనుకుంటారు. అలాంటి వారు ఓ సారి చాకోచిప్ కుకీలను తయారు చేసి చూడండి. ఇది తెలిసిన వంటకమే అయినా తక్కువ పదార్థాలతో, చాలా తొందరగా చేయడం తెలిస్తే ఇక ఎప్పుడు దీనిని వదలరు. ఈ రకమైన బిస్కెట్లు తయారు చేయడానికి కేవలం పది నిమిషాలే సరిపోతుంది. అలాగే దీనికి ఓవెన్, ఎగ్స్ కూడా అవసరం లేదు. కావున శాఖాహార ప్రియులు కూడా లాగించేయవచ్చు. చిన్న వాళ్ల నుంచి ముసలి వాళ్ల వరకు అందరికి ఈ చాకోచిప్ కుకీలు నచ్చుతాయి. బయట భాగంలో క్రంచీగా, లోపల మృదువుగా ఉంటాయి. దీని తయారీకి మీకు కావలిసిందల్లా కేవలం మూడు పదార్థాలు. మరి అవేంటో తెలుసుకుందాం.

**దీనికి కావాల్సిన పదార్థాలు** 2 టేబుల్ స్పూన్లు - చాకో చిప్స్ 100 గ్రా - వెన్న 1/2 కప్పు - పొడి చేసిన చక్కెర 1 కప్పు - మైదా పిండి

**చాకోచిప్ కుకీలు ఎలా తయారు చేయాలో చుద్దాం..**

ముందుగా ఒక గాజు గిన్నె తీసుకొని అందులో 100 గ్రాముల వెన్న వేసి మెత్తటి మిశ్రమంలా అయ్యే వరకు గిలకొట్టండి. అందులో అర కప్పు పొడిగా చేసిన చక్కెర కలపండి. దీనిని మెత్తగా కలపాలి. తరువాత ఇందులో ఒకటి పావు మైదా పిండిని జోడించండి. రుచికి సరిపడా ఉప్పు వేసి మరీ మెత్తగా, మరీ గట్టిగా కాకుండా మామూలుగా ఉండే పిండి ముద్దలా తయారు చేసుకోవాలి. 2 టేబుల్ స్పూన్ల చోకో-చిప్ కుకీలను వేసి పూర్తిగా కలపాలి. నాన్-స్టిక్ పాన్ తీసుకోని ఆయిల్ వేసి దానిపై వెన్న కాగితాన్ని ఉంచి మరోసారి నూనెతో తడపాలి. చేతులోకి కొద్దిగా పిండి ముద్దను తీసుకొని చిన్న బంతి లాగా చేసి అరచేతులతో దాన్ని కొంచెం వెడల్పు చేయాలి. పాన్‌లో సరిపోయేంతలా చిన్నగా చేసుకుని ప్రతి పిండి ముద్దకు మధ్యలో సరైన గ్యాప్ ఉంచాలి.ఇప్పుడు కుకీలకు కొద్దిగా చోకో-చిప్స్ జోడించండి. మీకు కావాలంటే కొంచెం ఎక్కువ వేసుకోండి. పాన్‌పై మూత పెట్టి తక్కువ మంటతో 10 నిమిషాల పాటు వేడి చేయండి. స్టవ్ కట్టేసి,గా పాన్‌పై మూత తీసి కుకీలు పూర్తిగా చల్లబడేదాకా ఆగండి. అంతే నోరూరించే టేస్టీ, క్రంచీ కుకీలు రెడీ. ఇంకేందుకు ఆలస్యం టెస్ట్ చేయండి.



# బరువు తగ్గే ప్లాన్ వేసుకుంటున్నారా? జాగ్రత్త, ఈ అపోహలు నమ్మొద్దు

ఏ విషయం తెలుసుకోవాలనుకున్నా ఎక్కువ మంది ఫాలో అయ్యేది సోషల్ మీడియానే. ఇంటర్నెట్ అందుబాటులో ఉండటం వల్ల ప్రతిదీ సోషల్ మీడియాలో చూసి ఫాలో అయిపోతున్నారు. బరువు తగ్గాలనుకున్న వాళ్ళు కూడా ఇంటర్నెట్ లోనే మార్గాలు వెతుక్కుంటున్నారు. అయితే అవి కొంతమందికి ఉపయోగంగా ఉన్న మరికొంతమందికి మాత్రం తీవ్ర హాని కలిగిస్తాయి. ఎందుకంటే ప్రతీ ఒక్కరి శరీర విధానం ఒక్కోలా ఉంటుంది. వైద్యులు, పోషకాహార నిపుణులు, డైటీషియన్ల సలహా లేకుండా బరువు తగ్గడం కోసం డైట్ ఫాలో అయితే చిక్కుల్లో పడతారు. అందుకే ఏది నిజం, ఏది అపోహ అనే విషయం మీద స్పష్టమైన అవగాహన ఉండాలి. నిజానికి చాలా మంది తక్కువ కార్బ్ ఆహారం తీసుకుంటే బరువు తగ్గుతారని అనుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ఫాలో అవుతున్న డైట్ కీటో. ఇది కూడ సోషల్ మీడియా ద్వారానే వెలుగులోకి వచ్చింది. అయితే తక్కువ కార్బ్ ఆహారాలు తినడం అనేది అందరికీ సరిపోదు. కొంతమందికి తక్కువ కార్బ్ ఆహారం దీర్ఘకాలంలో శరీరానికి శాశ్వత నష్టాన్ని కలిగించవచ్చు. అందుకే ధాన్యాలు, బీన్స్, చిక్కుళ్ళు, పాల ఉత్పత్తులు, మాంసం, పండ్లు, కూరగాయలు వంటి అన్ని ఆహార సమూహాలతో కూడిన ఆహారాన్ని తినాలని పోషకాహార నిపుణులు సిఫార్సు చేస్తారు. వాస్తవం: బరువు తగ్గాలని అనుకున్నపుడు ఎక్కువ మంది చేసే పని కొన్ని ఆహారాలు తీసుకోకూడదని లిస్ట్ ప్రిపేర్ చేసుకుంటారు. అంతే కాదు డైట్ ఫాలో అవుతున్నప్పుడు శక్తి కోసం కాఫీ తాగమని సలహా ఇస్తారు. కాఫీ అనేది మెదడుకి మరింత చురుకుదనం కలిగించే ఒక పానీయం మాత్రమే. ఇది శరీరానికి ఎటువంటి పోషణ, శక్తి అందించదు. పైగా అతిగా కెఫీన్ తీసుకోవడం వల్ల శరీరానికి ఇతర అనారోగ్య సమస్యలు తీసుకొచ్చి పెడుతుంది. కెఫీన్ తీసుకోవడం వ్యసనంగా మారిపోతుంది. దీని వల్ల నిద్రలేమి పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది. వాస్తవం: డిటాక్స్ వల్ల కాసేపు రీఫ్రెష్ గా ఉంటారు కానీ శరీరంలోని ద్రవాన్ని తగ్గిస్తుంది. దీని వల్ల డీహైడ్రేట్ కి గురి కావడం, మలబద్ధకం వంటి సమస్యలకు దారి తీస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. జీవక్రియ, కార్డియో వాస్కులర్ సమస్యలను క్లెన్సింగ్ లేదా డిటాక్స్ డైట్ పాటించడం వల్ల తగ్గించగలదని ఎటువంటి ఆధారాలు లేవు. వాస్తవం: కొన్ని మందుల కంపెనీలు తమ మార్కెట్ ను పెంచుకోవడం కోసం అలా చెప్తారు కానీ సప్లిమెంట్లు తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారనేది పూర్తిగా అవాస్తవం అని నిపుణులు అంటున్నారు. సప్లిమెంట్స్ తీసుకుంటే బరువు అదుపులో ఉంటుందనేది చాలా అరుదుగా జరుగుతుంది. అందుకే బరువు తగ్గాలని అనుకున్నప్పుడు చేయాల్సిన మొదటి పని వైద్యులను కలిసి సరైన డైట్ ఫాలో అవడం. సమతుల ఆహారం తీసుకుంటే తగినంత శారీరక శ్రమ కూడా ఉండటం చాలా ముఖ్యం. అప్పుడే అనుకున్న విధంగా బరువు తగ్గాలనే లక్ష్యాన్ని చేరుకోగలుగుతారు.



# పెరుగు కంటే మజ్జిగ తీసుకోవడం మంచిదా? ఆయుర్వేద శాస్త్రం ఏం చెబుతోంది?

**పెరుగు తింటే ఎన్నో లాభాలు ఉన్నాయి. కానీ ఈ సమస్యలు ఉన్న వాళ్ళు పెరుగు తినకపోవడమే ఉత్తమం.**

పాలు, పెరుగు లేకుండా అసలు ఉండలేరు కొంతమంది. పాల నుంచి పెరుగు దాని నుంచి మజ్జిగ వచ్చినప్పటికీ మూడింటి మధ్య తేడాలు చాలా ఉన్నాయి. అవి అందించే పోషకాలు కూడా భిన్నంగా ఉంటాయి. కానీ చాలా మంది మాత్రం పెరుగు కంటే మజ్జిగ తీసుకోమని సూచించడానికి కారణం ఏంటి అంటే.. ఈ మూడు శరీరంలో ప్రతి స్పందించే విధానంలోని మార్పులే అందుకు కారణమని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుంది. ఇది వేడిని తాకినప్పుడు పులియబెడుతుంది. అది కడుపులోకి వచ్చినపుడు కూడా పొట్టలోని వేడి ఆమ్లాలు కారణంగా పులియబెట్టడం జరుగుతుంది. దాని వల్ల పేగులు వేడెక్కుతాయి. కానీ పెరుగు నుంచి వచ్చిన మజ్జిగ మాత్రం శరీరాన్ని చల్లబరుస్తుందని అంటారు. మజ్జిగ అన్ని రకాల శరీరాలకు, సీజన్లకు అనుకూలంగా ఉంటుంది. అందుకే పెరుగు కంటే మజ్జిగ చాలా ఆరోగ్యకరమైనదని స్పష్టం చేశారు. పెరుగు కొవ్వు, బలాన్ని పెంచుతాయి. వాత అసమతుల్యతను తగ్గించడంలో సహాయపడుతుంది. పెరుగుని అందరూ తినలేరు. ఊబకాయం, కఫ రుగ్మతలు, రక్తస్రావం, వాపు, రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్న వాళ్ళు పెరుగుకి దూరంగా ఉండాలి. అంతే కాదు రాత్రిపూట పెరుగు తినకూడదని ఆయుర్వేద శాస్త్రం నొక్కి చెప్తుంది. ఎందుకంటే ఇది జలుబు, దగ్గు, సైనస్ లు ప్రేరేపిస్తుంది. ఒకవేళ రాత్రిపూట పెరుగు తినకుండా ఉండలేరని అనుకుంటే అందులో చిటికెడు మిరియాలు లేదా మెంతులు వేసుకుని తినడం అలవాటు చేసుకోవాలి. పెరుగుని వేడి చేయకూడదు. అందులోని మంచి బ్యాక్టీరియా నాశనం అవుతుంది. కొంతమంది పెరుగుని వేడి చేసి మజ్జిగ చారు వంటివి తయారు చేస్తారు. అయితే అది తరచూ తింటున్న వారి శరీరం మాత్రమే తట్టుకోగలదు. చర్మ రుగ్మతలు, పిత్త అసమతుల్యత, తలనొప్పి, నిద్రలేమి, జీర్ణ సమస్యలు ఉన్న వాళ్ళు పెరుగు తినకపోవడం మంచిది. అయితే పెరుగుకి బదులు దాని నుంచి వచ్చే మజ్జిగ ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు అందిస్తుంది. మజ్జిగలో కొద్దిగా జీలకర్ర పొడి, పింక్ సాల్ట్, కొత్తిమీర వేసి తాగితే రుచి అద్భుతంగా ఉంటుంది. ఆరోగ్యాన్ని కాపాడుతుంది. వ్యాధులను నయం చేస్తుంది. జీర్ణక్రియని మెరుగుపరుస్తుంది. సులభంగా జీర్ణమవుతుంది. వాపు, జీర్ణ సమస్యలు, జీర్ణకోశ సమస్యలు ఆకలి లేకపోవడం, రక్తహీనత సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. చలికాలంలో అయితే అజీర్ణం సమస్య రాకుండా నివారిస్తుంది. మజ్జిగ తేలికగా ఉండటం వల్ల జీర్ణం కావడం సులభం. ఆకలిని ప్రేరేపించడానికి సహాయపడుతుంది. అదే పెరుగు తీసుకుంటే జీర్ణం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటుంది. మలబద్ధకం, గ్యాస్ట్రిక్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ వంటి జీర్ణ సమస్యలు ఉంటే మజ్జిగ చక్కని ఎంపిక బరువు తగ్గేందుకు దోహదపడుతుంది. బరువు పెరగాలంటే పెరుగు తగ్గాలంటే మజ్జిగ ఎంచుకోవాలి. మజ్జిగ తేలికగా ఉండటం వల్ల శరీరానికి చల్లదనం ఇస్తుంది. వేడికి దూరంగా ఉంచుతుంది.



ప్రజాప్రశ్న



# పయనం ఎటు.?

పొంగులేటి సన్నిహితులు, అభిమానులు కాంగ్రెస్ లో చేరాలని ఆయనపై ఒత్తిడి చేస్తుండటం, తాను ఏ పార్టీలో చేరితే బాగుంటుందన్న అంశాలపై సొంతంగా చేయించుకున్న సర్వేలోనూ కాంగ్రెస్ వైపే ప్రజలు మొగ్గు చూపడంతో పొంగులేటి ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఇక పొంగులేటి బీజేపీ, కాంగ్రెస్ నేతలతో టచ్ ఉండగా సొంత పార్టీ పెట్టే ఆలోచనలో ఉన్నారన్నది కూడా తెరపైకి వచ్చింది. కానీ కర్ణాటక ఫలితాల్లో బీజేపీ షాక్ తినటం, గాలి జనార్ధన్ రెడ్డి సొంత పార్టీ ఫెయిల్ కావటం, కాంగ్రెస్ విజయంతో ఆ పార్టీపై సానుకూల పవనాలు రావడంతో పొంగులేటి చూపు కాంగ్రెస్ వైపు మళ్లినట్టు తెలుస్తోంది. ఇక రాహుల్ గాంధీ బృందంతో చర్చించిన సమయంలో పొంగులేటి కాంగ్రెస్ లో చేరేందుకు సానుకూల సంకేతాలు ఇచ్చారని, జూన్ చివరిలో ముహూర్తం ఉంటుందని చెప్పినట్లుగా తెలిసింది. ఇక కర్ణాటక ఫలితాల తర్వాత ఏపీ సీఎం జగన్ ద్వారా బీజేపీ నేతలు పొంగులేటిపై ఒత్తిడి పెంచారని ప్రచారం జరిగింది. ఇటీవల ఏపీ సీఎం పిలుపు మేరకు తాడేపల్లికి వెళ్లి ఆయన్ని కలిసిన పొంగులేటి బీజేపీలో చేరిక విషయమై చర్చించినట్లు తెలిసింది. ఆ తర్వాత హైదరాబాద్‌లో జూపల్లితో కలిసి బీజేపీ నేత ఈటలతో భేటీ కావటంతో పొంగులేటి బీజేపీలోకి వెళ్తారని ప్రచారం జరిగింది. అయితే బీజేపీ నుంచి పొంగులేటికి రాజ్యసభ ఆఫర్ ఉందని, నేషనల్ హైవే, ఇతర కాంట్రాక్టు పనులు కూడా దక్కనున్నాయని ప్రచారం జరిగింది. కానీ దీన్ని పొంగులేటి వర్గీయులు ఖండించారు. పొంగులేటి బీజేపీ అని ఎక్కడా చెప్పలేదని ఏపీ సీఎంతో భేటీ కేవలం ఆయన వ్యక్తిగతమేనని, ఏపీలో చేసిన పనుల బిల్లులు పెండింగ్ విషయం గురించి చర్చించేందుకు వెళ్లారని తెలిపారు. ప్రస్తుత పరిణామాలతో పొంగులేటి ప్రకటనపై ఆయన అనుచరులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

### తెరపైకి మరో వాదన

శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ లోకి రావడాన్ని మాజీ ఎంపీ రేణుకా చౌదరి అడ్డుకుంటున్నట్టు ప్రచారం జరుగుతోంది గతంలో కూడా ఆమె విలేకరులతో మాట్లాడినప్పుడు ఇలాంటి అర్థం వచ్చే వ్యాఖ్యలు చేశారు. భట్టి విక్రమార్క కూడా కాంట్రాక్టర్లు రాజకీయాల్లోకి వస్తే, అవి భ్రష్టు పట్టి పోతాయని వ్యాఖ్యానించారు. పైగా ఈ ఇద్దరు నేతలు కూడా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పవర్ హౌస్ లుగా ఉన్నారు.. ఇలాంటప్పుడు పొంగులేటి కాంగ్రెస్ లో చేరితే పరిస్థితి బాగోదని ఆయన అనుచరులు అంచనా వేస్తున్నారు. అయితే మట్టా దయానంద్ విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన నేపథ్యంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేది అనుమానమే అని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. ఎలాంటి విశ్లేషణలు ఉన్నప్పటికీ ప్రస్తుతానికి అటు జూపల్లి, ఇటు పొంగులేటి రాజకీయ ప్రయాణం ప్రస్తుతానికైతే సందిగ్ధంలోనే ఉంది.

# బీజేపీలోనూ లొసుగులున్నాయ్

ఈ భేటీలో పలు ప్రశ్నలు ఎదుర్కొన్న రాహుల్ విపక్షాల ఐక్యతపైనా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని ఓడించడం పెద్ద కష్టమైన పనేం కాదు. కాకపోతే ప్రతిపక్షాలన్నీ ఓ పద్ధతి ప్రకారం ఒక్కటవ్వాలి. బీజేపీలోనూ కొన్ని లొసుగులున్నాయి. వాటిని పట్టుకోగలిగి, ప్రతిపక్షాలు సరైన విధంగా ఒక్కటి కాగలిగితే సులువుగానే ఆ పార్టీని ఓడించొచ్చు. కర్ణాటక ఎన్నికల్లో ఏం జరిగిందో చూశారుగా. బీజేపీతో నేరుగా పోరాడాం. గెలిచాం. కానీ అందుకు మేం ఫాలో అయిన మెకానిజం ఏంటో అందరూ అర్థం చేసుకోలేకపోతున్నారు. భారత్ జోడో యాత్ర ప్రభావం ఆ ఎన్నికలపై స్పష్టంగా కనిపించింది. అక్కడి ఎన్నికల్లో కాంగ్రెస్ కన్నా బీజేపీ 10 రెట్లు ఎక్కువగా ఖర్చు పెట్టిందన్నారు రాహుల్. బీజేపీని ఓడించాలంటే అందుకు ప్రత్యామ్నాయ శక్తి ఒకటి కావాలని తేల్చి చెప్పారు రాహుల్ గాంధీ. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్షాలు ఒక్కటైతేనే అది సాధ్యమవుతుందని అన్నారు. ఇందుకోసం తాము ఎంతో ప్రయత్నిస్తున్నట్టు వెల్లడించారు.ప్రతిపక్షాల ఐక్యత కోసం మేమెంతో ప్రయత్నిస్తున్నాం. మా ప్రయత్నాలన్నీ దాదాపు ఫలిస్తున్నాయి. కానీ బీజేపీని ఓడించాలంటే ఇంతకు మించి వ్యూహాలు అవసరం. ప్రతిపక్షాలు ఒక్కటైతే చాలదు. ప్రజలకు ప్రత్యామ్నాయం ఏంటో చూపించగలగాలి. ఇలా చేసిన ప్రయత్నాల్లో భారత్ జోడో యాత్ర ఒకటి. ఈ ఐడియాని ప్రతిపక్షాల్లో ఏ పార్టీ కూడా కాదనలేదు. ఒక్కటైతే సరిపోదు. అన్ని పార్టీల ఆలోచనా విధానం ఒక్కటవ్వాలి. ఆ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి. దేశాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లగలమో వివరించాలి. అందుకే మా పార్టీ ఈ అంశాలపైనే ప్రధానంగా దృష్టి పెట్టిందని రాహుల్ అన్నారు. ప్రధాని మోదీ ప్రతిష్ఠ తగ్గిపోతోందని వెల్లడించారు రాహుల్. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, విద్యారంగంలోని సమస్యలు తీర్చలేకపోతున్నారని మండి పడ్డారు. వాటన్నింటినీ పక్కదోవ పట్టించి పార్లమెంట్‌లో సెంగోల్‌పై అందరూ మాట్లాడుకునేలా చేశారని విమర్శించారు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో భారతీయులతో మాట్లాడారు. రాజ్యసభ, లోక్‌సభలో సీట్లు పెరిగే అంశంపైనా తన అభిప్రాయాలు వెల్లడించారు. “మీ మనసుల్లో విద్వేషం, కోపం, గర్వం ఉండి ఉంటే బహుశా మీరంతా బీజేపీ మీటింగ్‌లో కూర్చుని ఉండేవారేమో” అని పరోక్షంగా బీజేపై సెటైర్లు వేశారు. ఇదే సమయంలో భారత్ జోడో యాత్ర గురించి కూడా ప్రస్తావించారు.

# బ్రాహ్మణులపై వరాల జల్లు

ప్రారంభించారు. 9 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన భవనాన్ని పీఠాధిపతులు, వేద పండితులతో కలిసి ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ బ్రాహ్మణుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. వేదశాస్త్ర పండితులకు ఇస్తున్న గౌరవ భృతిని రూ. 5 వేలకు పెంచటంతో పాటు ఆ భృతిని పొందేందుకు ఉన్న అర్హత వయస్సును 75 ఏళ్ల నుంచి 65 ఏళ్లకు తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే మరో 2,796 దేవాలయాలకు దూపదీప నైవేద్యం పథకం కింద డబ్బులు మంజూరు చేస్తామని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 3,645 దేవాలయాలకు ధూపదీప నైవేద్య పథకం వర్తిస్తుందని.. మరో 2,796 దేవాలయాల్ని కలిపి మొత్తం 6,441 దేవాయాలకు ధూపదీప నైవేద్యం కింద నిర్వహణ వ్యయం ఇస్తామని చెప్పారు.ఇప్పటి వరకు ధూపదీప నైవేద్యం పథకం కింద దేవాలయాల నిర్వహణ కోసం అర్చకులకు నెలకు రూ. 6 వేల చొప్పున ఇస్తుండగా ఇక నుంచి ఆ మొత్తాన్ని రూ. 10 వేలకు పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ తెలిపారు. వేద పాఠశాలల నిర్వహణ కోసం ఇస్తున్న రూ. 2 లక్షలను ఇక నుంచి యాన్యువల్ గ్రాంట్‌గా ఇస్తామని సీఎం వెల్లడించారు. ఐటీఎం, ఐఐఎం లాంటి ప్రతిష్టాత్మక విద్యాలయాల్లో చదివే బ్రహ్మణ విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ పథకాన్ని వర్తింపజేసే విషయంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అనువంశిక అర్చకుల సమస్యలను సైతం త్వరలోనే కేబినెట్‌లో చర్చించి పరిష్కరిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ హయాంలో ప్రధాని పైనా సూపర్ పవర్ ఉండేది

ఉండేది. అప్పటి ప్రభుత్వం రిమోట్ కంట్రోల్ ద్వారా నడిచేది. సరిహద్దుల్లో రోడ్లు వేయడానికి కూడా ఆ ప్రభుత్వం భయపడింది’ అని అజ్మేర్ సభలో ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.రాజస్థాన్‌లో ఈ ఏడాది చివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ పాలన ఉన్నప్పుడు యువత అంధకారంలో ఉన్నదని ప్రధాని తెలిపారు. మహిళలపై నేరాలు అధికంగా జరిగేవని ఆరోపించారు. ఇప్పుడు మన దేశాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రశంసిస్తున్నారని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది సాధ్యమైందని అన్నారు.కాంగ్రెస్ తరుచూ హామీలు ఇచ్చేదని, వాటిని తీర్చడంపై దృష్టి పెట్టకపోతుండేదని విమర్శించారు. హామీలతోనే దేశాన్ని సంక్షోభంలోకి తీసుకెళ్లిందని వివరించారు. కాంగ్రెస్ గరీబీ హఠావో అనే నినాదాన్ని తెచ్చిందని గుర్తు చేశారు. 50 ఏళ్ల క్రితం ఈ హామీ ఇచ్చిందని, కానీ, 2013 వరకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పని చేయలేదని వివరించారు. ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ప్రజలనే వేటాడి వెంటాడేదని పేర్కొన్నారు. ఈ నమ్మకద్రోహాలతో రాజస్తాన్ ప్రజలూ నష్టపోయారని చెప్పారు. బీజేపీ అధికారంలో ఉన్నది కాబట్టే 100 శాతం వ్యాక్సినేషన్ సాధ్యమైందని ప్రధాని మోడీ అన్నారు. అదే కాంగ్రెస్ అధికారంలో ఉండి ఉంటే 100 శాతం వ్యాక్సినేషన్‌కు మరో నలభై సంవత్సరాలు పట్టేదని ఆరోపణలు చేశారు. ఇప్పటి వరకు కేవలం 60 శాతం టీకా పంపిణీ మాత్రమే పూర్తయ్యేదని ఊహించారు. అంటే మహిళలు, గర్భిణులు, పిల్లలు ఎంతో మంది ఈ జీవన్మరణ యుద్ధంలో ఓడిపోయేవారని తెలిపారు.

# బీజేపీ బిగ్ స్కెచ్

ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగుతాయని స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వం ఈ తొమ్మిదేళ్లలో తెలంగాణకు ఏం చేసిందో వివరించేందుకు హైదరాబాద్‌లో ఓ కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేస్తామన్నారు. కిషన్ రెడ్డి నిర్ణయం ప్రస్తుతం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీ స్ట్రాటజీ ప్రకారం రాష్ట్ర ఆవతరణ వేడుకలు కేంద్ర ప్రభుత్వం తరపున నిర్వహిస్తామని చెబుతోందని రాజకీయ విశ్లేషకులు అంటుకున్నారు. రాష్ట్రంలో బలం పుంజుకునేందుకు గాను గతేడాది అధికారికంగా రాష్ట్ర విమోచన దినోత్సవం నిర్వహణకు కేంద్రం నిర్ణయం తీసుకుందని ఎన్నికల ఏడాది కావటంతో ఈసారి రాష్ట్ర అవతరణ వేడుకలను వాడుకోవాలని చూస్తోందని చెబుతున్నారు.కర్ణాటకలో అధికారాన్ని కోల్పోయిన బీజేపీకి.. ప్రస్తుతం తెలంగాణలో ప్రతికూల వాతావరణం ఉందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆ ప్రభావం కొంత మేరైన తగ్గించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం తరుపున రాష్ట్ర ఆవతరణ వేడుకలు నిర్వహిస్తామని కిషన్ రెడ్డి ప్రకటించారని అంటున్నారు. ఇక దక్షణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని గత కొంతకాలంగా నేతలు విమర్శలు గుపిస్తున్నారు. సౌత్ స్టేట్స్‌పై కేంద్రానికి సవతి తల్లి ప్రేమ అని మండిపడుతున్నారు. మంత్రి కేటీఆర్ సైతం ఇటీవల వరుస ట్వీట్లు చేశారు.అయితే విమర్శలకు చెక్ పెట్టేలా కిషన్ రెడ్డి కీలక కామెంట్స్ చేశారు. కేంద్రం అన్ని రాష్ట్రాలను సమానంగానే చూస్తోందని అందుకే కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కొత్త పార్లమెంట్ భవనంలో సెంగోల్‌ను దక్షిణాది రాష్ట్రమైన తమిళనాడు నుంచి తయారు చేయించామని చెప్పారు. తమిళనాడు నుంచి వచ్చిన పీఠాధిపతుల నుంచే కొత్త పార్లమెంట్ భవనంలో ప్రత్యేక పూజలు జరిపించామని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇలా పక్కా ప్రణాళికతో బీజేపీ ఎన్నికలకు సమాయత్తమవుతుందని రాజకీయ విశ్లేషకులు అంటుండగా అవి ఏ మేరకు వర్కౌటవుతాయో వేచి చూడాలి మరి.

# జగన్ చేతికి చంద్రబాబు అస్త్రం

ప్రచారం ప్రారంభించారు. సరిగ్గా జగన్ కోరుకున్నదే జరిగింది. జగన్ ట్రాప్ లో చంద్రబాబు పడినట్లుగా స్పష్టంగా కనిపిస్తోంది.

### సంక్షేమంలో పోటీ

ముఖ్యమంత్రి జగన్ అందించే సంక్షేమం కంటే మెరుగైన సంక్షేమం అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు. కానీ అక్కడ ప్రణాళికా లోపం కనిపించింది. అమ్మఒడి పథకమే అమ్మ కు వందనం పేరుతో ప్రకటించినట్లు కనిపిస్తోంది, కర్ణాటక ప్రభుత్వం ప్రకటించిన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కాపీ కొట్టారనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. మహిళలకు నెలకూ 1500 ప్రకటనలో స్పష్టత లోపించింది. ఎన్నికలకు ఇంకా సమయం ఉంది. పథకాలు అందని వారు అభివృద్ధి అజెండాను చంద్రబాబు ప్రకటన పైన ఆశగా చూసారు. వారికి నిరాశే మిగిలింది. జగన్ బాటలోనే చంద్రబాబు ప్రయాణిస్తున్నారనే అంశం స్పష్టం అయింది. ఇప్పుడు చంద్రబాబు కూడా సంక్షేమం పేరుతో ప్రజల్లోకి వచ్చేసారు. ఇదే ఇప్పుడు సీఎం జగన్ కు కావాల్సింది.

### జగన్ కు మేలు చేసేనా.?

ముఖ్యమంత్రి కోరుకున్నట్లుగానే చంద్రబాబు ఇప్పుడు సంక్షేమం కేంద్రంగా ఎన్నికల్లో ప్రచారం చేసే అవకాశం కనిపిస్తోంది. సంక్షేమంలో జగన్ ను మించి ఇస్తానని చెప్పటం..చెప్పినా..అందుకు అనుగుణంగా ఓటర్లను జగన్ నుంచి తన వైపు తిప్పుకోవటం చంద్రబాబు కు అంత సులువైన పని కాదు. చంద్రబాబు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవటాన్ని సీఎం జగన్ తనకు అనుకూలంగా మలచుకున్నారు. నాలుగేళ్లుగా చెప్పిన పథకాలు అమలు చేస్తూ విశ్వసనీయను పెంచుకున్నారు. అదే సమయంలో చంద్రబాబు విశ్వసనీయతను దెబ్బ తీసారు. చంద్రబాబు సహజంగా చెప్పే విజన్ కు భిన్నంగా ఈ మేనిఫెస్టో కనిపిస్తోంది. ఇప్పుడు సీఎం జగన్ బాటలోనే చంద్రబాబు అడుగులు వేస్తుండటం వైసీపీకి కలిసొచ్చే అంశం. సంక్షేమ పథకాల లబ్ది దారులే ప్రధాన ఓట్ బ్యాంక్ గా చంద్రబాబు పరోక్షంగా అంగీకరించారు. ఇదే జగన్ కు అస్త్రంగా మారనుంది.

# ఎక్కడ పని చేయమంటే అక్కడ రెడీ

చెప్పారు. బీజేపీలో చేరిన తర్వాత నెల రోజుల పాటు తాను అమెరికాకు వెళ్లానని కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు. అమెరికా నుంచి తిరిగొచ్చిన తర్వాత రాష్ట్ర బీజేపీ నాయకులు కలిశారన్నారు. ఈ సందర్భంగా ఏపీలో బీజేపీ బలోపేతం కోసం ఏవిధంగా ముందుకెళ్లాలనే అంశంపై చర్చించామని పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితి ఏంటి? పార్టీని బలోపేతం చేసేందుకు ఏం చేయాలి? అనే విషయాలపై సోము వీర్రాజుతో చర్చించినట్లు కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు. ఇక ఏపీలో ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనపై స్పందించాలని ఓ మీడియా ప్రతినిధి కిరణ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించారు. దీంతో ఏపీలో ప్రస్తుత పరిస్థితుల గురించి ఇలా రోడ్డుపై నిల్చుని మాట్లాడలేమ.. అది గంటల తరబడి మాట్లాడాల్సిన అంశమని చెప్పారు. ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వంపై సమయం వచ్చినప్పుడు మాట్లాడతానని స్పష్టం చేశారు. ఇకపై బీజేపీ కార్యక్రమాల్లో బిజీ అవుతానని వెల్లడించారు.అనంతరం సోము వీర్రాజు మాట్లాడుతూ ఏపీలో బీజేపీని బలోపేతం చేసే విషయంపై మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశామని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులను ఆయనకు వివరించామన్నారు. కిరణ్‌కుమార్ రెడ్డి నుంచి విలువైన సలహాలు, సూచనలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఏపీలో బీజేపీ బలోపేతానికి సంబంధించి కిరణ్ కుమార్ రెడ్డి వద్ద మంచి కార్యాచరణ ఉందని, ఆయన మార్గనిర్దేశంలో పనిచేస్తామని వివరించారు. కాగా, కిరణ్‌కుమార్ రెడ్డితో ఏపీ బీజేపీ నేతలు దాదాపు మూడున్నర గంటల పాటు సమావేశమయ్యారు.

# కల్లాల కాడనే కాటికి పోతున్న రైతులు

చేస్తుంటే, ఒక మంత్రి తాలు కాలబెట్టి నాటకాలా అంటూ అపహాస్యం చేస్తున్నారని షర్మిళ మండిపడ్డారు. మరో మంత్రి 50 లక్షల మెట్రిక్ టన్నులు కొని రికార్డ్ బద్దలు అంటూ జబ్బలు చర్చుకుంటున్నడని షర్మిళ ఎద్దేవా చేసారు.అంతే కాకుండా 1.30 లక్షల టన్నుల ధాన్యం పండితే సగం కొనక పోవడం రికార్డ్ అంటరా.?అని షర్మిళ నిలదీసారు. మంత్రి చెప్పిన ప్రకారం 80 లక్షల టన్నులకు 50 లక్షల టన్నులు కొనడం గొప్ప విషయమా.? అని ప్రశ్నించారు. రెండు నెలల్లో 50 లక్షల టన్నులు కొన్న ప్రభుత్వం, వారం రోజులో రానున్న వర్షాకాలానికి 30 లక్షల టన్నులు కొనగలరా.? అంతా పచ్చి అబద్ధాలు..బూటకపు మాటలు అంటూ షర్మిళ ధ్వజమెత్తారు. ధాన్యం కొనడం చేతకాక, రికార్డులు అని భజన చేయడం ఒక్కటే గులాబీ నేతలకే చెల్లిందని, రికార్డుల సర్కారు కాబట్టే 9 ఏళ్లలో 9 వేల మంది రైతులను బలి తీసుకోవడం గులాబీ పార్టీకి రికార్డ్ కాక ఇంకేమవుతుందన్నారు షర్మిళ. రైతులకు ఇస్తామని చెప్పిన 10 వేలకు దిక్కులేకపోగా, కొన్న ధాన్యానికి రూపాయి ఇచ్చింది లేదన్నారు. అందుకే బీఆర్ఎస్ అంటే “బరాబర్ రైతు సావుకారే పార్టీ” అని ఎద్దేవా చేసారు. ఈ బంది పోట్లకు రైతు ఉసురు కొట్టక పోదని, ఆ తాలులోనే గులాబీ పాలనను రైతులు కాల్చకపోరన్నారు షర్మిళ. ఇప్పటికైనా కొనుగోలు సెంట్లర్ల వద్ద పేరుకు పోయిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనాలని, తడిసిన ధాన్యమా మొలకలు వచ్చినయా అని చూడకుండా చివరి గింజా వరకు వెంటనే ఎత్తాలని, కొన్న ధాన్యానికి ప్రభుత్వం చెప్పినట్టే 12 వేల కోట్లను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని వైయస్సార్ తెలంగాణ పార్టీ మరోసారి డిమాండ్ చేస్తుందన్నారు షర్మిళ.

# ఎంఐఎం ఆ పని చేయగలదా.?

మైనార్టీలకు దళితబంధు ఎందుకు రావటం లేదని నిలదీశారు. బీజేపీ నాయకులు ఇష్టారీతన మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అసద్ వ్యాఖ్యలపై బండి సంజయ్ తాజాగా కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ స్టీరింగ్ ఎంఐఎం చేతుల్లోనే ఉందని మరోసారి కుండబద్దలు కొట్టినట్లు చెప్పారు. కరీంనగర్‌లో టీటీడీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూమి పూజకు హాజరైన ఆయన మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ మినహా ఇతర ప్రాంతాల్లో పోటీ చేసే సత్తా ఎంఐఎంకు లేదని మండిపడ్డారు. దమ్ముంటే తెలంగాణలోని అన్ని నియోజవర్గాల్లో పోటీ చేయాలని సవాల్ విసిరారు. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి ఎంఐఎం కొమ్ముకాస్తుందని ఆరోపించారు. తమ ఆస్తులు పెంచుకోవడానికే ఎంఐఎం చీఫ్ ప్రయత్నిస్తారని.. ముస్లింలను ఓటు బ్యాకుంగా మార్చుకుని వారి జీవితాలను నాశనం చేస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీని పెంచి పోషించాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తున్నాయన్నారు. ఈ మూడు పార్టీల లక్ష్యం బీజేపీని ఓడించటమే తప్ప మరొకటి కాదని సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీతో చేతులు కలపడం ఓవైసీకి అలవాటైన పని అని అన్నారు. “ఓల్డ్ సిటీ న్యూ సిటీగా ఎందుకు మారలేదో అసదుద్దీన్ చెప్పాలి. అక్కడి యువతకు ఎందుకు ఉద్యోగాలు రావడం లేదో వివరించాలి. పాత బస్తీలో ఒక్క కంపెనీ కూడా ఎందుకు రాలేదు. అభివృద్ధి ఎందుకు జరగడం లేదు. అక్కడి యువతకు పాస్ పోర్టులు ఇచ్చే పరిస్థితి ఎందుకు లేదు. అక్కడ అభివృద్ధి ఎందుకు కానరావటం. అసదుద్దీన్ తన ఆస్తులు పెంచుకోవటానికే ప్రయత్నిస్తున్నారు. ముస్లింలను ఓటు బ్యాంకుగా మార్చుకున్నారు. అలాంటి పార్టీని తరిమికొట్టాలి.” అని సంజయ్ ఫైర్ అయ్యారు.

# టీడీపీ ఇంఛార్జ్‌గా ‘కన్నా’

మృతిచెందారు. ఆ తర్వాత సత్తెనపల్లిలో టీడీపీ కార్యక్రమాలను శివప్రసాదరావు కుమారుడు శివరామ్ చూశారు. దీంతో 2024లో సత్తెనపల్లి టికెట్ ఆయనకే అని అందరూ భావించారు. కానీ ఎన్నికలకు 11 నెలల ముందు చంద్రబాబు కన్నాను రంగంలోకి దించారు. దీంతో కోడెల వర్గం డైలామాలో పడిందనే టాక్ వినిపిస్తోంది.

# అవినాష్ తప్పుడు సమాచారం ఇచ్చారు

## – సునీత లాయర్ పిటీషన్

**న్యూఢిల్లీ :** వై.ఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాశ్‌రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేసిన తెలంగాణ హైకోర్టు కొన్ని షరతులను విధించింది. సీబీఐ విచారణకు సహకరించాలని అవినాశ్‌కు హైకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చింది. జూన్ చివరి వరకూ ప్రతి శనివారం ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సీబీఐ ఎదుట హాజరుకావాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని హైకోర్టు అవినాశ్ రెడ్డికి స్పష్టం చేసింది. మరో వైపు వివేకా కూతురు సునీత తరుపు న్యాయవాది మెమో దాఖలు చేశారు. తన తల్లికి ఆరోగ్యం బాగోలేదని అవినాష్ తరుపు న్యాయవాది చెప్పారని.. ఒకవేళ అనారోగ్యం గురించి తప్పైతే చర్యలు తీసుకోవాలని గత విచారణలో అవినాష్ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ రోజు కోర్టులో వివేకా కూతురు సునీత తరుపు న్యాయవాది మెమో దాఖలు చేశారు. అవినాష్ తల్లికి ఎలాంటి సర్జరీ జరగలేదని సునీత న్యాయవాది కోర్టుకు తెలిపారు. కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చినందున అవినాష్ న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలని సునీత తరపు లాయర్ మెమో వేశారు కీలక సాక్షి వాంగ్మూలాన్ని సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు సీబీఐ సమర్పించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బాబాయి, మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఇప్పటికే సీబీఐ సంచలన విషయాన్ని కోర్టు ముందు వెల్లడించింది. తెలంగాణ హైకోర్టులో వాదనల సందర్భంగా.. తమ వద్ద ‘ రహస్య సాక్షి ‘ వాంగ్మూలం ఉందని సీబీఐ తెలిపింది.

# ఏపీలో కర్ణాటక మంత్రి...

**అనంతపురం :** ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్. పశ్చిమగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం చిలకపాడులో శివాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. డీకే శివకుమార్ వెంట ఏపీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతామోహన్‌తోపాటు పలువురు నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా.. కర్నాటక ఎన్నికల సమయంలో హార్డ్ వర్క్ చేయడంతో మంచి ఫలితాలు వచ్చాయన్నారు డీకే శివకుమార్. డే అండ్ నైట్ కష్టపడి ప్రజల కోసం పనిచేస్తామని.. సమస్యలపై దృష్టి పెడతామని చెప్పారు. యువత, మహిళలు, ధరల పెరుగుదలపై ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారన్నారు. ప్రజలకు చెప్పింది చేస్తామని.. అన్ని హామీలు అమలు చేసి మాట నిలబెట్టుకుంటామని తెలిపారు. జనాలను మార్చాలని బీజేపీ ఎన్నో ప్రయత్నాలు చేసిందని.. అంతిమంగా ప్రజలు మాత్రం కాంగ్రెస్‌కే పట్టంగట్టారన్నారు.ఇక.. ఇటీవల షర్మిల తనతో భేటీ అయిన విషయంపై స్పందించారు డీకే శివకుమార్. షర్మిలతో ఎలాంటి రాజకీయ చర్చలు జరగలేదన్నారు. షర్మిల తనకు సోదరిలాంటిదని.. కేవలం అభినందనలు తెలిపేందుకే తనను కలిశారని చెప్పారు. వైఎస్ఆర్, జగన్ కూడా తనకు సుపరిచితులేనన్నారు డీకే శివకుమార్. కార్యక్రమం అనంతరం.. మధురపూడి విమానాశ్రయం చేరుకుని అక్కడినుంచి బెంగళూరు వెళ్లారు. ఏదేమైనా.. డీకే శివకుమార్.. ఏపీ టూర్ మాత్రం రాజకీయంగా ఆసక్తిరేపింది

# మోడీ విజయాలపై ఇంటింటికి ప్రచారం

**తిరుపతి :** దేశంలో తొమ్మిదేళ్ల నరేంద్ర మోదీ పాలన సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే ధ్యేయంగా కొనసాగుతోందని ఏపీ బీజేపీ ప్రదాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. తొమ్మిది ఏళ్ల ప్రదాని మోదీ పరిపాలనా విజయాలపై ఇంటింటికి ప్రచారం చేసే నెల రోజుల కార్యక్రమాన్ని తిరుపతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నరేంద్ర మోదీ పాలనలో దేశం సశ్యశ్యామలమవుతుందన్నారు. ఏపీలో అమలు అవుతున్న పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులకు నిధులు కేంద్రం నుంచే వస్తున్నాయని కానీ ప్రభుత్వం స్టిక్కర్లు వేసుకుని ప్రచారం చేసుకుంటోందన్నారు. ఈ విషయాలన్నీ ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల పాలనలో సాధించిన విజయాలు, ఏపీకి చేసిన మేళ్లపై ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణను బీజేపీ అమలు చేస్తోంది. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేకంగా ప్రచా ర కమిటీ ఈ ప్రచార బాధ్యతను తీసుకుంది. జూన్ 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ప్రధానంగా దేశం సాధించిన పురోగతి, అంత ర్జాతీయ స్థాయిలో దేశానికి వచ్చి న పేరు ప్రతిష్టలు, ఏపీకి వివిధ ప్రాజెక్టుల రూపంలో ఇచ్చి న రూ.లక్షల కోట్ల సా యం వంటి పలు అం శాలను ప్రజల్లోకి తీసు కెళ్లనున్నారు. శక్తి కేం ద్రాల స్థాయిలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడంతో పా టు జిల్లా, రాష్ట్ర స్థాయి లో వివిధ రూపాల్లో ప్ర త్యేక కార్యక్రమాలు చేపడతామని విష్ణువర్ధన్ రెడ్డి ప్రకటించారు. ఇప్పటికే కేంద్ర మంత్రి భగవంత్ ఖూబా ఏపీకి వచ్చారు. పలువురు కేంద్ర నాయకులుకూడా వచ్చే నెల రోజుల్లో రానున్నారు. అభివృద్ధి పైనా వైసిపి పార్టీ చర్చకు రావడానికి భయమని విష్ణువర్ధన్ రెడ్డి విమర్శించారు. ఏపిలో అభివృద్ధి శూన్యం...రాష్ట్ర ఆదాయం పెరగడంలేదు , ప్రజల సోమ్ము , ప్రజలకు పంచి గోప్పలు చెప్పుకుంటున్నారో ప్రశ్నించారు. 4 సంవత్సరాలలో ఎపిలో ఎంతమంది కొత్త వైద్యులు వచ్చారు,ఎన్ని హాస్పటల్స్ కట్టారని ప్రశ్నించారు. ఢిల్లీ ఆర్ధిక శాఖ మంత్రిగా బుగ్గన మారాడు...అప్పు చేయకుండా ఏరోజు జగన్ ప్రభుత్వం లేదన్నారు. ఎపిలో ఉండేది పేరుకే మంత్రులు...ఉన్నారు అంటే ఉన్నారు.. తిట్టడానికి బయటకు వస్తారని విమర్శించారు. దేశంలో ఎక్కడ పెరగని ధరలు ఎపిలో పెరుగుతుంటాయి. ఏపిలో ఎక్సైజ్ శాఖ మాత్రమే బాగానే పనిచేస్తోందని సెటైర్ వేశారు. మద్యం శాఖ మంత్రికి ప్రపంచ స్ధాయిలో అవార్డు ఇవ్వాల్నారు. రిజిస్టేషన్ ఆపేసి మరి కొత్త జీవో తెచ్చి ఆదాయం పెంచుకోవడానికి చార్జీలు పెంచుతున్నారని మండిపడ్డారు. వైసీపీ సర్కారు వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండ గట్టేందుకు జిల్లాల వారీగా బీజేపీ కార్యాచరణ రూపొందించుకుంది. రాష్ట్రానికి కేంద్రం అందిస్తున్న సాయాన్ని, కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేయడంతో పాటు రాష్ట్ర స్థితిగతులను ప్రజలకు వివరించేందుకు బహిరంగసభలు కూడా నిర్వహించనున్నారు. రాష్ట్రానికి కేంద్రం అందిస్తున్న సాయాన్ని, కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలియజేయడంతో పాటు రాష్ట్ర స్థితిగతులను ప్రజలకు వివరిస్తామని విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఓ వైపు ప్రభుత్వ వైఫల్యాల ను ఎండగడుతూనే..రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాని మోడీ పాత్రను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. ఇప్పటికే ప్రభుత్వ వైఫ ల్యాలు, ప్రజా ప్రతినిధుల అవినీతిపై చార్జిషీటు కార్యక్రమాన్ని పూర్తి చేశారు. పలు జిల్లాల్లో ప్రజలను భాగస్వాములను చేసి అభి యోగపత్రాల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఏపీ ప్రభుత్వం ఇస్తున్న పథకాల్లో ఉన్న కేంద్ర నిధులు.. వాటిని కేంద్రం దారి మళ్లిస్తున్న వైనం గురించి ప్రజలకు వివరించాలని నిర్ణయించారు.

# ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రారంభించిన:వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు



**కాప్రా (ప్రశ్ననూస్)** ప్రవేట్ హాస్పిటల్స్ కేవలం బిజినెస్ పరంగా కాకుండా ఎదప్రజలకు అందుబాటులో ఉండేలా సేవలందించాలని. అప్పుడే వైద్య వృత్తి పట్ల నమ్మకం పెరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. బుధవారం కుషాయిగూడ లో డాక్టర్ అన్వేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్ సీడ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు బండారి లక్ష్మారెడ్డి, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా డిఎం అండ్ హెచ్ వో పుట్ల శ్రీనివాస్, డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్స్ కేవలం బిజినెస్ పరంగా కాకుండా పేద ప్రజలకు అందుబాటులో ఉండేలా సేవలందించాలని.. అప్పుడే వైద్య వృత్తి పట్ల నమ్మకం పెరుగుతుందని అన్నారు. కుషాయిగూడ పరిధిలో అత్యాధునిక సాంకేతిక పరికరాలతో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు.

ధనార్జనకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రజా సేవ చేయాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు మంత్రి హరీష్ రావు. ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని నిర్వాహకులను కోరారు. డాక్టర్లు ప్రజలకు చేసే వైద్యాన్ని సేవ గా బావించాలన్నరు. రానున్న రోజుల్లో సన్ సీడ్ ఆసుపత్రి యాజమాన్యం దినదిన అభివృద్ధి చెంది ప్రజల మన్నలను పొందాలన్నారు.హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ అన్వేష్ మాట్లాడుతూ.. పేదలకు నాణ్యమైన వైద్యం తో పాటు అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూసుకుంటామని హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కె అన్వేష్ తెలిపారు. అత్యాధునిక సౌకర్యాలతో 60 పడకల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య శ్రీ కార్డు దారులకు, రిటైర్డ్ ఉద్యోగులకు 30 శాతం రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు మొదటి మూడు నెలలు డయాగ్నసిస్, కన్సల్టెన్సీ, ఫార్మసీ సేవలలో రాయితీ కల్పిస్తున్నామన్నారు. లప్రోస్కోపి, ఎండోస్కోపీ, న్యూరో సర్జరీ, కార్డియాలజీ, ఆప్తమాలజీ మొదలగు సేవలు అందుబాటులో ఉన్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయి జన శేఖర్, బన్నాల గీత ప్రవీణ్, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, బన్నాల ప్రవీణ్, సాయి జన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంక్ నిర్మాణం పూర్తి చేయాలి

**మదనపల్లె** సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని జనసేన పార్టీ రాయలసీమ సమన్వయ కమిటీ సభ్యులు గంగారపు రామదాసు చౌదరి డిమాండ్ చేశారు. నేడు మదనపల్లె పట్టణ సమీపంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం రాయల్, రాష్ట్ర చేనేత విభాగ నాయకులు అడపా సురేంద్ర, ఐటీ విభాగ నాయకులు జగదీష్, మదనపల్లి రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు, జనార్ధన్,వేణు, నాగ, శేఖర, మోహన, రెడ్డెమ్మ,సనా ఉల్లా, నగేష్, మాధవ్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామదాసు చౌదరి మాట్లాడుతూ మదనపల్లె సమీపంలోని చెరువులకు రావాల్సిన నీటిని పెద్దిరెడ్డి కుటుంబం పుంగనూరుకు తరలించుకు పోతున్నారని ఆరోపించారు. పది శాతం పనులు మాత్రమే మిగిలి ఉందని, వాటిని వెంటనే పూర్తి చేసి మదనపల్లె ప్రజల దాహార్తిని తీర్చాలని డిమాండ్ చేశారు.

# టీడీపీని నమ్మి మోసపోవద్దు

**గూడూరు** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గూడూరు పట్టణంలోని శాంతినగర్ వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే వరప్రసాద్ మరియు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని ప్రతిపక్ష నేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని అబద్ధాలు చెప్పే ప్రతిపక్ష టిడిపి పార్టీని నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మిడి శ్రీనివాసులు ,బత్తిని విజయకుమార్ ,నరసయ్య, మురళి,తాళ్లూరు శ్రీనివాసులు, అజీజ్, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**కాకినాడ** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎ.పి. స్టేట్ చీఫ్ స్పెషల్ సెక్రటరీ జిల్లా స్పెషల్ ఆఫీసర్ గోపాల కృష్ణ ద్వివేది తెలిపారు. కా కినాడ రూరల్ మండలం నేమాంగ్రామం లోగల జగనన్న కాలనీలో స్టేట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేది పర్యటించారు.ఈ సందర్భంగా నేమాం జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించిన వాటర్ గోపాలకృష్ణ ద్వివేది ప్రారంబించారు. అదే విదంగా జగనన్న కాలనీ ట్యాంక్ను నిర్మాణంలో ఉన్న ఇళ్ళను పూర్తి అయిన ఇళ్ళను పరిశీలించారు. ఈసందర్భం గా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలలో మౌళిక సదుపాయల కల్పనక్కు ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు ఖర్చుచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా, కాకినాడరూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, జెడ్.పి.టి. సి. నురుకర్తి రామకృష్ణ, సర్పంచ్ రామదేవు సూర్యప్రకాష్, వైసిపి నాయకులు గోపిశెట్టి బాబ్జీ, మండల జె.ఇ. వాసు, డి.ఎల్.డి.ఒ. పాఠంశెట్టి నారాయణ మూర్తి, తహశీల్దార్ మురార్జీ, ఆర్.డబ్ల్యూ.ఎస్. అధికారులు, పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిధులు తగ్గించారు

**కాకినాడ** కేంద్ర బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి నిధులు భారీగా తగ్గించడం వలన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి కాలక్రమంలో దాన్ని రద్దు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు విమర్శించారు. తొమ్మిదేళ్ల బిజెపి మోడీ పాలనలో కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో ఉపాధి హామీ పనులకు కోత పెడుతూ రావడమే దీనికి నిదర్శనమని తెలిపారు. ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు, ఈ చట్టాన్ని మరింత మెరుగుపరుచుకోవడానికి ఎపి వ్యవసాయ కార్మిక సంఘం కాకినాడ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేటు ధర్నా చౌక్ వద్ద ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరావు అధ్యక్షతన ధర్నా జరిగింది. ఈ ధర్నాలో దడాల సుబ్బారావు మాట్లాడుతూ ఉపాధి చట్టం ప్రకారం కార్మికులకు వంద రోజులు పని కల్పించడానికి రూ.2 లక్షలు లక్షల కోట్లు అవసరమవుతాయని తెలిపారు. బిజెపి ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో రూ.30 వేల కోట్లు కోత విధించిందన్నారు. ఈ ఏడాది కేవలం రూ.60 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని తెలిపారు. ఈ కేటాయింపులతో కేవలం సంవత్సరంలో 16 రోజులు పని కల్పించడానికి మాత్రమే సరిపోతాయన్నారు.ఈ రకంగా ఉపాధి హామీ పనులకు నిధులు తగ్గించి కార్మికులే పనికి రావడం లేదని చెబుతూ ఉపాధి చట్టాన్ని రద్దు చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తోందన్నారు. దీనిలో భాగంగానే పనిచేయకుండానే కార్మికులు డబ్బులు తీసుకుంటున్నారని, సోమరిపోతులు అవుతున్నారని పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేస్తోందని తెలిపారు. ఈ వాదనలన్నీ వ్యవసాయ కార్మికులను అవమానించడానికేనని అన్నారు. వాస్తవంగా ఉపాధి హామీ పనులు దేశానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు.దేశంలో పెట్టుబడిదారులకు ప్రభుత్వం రూ.16 లక్షల కోట్ల మేర రుణాలు మాఫీ చేసిందని, ఈ నిధులను ఉపాధి చట్టానికి కేటాయిస్తే దేశంలో ప్రతి వ్యవసాయ కార్మికునికి 15 ఏళ్లపాటు వంద రోజులు పని కల్పించేందుకు సరిపోతాయని తెలిపారు. ఓట్ల కోసం వచ్చే పార్టీ నాయకులను ఈ చట్టం ద్వారా గ్రామాల్లో వంద రోజులు పని కల్పించాలని డిమాండ్ చేయాలని సుబ్బారావు కోరారు.

# వైకాపాకు ముచ్చెమటలు పట్టిస్తున్న టీడీపీ మేనిఫెస్టో

**- యనమల రామకృష్ణుడు**

**విజయవాడ** టీడీపీ మినీ మేనిఫెస్టో.. జగన్ దుష్పాలన అంతానికి తొలిమెట్టని టీడీపీ నేత యనమల రామకృష్ణుడు అన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం టీడీపీ అజెండా.. దోపిడీ కోసం అప్పులు జగన్ అజెండా. జగన్ రెడ్డి దుష్పాలనకు ముగింపు పలకబోతోంది. సంక్షేమం ప్రారంభమైందే నందమూరి తారకరామారావుతో' చంద్రబాబు సంక్షేమాన్ని మరింత పెంచి అభివృద్ధిని జత చేశారని అన్నారు.గతంలో ద్వాక్రాతో మహిళాభివృద్ధి. ఇప్పుడు మహాశక్తితో మహిళా అభ్యున్నతి.

స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికీ ఏటా రూ.15వేలు . ఏటా మూడు సిలిండర్లిచ్చి జగన్ రెడ్డి గ్యాస్ బాదుడు నుండి విముక్తి కలిగిస్తాం. యువగళంతో నెలకు రూ.3వేల చొప్పున భృతి, 20 లక్షల ఉద్యోగాలు నాటి 2020కి నిదర్శనం. హైదరాబాద్ నగర భ్యాతి విజన్ 2047తో సంపద సృష్టించి పేదల్ని ధనికులుగా చేస్తాం. రక్షణ చట్టంతో బీసీల అభ్యున్నతికి కాపాడుకుంటాం. సబ్ ప్లాన్ ఖర్చు, సంక్షేమ పథకాల్లో న్యాయం జరిగేలా చట్టం తెస్తాం. మేనిఫెస్టో చూసి జగన్ రెడ్డి ముఠాకు ముచ్చెమటలు పడుతున్నాయి. జగన్ రెడ్డి దుష్పాలనను భూస్థాపితం చేసేలా మేనిఫెస్టో వుందని అన్నారు.

# అవినాష్ వైపు న్యాయం ఉంది

**విజయవాడ :** వైఎస్ అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు అయ్యిందని.. న్యాయం, ధర్మం తేలిందని వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బెయిల్, ముందస్తు బెయిల్ అనేది సాధారణంగా జరిగేదే అని.. కానీ ఇవాళ వచ్చిన జడ్జిమెంట్ ప్రత్యేకమని అన్నారు. వైఎస్ వివేకా హత్య విషయంలో ఓ సెక్షనాఫ్ మీడియాలో రకరకాల వార్తలు వేసి, టీడీపీని ప్రొటెక్ట్ చేసే ప్రయత్నం చేశాయని ఆరోపించారు. ఓ సెక్షనాఫ్ మీడియా తన పరిధి దాటి వ్యవహరించిందని తీర్పులో చెప్పారని వెల్లడించారు. వైఎస్ వివేకాకు ఉన్న బలహీనతల వల్ల బయటకు చెప్పుకోలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. అలాంటి పరిస్థితిని అడ్వాంటేజీగా తీసుకుని, వైఎస్ వివేకా హత్య విషయంలో ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారని చెప్పారు.వైసీపీని జగన్ చెమటోడ్చి నిర్మించుకున్నారు.. వైఎస్సార్ లెగసీ నాది, జగన్‌ది కాదని వైఎస్ వివేకా పోటీ పడ్డారని.. కానీ చివరికి వైఎస్సార్ లెగసీ జగన్‌దేనని ప్రజలు తేల్చి చెప్పారని సజ్జల వివరించారు.

ఆ తర్వాత వైసీపీలోకి వివేకా వస్తే.. జగన్ సాదరంగా ఆహ్వానించారని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వివేకా నిలబడితే టీడీపీ ఓడించిందన్నారు. ఎంపీ అవినాష్ గెలుపు కోసం వివేకా కూడా ప్రచారం చేశారని, ఆ విషయం సునీతమ్మ కూడా చెప్పారని తెలిపారు. వ్యవస్థలను మేనేజ్ చేయడం వల్ల.. వివేకా కేసును ఇక్కడిదాకా తీసుకొచ్చారన్నారు. వైఎస్ వివేకా రాసిన లెటర్‌ని ఎందుకు దాచారని ప్రశ్నించారు. ఏ లైన్‌లో పోవాలని చెప్పారో.. ఆ లైన్‌లో సీబీఐ వెళ్లిందని వెల్లడించారు. ఇవాల్టి తీర్పుతో 'వాటీజ్ వాట్' అనేది తేలిపోయిందని.. న్యాయం, ధర్మం తేలిందని ఉద్ఘాటించారు. వైసీపీని టార్గెట్ చేసుకుంటూ.. ఈ తరహా ప్రచారం వెనుక టీడీపీ ఎందుకుందో విచారణలో తేలిందని చెప్పారు.

ఢిల్లీ పెద్దల కోర్టులను ప్రభావితం చేస్తున్నారని టీడీపీ ఉద్దేశమా..? జడ్జీలను కూడా కామెంట్ చేస్తారా..? అని నిలదీశారు.2024 ఎన్నికలయ్యాక వైఎస్ వివేకా కేసు గురించి, సునీతమ్మ గురించి పట్టించుకోరని సజ్జల చెప్పుకొచ్చారు. సునీతమ్మ కుటుంబానికి ఏవో పొలిటికల్ యాంబిషన్స్ ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. వైఎస్ వివేకా అల్లుడు రాజశేఖర్ రెడ్డికి బీటెక్ రవితో పరిచయాలు ఉన్నాయని.. వైఎస్ వివేకాను ఓడించిన, సునీతమ్మ వాళ్ల వైపే ఉన్నారని పేర్కొన్నారు. నాలుగేళ్లుగా ఏం ఘోరాలు, నేరాలు జరిగాయని చంద్రబాబు. పేదలకు మంచి చేయడం నేరమా..? అని నిలదీశారు. ఏపీలో నేరాలు తగ్గాయన్నారు. జగన్ చేసే మంచి పనులన్నీ టీడీపీ దృష్టిలో నేరాలు, ఘోరాలేనని విమర్శించారు.

# టీడీపీ మేనిఫెస్టోలో మహిళలకు పెద్ద పీట

**అనకాపల్లి** తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు కార్యాలయంలో జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగజదీశ్వరరావు మాట్లాడుతూ మొన్న జరిగిన మహానాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేశారని మహాశక్తి పథకం ద్వారా 18 సంవత్సరాలు వచ్చిన ఆడబిడ్డకు 59 సంవత్సరాల వరకు నెలకు సిలిండర్లు ప్రకటించారని,బస్సులో ప్రయాణం చేసే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేశారని అన్నారు. తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయంలో మహిళలకు రక్షణ, గౌరవం చట్టసభల్లో సీట్లు, కేటాయించి మహిళలను ముందుకు నడిపారని మొదటి విడత ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మంజు అన్నారు. జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి సుకలా రమణమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చంద్రబాబు నాయుడు దీపం పథకం ప్రవేశపెట్టి డ్వాక్రా సంఘాలులో ప్రతి మహిళ కుటుంబానికి గ్యాస్ కనెక్షన్ ఇచ్చారని, మరలా ఇప్పుడు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని ప్రకటించి మహిళలను ఆదుకుంటున్నారని రమణమ్మ అన్నారు. ఈ సమావేశంలో కోటా నీలవేణి చోడవరం నియోజవర్గం తెలుగు మహిళ ఇన్చార్జ్ రేబాక మాలతి జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి రేబాక మాలతి రాంబిల్లి మండలం మహిళా అధ్యక్షురాలు, కొణతాల రత్నకుమారి రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు కాయల ప్రసన్న లక్ష్మి జిల్లా తెలుగు మహిళా ఉపాధ్యక్షులు బిశెట్టి హేమ జిల్లా తెలుగు మహిళా కార్యనిర్వహణ కార్యదర్శి శంకర్ల పద్మలత విశాఖ అర్బన్ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు,వేదుల సూర్య ప్రభ జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్న సమావేశం అనంతరం చంద్రబాబు నాయుడు గారు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ.. సైకిల్ రావాలి, సైకో పోవాలి అనే నినాదాలు చేసారు.

# వైకాపా కార్యాలయాన్ని తొలగించాలి

**అనకాపల్లి** అనకాపల్లి జిల్లా వైకాపా పార్టీ అక్రమంగా నిర్మిస్తున్న కార్యాలయాన్ని తక్షణం తొలగించకపోతే నిరాహార దీక్షకు దిగుతామని మాజీ టిడిపి ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనారాయణ హెచ్చరించారు. అనకాపల్లి జీవీఎంసీ 84వ వార్డు కేఎన్ఆర్ పేట లో నిర్మిస్తున్న అక్రమ పార్టీ కార్యాలయం తక్షణం తొలగించాలని డిమాండ్ చేస్తూ జీవీఎంసీ జోనల్ కార్యాలయం ఎదుట టిడిపి పార్టీ శ్రేణులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గోవింద్ సత్యనారాయణ మాట్లాడుతూ తమ ప్రభుత్వం లో కాపు సంక్షేమ సంఘం కోసం కేటాయించిన భూమిని మంత్రి గుడివాడ అమర్నాథ్ తమ పార్టీ కార్యాలయం నిర్మిస్తున్నారు. కాపుల ఓట్ బ్యాంకుతో గెలిచిన అమర్నాథ్ వారికే అన్యాయం చేస్తున్నారు విమర్శించారు. ప్రస్తుతం నిర్మిస్తున్న నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేవని జీవీఎంసీ అధికారులు ఆర్టిఐ దరఖాస్తు సమాధానమిచ్చారని అక్రమ కట్టడాలని నిర్ధారించిన తర్వాత ఎందుకు తొలగించాలని ప్రశ్నించారు. జీవీఎంసీ అధికారులు వైసిపి పార్టీ కార్యకర్తల మారారని విమర్శించారు. తక్షణం అక్రమ కట్టడాన్ని తొలగించిన పక్షంలో వారం రోజుల్లో ధర్నాకు దిగుతామని అన్నారు.

# హైదరాబాద్‌లో కారు బీభత్సం..

**హైదరాబాద్ :** హైదరాబాద్ లో వరుస ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.. వాహనాలను వేగంగా నడపవద్దని అధికారులు చెప్తున్నా జనాలు లెక్కచెయ్యడం లేదు.. ఇప్పుడు మరో ఘటన వెలుగు చూసింది..తాజాగా ఓ కారు బీభత్సాన్ని సృష్టించింది.. మితిమీరిన వేగంతో ఒక్కసారిగా కారు దూసుకొచ్చింది. పాతబస్తీ రెయిన్ బజార్‌లో మైనర్ల ర్యాష్ డ్రైవింగ్ కారణంగా ప్రమాదం జరిగింది. అతివేగంతో వాహనదారుడిపైకి కారు దూసుకెళ్లింది..ఈ ప్రమాదంలో కారులోని ముగ్గురు మైనర్లకు కూడా గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.. క్షత గాత్రులను ఉస్మానియాకు తరలించారు.. ఈ ఘటన పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు మైనర్ ర్యాష్ డ్రైవింగ్ కారణంగా ప్రమాదం జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.మైనర్లు డ్రైవింగ్ చేస్తూ చాలా చోట్ల ప్రమాదాలకు కారణమవుతున్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై పోలీసులు చర్యలు చేపట్టినా వాటిని కొందరు ఏమాత్రం లెక్కచేయడం లేదు. నిబంధనలు పాటించకపోవడం వల్లే మైనర్లు ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అంటున్నారు.. ఈ ప్రమాదంలో కొందరు గాయపడినట్లు సమాచారం..

# చైనాపై సర్జికల్ స్ట్రైక్ చేస్తారా...

**హైదరాబాద్ :** హైదరాబాద్ పాతబస్తీలో సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహిస్తామని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ గతంలో చేసిన వ్యాఖ్యలపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ ఫైర్ అయ్యారు. దమ్ముంటే చైనాపై సర్జికల్ స్ట్రైక్స్ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి సవాల్ విసిరారు. 2020లో జరిగిన బహిరంగ సభలో బండి సంజయ్ మాట్లాడుతూ, రోహింగ్యా, పాకిస్తానీ, ఆఫ్ఘనిస్తాన్ ఓటర్ల సహాయంతో హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలవాలని పాలక భారత రాష్ట్ర సమితి (ఃఖీూ), ఎంఐఎం చీఫ్ ఒవైసీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, రోహింగ్యా ఓటర్లు లేకుండా జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహించాలని బండి సంజయ్ సవాల్ విసిరారు. ఎన్నికల్లో గెలిస్తే ఓల్డ్ సిటీలో సర్జికట్ స్ట్రైక్ చేస్తాం అని అన్నారు.మంగళవారం సంగారెడ్డిలో జరిగిన బహిరంగ సభలో ఏఐఎంఐఎం అధినేత ఆ వ్యాఖ్యను ప్రస్తావిస్తూ.. పాతబస్తీలో సర్జికల్ స్ట్రైక్ చేస్తామని అంటున్నారు.. దమ్ము ఉంటే చైనాపై సర్జికల్ స్ట్రైక్ చేయండని సవాల్ విసిరారు. ఓవైసీ, కేసీఆర్ మధ్య ఒప్పందం కుదిరిందని అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఓవైసీ మండిపడ్డారు. కార్ స్టీరింగ్ నాచేతిలో ఉంటే అమిత్ షాకు నొప్పేంటని ప్రశ్నించారు. ఏప్రిల్ 23న, కర్ణాటకలోని చేవెళ్లలో బీజేపీ 'సంకల్ప్ సభ'లో ప్రసంగిస్తూ.. కేసీఆర్, ఎంఐఎం పార్టీల మధ్య ఒప్పందం ఉందని ఆరోపించారు. కార్ స్టీరింగ్ ఓవైసీ చేతుల్లో ఉందని, మజ్లిక్ కు మేం భయపడం, మజ్లిస్ కు బీఆర్ఎస్ భయపడుతుందేమో కానీ..బీజేపీ కాదని, ప్రభుత్వం ప్రజల కోసం పనిచేయాలని కానీ.. ఓవైసీ కోసం కాదని అమిత్ షా అన్నారు.

# మీడియా నుంచి తప్పించుకున్న మీనాక్షి

**న్యూఢిల్లీ :** భారత రెజ్లర్ల సమాఖ్య అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ పై మహిళా రెజ్లర్లు లైంగిక ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణల నేపథ్యంలో ఆయనను అరెస్ట్ చేయాలని, పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇప్పటికే బ్రిజ్ శరణ్ పై రెండు ఎఫ్ఐఆర్లు నమోదు చేశారు ఢిల్లీ పోలీసులు. అయితే ఈ వివాదంపై కేంద్ర మంత్రి మీనాక్షి లేఖిని మీడి?యా ప్రశ్నించింది. అయితే ఆమె సమాధానం చెప్పకుండా పరిగెత్తుతున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.కేంద్రమంత్రి తన కారువైపు వెళ్తూ ఈ సమస్యపై చట్టపరమైన ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. అయితే ఈ కేంద్రమంత్రిపై, బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్, ఆప్ పార్టీలు విరుచుకపడ్డాయి. ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) సిగ్గులేని మంత్రి అని వ్యాఖ్యానించింది. రెజ్లర్లకు సంబంధించిన ప్రశ్న విని సిగ్గులేని మంత్రి మీనాక్షి లేఖీ పారిపోయారని తన ట్విట్టర్ హ్యాండిల్ లో ఆప్ విమర్శించింది. ఆమె పరుగెత్తుతున్న వీడియోను కాంగ్రెస్ ట్విట్టర్ లో పోస్ట్ చేసింది. రెజ్లర్లు తమ పతకాలను గంగా నదిలో కలిపేందుకు హరిద్వార్ వెళ్లారు. అయితే రైతు సంఘాల నేతలు వారించడంతో వెనక్కి తగ్గారు. వారి డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వానికి 5 రోజులు అల్టిమేటం ఇచ్చారు. మరోవైపు దీనిపై ఆరోపణలు ఎదుర్కొంటున్న డబ్ల్యూఎఫ్ఐ చీఫ్ బ్రిజ్ భూషన్ శరణ్ సింగ్ స్పందించారు. వీరు గంగాలో పతకాలు పడేస్తామని వెళ్లి రాకేష్ టికాయత్ కు ఇచ్చారని ఎద్దేవా చేశారు. తనపై విచారణ జరుగుతోందని ఆయన అన్నారు. దోషిగా తేలితే ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని సింగ్ వెల్లడించారు.

# కూతురిని పొడిచి చంపిన తండ్రి

**గాంధీనగర్ :** గుజరాత్‌లోని సూరత్‌లో దారుణం జరిగింది. కనిపెంచిన కన్నతండ్రే కన్నకూతురి పాలిట కాలయముడయ్యాడు. కూతురిని 25 సార్లు కత్తితో పొడిచి కిరాతకంగా హత్యచేశాడు. ఇంట్లో తగాదాల కారణంగా తన కుమార్తెను కత్తితో 25 సార్లు పొడిచి చంపి, అతని భార్యను గాయపరిచినందుకు సూరత్‌కు చెందిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మే 18వ తేదీ రాత్రి సూరత్‌లోని కడోదర ప్రాంతంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.రామానుజ అనే దుండగుడు తన కుటుంబంతో కలిసి సూరత్‌లోని సత్య నగర్ సొసైటీలో అద్దెకు ఉంటున్నాడు. విచారణ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, తమ కుమార్తె టెర్రస్‌పై పడుకున్న విషయంపై భార్యతో జరిగిన చిన్నపాటి వాదనలో నిందితుడు సహనం కోల్పోయాడు. పరిస్థితి తీవ్రమై హింసకు దారితీసింది. సుమారు రాత్రి 11.20 గంటలకు, రామానుజు మొదట తన పిల్లల ముందే తన భార్యపై కత్తితో దాడి చేశాడు. అక్కడే ఉన్న పిల్లలు అడ్డుకోబోయారు. ఆగ్రహంతో ఊగిపోయిన రామానుజ.. కూతురిపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. కూతురిని 25 సార్లు కత్తితో పొడిచాడు. దీంతో ఆ బాలిక అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది.తన కుమార్తెపై ఘోరమైన దాడి జరిగిన తర్వాత కూడా, రామానుజు తన భార్యకు హాని చేయాలని నిశ్చయించుకుని డాబాపైకి ఎక్కాడు. తమ తల్లిని రక్షించడానికి సాహసోపేతమైన ప్రయత్నంలో, పిల్లలు జోక్యం చేసుకోగా.. రామానుజ దాడికి కూతురు బలి అయింది. దీంతో సూరత్ పోలీసులు అప్రమత్తమయ్యారు. అధికారులు వేగంగా రామానుజను పట్టుకున్నారు. హత్యాయుధాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్టు చేశామని, అతనిపై హత్య, హత్యాయత్నం సహా ఐపీసీలోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ ఆర్‌కే పటేల్ తెలిపారు.విచారణ కొనసాగుతుండగా, అధికారులు బాధితురాలు, ఫిర్యాదుదారు రేఖ నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. గాయపడిన వారు మరోవైపు చికిత్స పొందుతున్నారు.

# విశాఖ పోర్టు వద్ద ఉద్రిక్తత

**విశాఖపట్నం** విశాఖ పోర్టు వద్ద తీవ్ర ఉద్రక్తత పరిస్థితి నెలకుంది. కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు రోడ్డెక్కారు. పోర్టును కార్మికులు ముట్టడించారు. పెదగం ట్యాడ జంక్షన్ నుంచి పోర్టు గేటు వరకు ర్యాలీగా వచ్చిన కార్మికులు ఆ తరువాత పోర్టను దిగ్భంధించారు. దీంతో ట్రాఫిక్కు అంతరాయం ఏర్ప డింది. విషయం తెలుసుకున్న పోలీ సులు భారీగా మోహరించారు. కనీస వేతనాలు చెల్లించాలని, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకో వాలని కార్మికులు నినాదాలు చేశారు. కార్మికుల పోరాటానికి అఖిల పక్షాల పార్టీల నేతలు మద్దతు ప్రకటించారు. వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# నెలకుర్రు గొల్లపాలెంలో దేవతా విగ్రహాల ప్రతిష్టాపన

**మచిలీపట్నం** ఘనంగా నెలకుర్రు గొల్లపాలెం గ్రామంలో శ్రీ భగవాన్ శ్రీకృష్ణ, సరస్వతీమాత దేవాలయాల శిలావిగ్రహ, ధ్వజస్తంభములను త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి బుధవారం నాడు ప్రతిష్టాపన చేసారు. పవిత్రమైన జేష్ట శుక్ల ఏకాదశి రోజున, మీ అందరి కోరికకు ప్రార్ధనకు కరిగి యాదవ కులానికి కీర్తిని తెచ్చిన శ్రీకృష్ణుడు వంటరిగా నెలకుర్రు గ్రామానికి రాలేదని తనతో పాటు సరస్వతీ దేవీ సకల విద్యాస్వరూపిణి చదువుల తల్లిని వెంట తెచ్చుకున్నారని కనుక ఇకపై కృష్ణ బాసర నెలకుర్రు గొల్లపాలెం నిరక్ష్యరాస్యులు ఉండరాదని త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి అభిలషించారు. స్వామిజీ కృష్ణాజిల్లా మచిలీపట్నం మండలం, పెదయాదర సమీపంలోని ఎన్. గొల్లపాలెం గ్రామంలో శ్రీ భగవాన్ శ్రీకృష్ణ, సరస్వతీమాత దేవాలయాల శిలావిగ్రహ, ధ్వజస్తంభముల ప్రతిష్టాపన మహోత్సవంకు హాజరై తన దివ్య హస్తములతో నిర్వహించారు.

# నిలిచిన కొత్త వాహనాల రిజిస్ట్రేషన్

**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ నిలిచిపోయింది. ఉదయం నుంచి ఆర్టీఏ కార్యాలయాల్లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. రవాణా శాఖ సర్వర్ డౌన్ కావడం వల్ల కార్యకలాపాలు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. ఆర్టీఏ వెబ్సైట్లో వివరాలు కనిపించడం లేదు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా కొత్త వాహనాల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. రిజిస్ట్రేషన్ల కోసం వాహనదారులు పడిగాపులు కాస్తున్నారు.స్లాట్ బుక్ చేసి వాహనాల రిజస్ట్రేషన్ కోసం వాహనదారులు పడిగాపులు కాస్తున్నారు. సర్వర్లో సాంకేతిక సమస్య తలెత్తిందని అధికారులు తెలిపారు. త్వరలోనే పునరుద్ధరించనున్నట్లు పేర్కొన్నారు. దీంతో టెక్నికల్ టీమ్ సర్వర్లో ఏర్పడిన ఇబ్బందిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తోంది. అటు ఏపీలోనూ సర్వర్ డౌన్తో రెండు రోజుల నుంచి భూములు రిజిస్ట్రేషన్ నిలిచిపోయిన సంగతి తెలసిందే

# అక్టోబర్‌లో ఏపి అసెంబ్లీ రద్దు ?

**- టీడీపీ ముందస్తు మేనిఫెస్టో సంకేతం అదే**

**అమరావతి** ఈ ఏడాది అయిదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఏడాది చివరి నాటికి తెలంగాణ సహా ఛత్తీస్గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మిజోరంలల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడానికి ఈసీ కసరత్తు మొదలు పెట్టనుంది. ఇప్పటికే త్రిపుర, నాగాలాండ్, మణిపూర్, కర్ణాటకల్లో వేర్వేరు విడతల్లో ఈ ప్రక్రియ ముగిసింది. ఆయా రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయి. అదే సమయంలో ఏపీలోనూ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశాల లేకపోలేదనే ప్రచారం ఊపందుకుంటోంది. రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి ముందస్తు ఎన్నికల అంశంపై తెరమీదికి వచ్చింది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మధ్యంతర ఎన్నికలకు వెళ్లొచ్చనే అంచనాలు ఉన్నాయి. ఈ ఏడాది అక్టోబర్ నాటికి అసెంబ్లీని రద్దు చేయాలనే యోచనలో వైఎస్ జగన్ ఉన్నారని తెలుస్తోంది.

నిజానికి షెడ్యూల్ ప్రకారం చూసుకుంటే వచ్చే ఏడాది సార్వత్రికంతో పాటే ఏపీ అసెంబ్లీకీ ఎన్నికలను నిర్వహించాల్సి ఉంది. దీనికి భిన్నంగా రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు రావొచ్చని చెబుతున్నారు. ఆరు నెలలుగా ముందుగానే వైఎస్ జగన్ అసెంబ్లీని రద్దు చేసి ముందస్తు ఎన్నికలకు వెళ్తారని అంటున్నారు. తెలుగుదేశం పార్టీ దూకుడుకు కళ్లెం వేయడంలో భాగంగా మధ్యంతరం వైపునకే మొగ్గు చూపుతారని అంచనా వేస్తోన్నారు. దీనికి సంబంధించిన ఓ ప్రత్యేక కథనాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్కు చెందిన మీడియా సంస్థ ప్రచురించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తెలుగుదేశం పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు ముందుగానే ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించడానికి కారణం కూడా అదేనని చెబుతున్నారు. మహానాడు వేదికగా చంద్రబాబు మేనిఫెస్టోను ప్రకటించడానికి కారణం అదేనని సమాచారం. షెడ్యూల్ ప్రకారం జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా 10 నెలల వరకు గడువు ఉన్నప్పటికీ ఎందుకైనా మంచిదనే ఉద్దేశంతోనే చంద్రబాబు హడావుడిగా మేనిఫెస్టోను ప్రకటించారనే అభిప్రాయాలు ఉన్నాయి. ఇటీవలే వైఎస్ జగన్ చేపట్టిన ఢిల్లీ పర్యటనలో కూడా ఈ విషయాన్ని ఆయన బీజేపీ అగ్ర నాయకత్వంతో చర్చించారని అంటున్నారు. ప్రస్తుతం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలను కొనసాగిస్తోన్నారు. ఫలితంగా గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పెండింగ్ లో ఉన్న రెవెన్యూ లోటు మొత్తం 10,000 కోట్ల రూపాయలను కేంద్రం విడుదల చేసిందని, ఆర్థిక సంక్షోభంలో ఉన్న ఏపీని బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ఈ రకంగా ఆదుకుందనే వాదనలూవినిపిస్తున్నాయి.

# కంపోస్ట్ యార్డులో చెత్త వ్యర్థాల పునరుద్ధరణ యంత్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కొడాలి నాని

- నేటితో డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం
- అత్యాధునిక యంత్రాల ద్వారా, చెత్త నుండి బహుముఖ ప్రయోజనాలు...
- రాష్ట్రవ్యాప్తంగా వ్యర్థాల పునరుద్ధరణ యంత్రాలతో పర్యావరణానికి ఎంతో మేలు....

**గుడివాడ** వైసిపి ప్రభుత్వం మరియు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ కృషితో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రల్లో క్లస్టర్లు మరియు డంపింగ్ యార్డుల్లో ఏర్పాటు చేస్తున్న చెత్త వ్యర్థాల పునరుద్ధరణ యంత్రాల వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరగడమే కాకుండా, ప్రతి నగరంలో చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులు నాలుగు కోట్లతో పురపాలక సంఘ డంపింగ్ యార్డులో ఏర్పాటుచేసిన చెత్త వ్యర్థాల పునరుద్ధరణ యంత్రానికో పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే కొడాలి నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా అత్యాధునిక యంత్ర పనితనాన్ని అధికారులు కొడాలి నానికు వివరించారు. పూర్తిస్థాయి సాంకేతిక పరిజ్ఞానంతో గుడివాడలో ఏర్పాటుచేసిన వ్యర్థాల పునరుద్ధరణ యంత్రాల ద్వారా గుడివాడలో 20 ఏళ్ల డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. రెండు స్టేజీల ద్వారా చెత్త నుండి మూడు వేరువేరు మార్గాల ద్వారా ప్లాస్టిక్, ఐరన్ రాళు ,, మట్టి ఇతర వ్యర్థాలు వేరువేరుగా బయటకు రావడంతో ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు. యంత్రాల నుంచి సేకరించిన వ్యర్థాలను జిందాల్, తదితర పరిశ్రమలకు తరలిస్తామన్నారు.ఏడు నెలల వ్యవధిలో డంపింగ్ యార్డ్ లో పేరుకుపోయిన 50వేల మెట్రిక్ టన్నుల చెత్త,లారీల ద్వారా బయటకు పోతుందన్నారు. ఆధునిక యంత్రాల పనితనం వల్ల చెత్త నిల్వ ఉండకుండా, ఏరోజుకారోజు బయటకు పోవడంతో ఖాళీ అయిన ప్రాంతంలో పార్క్, గోడౌన్లు నిర్మిస్తామని ఇప్పటికే సంబంధిత ప్రతిపాదనలు రూపొందించామని, నిధులు కూడా సిద్ధంగా ఉన్నాయని ఎమ్మెల్యే కొడాలి నాని తెలియజేశారు. డంపింగ్ యార్డ్ వల్ల 20 ఏళ్లుగా వస్తున్న అనేక సమస్యలు, పరిసర ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయిందని ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, నందివాడ మండలం వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ కొండపల్లి కుమార్ రెడ్డి, పురపాలక సంఘ డి.ఈ ప్రవీణ్, వెంకట రాజు, సానిటరీ ఎస్పై అప్పారావు, పురపాల సంఘం పబ్లిక్ హెల్త్ ,ఇంజనీరింగ్ అధికారులు, వ్యర్థాల పునరుద్ధరణ యంత్ర నిర్వహణ సంస్థ తరుణి అసోసియేట్స్ ప్రతినిధులు, డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంత నివాసితులు పాల్గొన్నారు.

# 17వేల కోట్ల రూపాయిలు వచ్చాయి...

**ముంబై :** దేశ వ్యాప్తంగా 2 వేల రూపాయల నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్బీఐ మే 19న ప్రకటించిన సంగతి తెలసిందే. చలామణిలో ఉన్న 2 వేల రూపాయల నోట్లు మొత్తం కరెన్సీలో కేవలం 10 శాతమే ఉండటంతో బ్యాంకుల వద్ద చిన్న చిన్న క్యూలు మాత్రమే దర్శనమిస్తున్నాయి. ఈ ప్రక్రియ సెప్టెంబర్ 30వ తేదీ వరకు కొనసాగనుంది. మే 30 నాటికి రూ.17,000 కోట్ల విలువైన రూ.2,000 నోట్లు వచ్చాయని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. అందులో రూ.14,000 కోట్ల విలువైన నోట్లు డిపాజిట్‌కాగా, రూ.3,000 కోట్ల నోట్లను మార్పిడి చేశామని బ్యాంక్ చైర్మన్ దినేశ్ కుమార్ ఖారా మంగళవారం తెలిపారు.బ్యాంక్‌లకు వస్తున్న ఖాతాదారులు రెండు వేల నోట్లలో 80 శాతం వరకూ డిపాజిట్ చేస్తున్నట్లు ఎస్బీఐ రీసెర్చ్ వింగ్ ఎకోరాప్ వెల్లడించింది. కేవలం 20 శాతం నోట్లను తక్కువ విలువగల నోట్లలోకి మార్చుకుంటున్నట్లు తెల్పింది. ఈ డిపాజిట్ల కారణంగా మొత్తం షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంక్‌ల పరంగా బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీ లక్ష కోట్లకంటే గణనీయంగా పెరుగుతుందని ఎకోరాప్ అంచనా వేసింది. ప్రస్తుత సమాచారం మేరకు ఈ విషయాలు వెల్లడిస్తున్నట్లు తెలిపింది.

## యువతిని కాపాడిన మహిళా పోలీసు

**హైదరాబాద్** హైదరాబాద్ బేగంపేట రైల్వే స్టేషన్ వద్ద కదులుతున్న ఎంఎంటీఎస్ రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కిందపడిన ప్రయణికురాలిని రైల్వే రక్షక దళం మహిళ పోలీసు రక్షించారు. లింగంపల్లి- ఫలక్ నుమా రైలు... బేగంపేట రైల్వే స్టేషన్ లో కదులుతున్న సమయంలో ఎక్కేందుకు ప్రయత్నించిన సరస్వతి అనే మహిళ, అదుపుతప్పి కింద పడిపోయారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ సరిత రైలు కింద పడిపోతున్న ప్రయాణికురాలి చేతి పట్టుకుని లాగి ఆమె ప్రాణాలను కాపాడారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సిసి కెమెరాలో నమోదయ్యాయి

## భార్యను కడతేర్చిన భర్త

**రాజంపేట** అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం పోలీ సీతారాంపురం లో దారుణ హత్య చోటు చేసుకుంది. భర్త గంగయ్య (35) చేతిలో భార్య రాజబోయిన వరమ్మ (35) అనే మహిళా దారుణ హత్య గావించబడినది. భర్తే భార్యపై అనుమానంతో హత్య చేసి పరార్ అయినట్టు సమాచారం. రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## కుట్ర పన్ని కేసులు పెట్టారు

**కర్నూలు** ప్రజల మధ్య తిరగకుండా అడ్డుకునే కుట్రలో భాగంగానే తనపై కేసులు పెట్టారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఆరోపించారు. ఎన్ని ఆటంకాలు కల్పించినా ప్రజలకు ఎప్పటికీ అండగా ఉంటానని తెలిపారు. తీహార్ జైలులో పెట్టినా సరే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుస్తానని అఖిలప్రియ ధీమా వ్యక్తం చేశారు. ఏవీ సుబ్బారెడ్డి తన చున్నీ లాగారంటూ ఫిర్యాదు చేస్తే తననే అరెస్టు చేసి జైలులో పెట్టారని విమర్శించారు.

### ప్రజా సమస్యల పరిష్కారానికి

## అధికారులు చొరవ చూపాలి

**- పట్టణంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి**



**నందికొట్కూర్** నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలపైఅధికారులు, ప్రజాప్రతి నిధులు సమన్వయం తో పనిచేసి ప్రజా స మస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. బుధవారం స్థానిక జై కిసాన్ పార్క్ నందు మున్సిపల్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం చైర్మన్ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో స్థానిక ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలన్నారు. వార్డుల్లోమౌలిక సదుపాయాలు కల్పనకు ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా కషి చేయా లన్నారు. అనంతరం వివిధ శాఖల వారీగా సమీక్షించారు.ప్రజలే కేంద్ర బిందువుగా, ప్రజా సమస్యలే ఎజెం డాగా ప్రభుత్వ పాలన పారదర్శకంగా సాగుతుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అమలుపర్చేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల న్నారు.మున్సిపాలిటీ సమావేశాలకు పనిలేక వస్తున్నామా, మీరు చెప్పే మాటలు విని వెళ్లడం తప్ప, పనులు జరగటం లేదని, కనీ సం కరెంటు స్తంభం కూడా వేయించుకోలేని స్థితిలో ఉన్నామని కౌన్సిలర్లు సమావేశంలో అధికారులను ప్రశ్నించారు. అనంతరం రెండవ వార్డ్ కౌన్సిలర్ జాకీర్ మాట్లాడుతూ. బ్రహ్మంగారి మఠం వద్ద ఉన్న సచివాలయాన్ని స్థానిక వార్డులో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన పట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. నందికొట్కూరు మున్సిపాలిటీ లో 2022 సంబంధించిన ఇంటి పన్ను వసూలు ఎంత అయినవి వాటి వివరాలు రాతపూర్వకంగా ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా అధికారులు సకాలంలో స్పందించి కౌన్సిలర్లు సభ దృష్టికి తెచ్చిన సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ లు అర్షపోగు ప్రశాంతి, యం.రబ్బాని ,కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్ , శ్రీనివాస రెడ్డి , కౌన్సిలర్స్ హమీద్ మియ్య, చాంద్ భాష, అబ్దుల్ రవూఫ్, మనపాడు అశోక్, చెరుకు సురేష్ ,లాలు ప్రసాద్ ,షేక్ నాయబ్ అల్లూరి క్రిష్ణ, యం జాకీర్ హుస్సేన్, జె.రాధిక ,యం సమీర భాను ,చింతా లక్ష్మిదేవి, మండడి వాణి, బోయ జయమ్మ, గుర్రాల లక్ష్మీదేవి,యం.కరీష్మా, షేక్ రేష్మా, వీరబొమ్మ రూపాదేవి, కె.క్రిష్ణవేణమ్మ మరియు యం.ఈ.ఓ నసీమున్నిసా డిప్యూటీ తహసీల్దార్ పద్మావతి మున్సిపల్ డిఈ నాయబ్ రసూల్ ఎఈ భాను ప్రతాప్, టౌన్ ప్లానింగ్ అధికారి బాల మద్దయ్య, మున్సిపల్ ఆర్వో విజయలక్ష్మి విక్రమ్, మెప్మా శాంత కుమారి, తదీతరులు పాల్గొన్నారు.

### కొల్లం ఆయుర్వేద సంస్థలను

## పరిశీలించిన టీటీడీ అధికారులు

**తిరుపతి** కేరళ రాష్ట్రం లోని ప్రముఖ ఆయుర్వేద ఆసుపత్రులు, కళాశాలలు, ఫార్మసీ ల నిర్వహణ విధానాలను అధ్యయనం చేస్తున్న టీటీడీ అధికారుల బృందం బుధవారం కొల్లం లోని అమృత ఆయుర్వేద ఆసుపత్రి, కళాశాల, ఫార్మసీ, పరిశోధనాలయాన్ని సందర్శించింది. టీటీడీ జేఈవో సదా భార్గవి, సివిఎస్వో శేషశైలేంద్ర, ఆయుర్వేద ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రేణు దీక్షిత్ బృందం మూడు రోజులుగా కేరళలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సంస్థ నిర్వహిస్తున్న పరిశోధన కేంద్రం,ఆసుపత్రి, ఫార్మసీని పరిశీలించి వారు అవలంబిస్తున్న విధానాలపై అక్కడి అధికారులతో చర్చించారు. ఓపీ, ఇన్ పేషెంట్ సేవలు అందిస్తున్న విధానం గురించి అక్కడి అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆయుర్వేద కళాశాలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న ఉచిత వైద్యం, రుసుము వసూలు చేసి అందిస్తున్న వైద్య సేవల వివరాలు తెలుసుకున్నారు. ఇక్కడి ఆయుర్వేద పరిశోధన కేంద్రంలో ఏ మందులు తయారు చేస్తున్నారు. ఏ మందులకు ఎక్కువ డిమాండ్ ఉంది అనే వివరాలు తెలుసుకున్నారు. ఫార్మసీ నిర్వహణ , మందుల మార్కెటింగ్ విధానాల పై చర్చించారు. అనంతరం టీటీడీ అధికారులు ఆసుపత్రి డీన్ డాక్టర్ శంకర్ అమృతానంద పురి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, రీసర్చ్ హెడ్ డాక్టర్ రాం మనోహర్, టీటీడీ ఆయుర్వేద కళాశాల పూర్వ విద్యార్థి, ఆ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ వినీత్ తో కలసి వివిధ అంశాలపై చర్చించారు.

### హరి హర సేవా ఆశ్రమం ఆధ్వర్యంలోచలివేంద్రం ఏర్పాటు



**శ్రీశైలం** శ్రీశైలం మహా క్షేత్రంకు సుదూర ప్రాంతాల నుండి స్వామి అమ్మ వార్ల దర్శనార్థమై ప్రతినిత్యము వేలాది మంది భక్తులు శ్రీశైలం కి వస్తూ ఉంటారని వారి అవసరార్థమై ఎండాకాలంలో భక్తులని దృష్టిలో ఉంచుకొని వారి యొక్క దాహార్తి తీర్చుట కొరకై చలివేంద్రం లో మట్టి కుండలు ఏర్పాటు చేసి చల్లటి నీరు,అలాగే చల్లటి మజ్జిగ శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామి జల ప్రసాదంగా భక్తులకు వితరణ చేయాలని హరి హర సేవా ఆశ్రమ నిర్వాహకులు హరికృష్ణ స్వామి, శివానంద స్వామి సంకల్పించియున్నారు. అందులో భాగంగా శ్రీశైల దేవస్థానం ఉన్నత అధికారులను సంప్రదించి వారి నియమ నిబంధనల మేరకు అనుమతులు తీసుకొని దేవస్థానం పరిధిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని హరికృష్ణ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసి చలివేంద్రం ప్రారంభోత్సవం చేసిన శ్రీశైల దేవస్థానం ఎ. సి వెంకటేశ్వరరావు మరియొక అతిథి శ్రీశైలం యస్ సి నాయకులు దారివేముల శ్రీనివాస్..యస్ టి నాయకులు రాములు నాయక్. మిద్దె నాగమల్లయ్య కంచర్ల వెంకటేశ్వర్లు గౌడ్. కొర్రపాటి వెంకటేశ్వర్లు శ్రీను. కృష్ణ. మొదలగు వారు పాల్గొన్నారని హరి హర సేవా ఆశ్రమం నిర్వాహకులు హరికృష్ణ స్వామి పత్రికా ముఖంగా తెలిపారు.

## పిల్లలను కాపాడారు.. ఇద్దరు తల్లులు మృతి చెందారు

**నెల్లూరు** నెల్లూరు నగరంలోని భగత్ సింగ్ కాలనీలో విషాదం నెలకొంది. తమ పిల్లలను రక్షించబోయి ఇద్దరు తల్లులు షాహినా, షబీనా మృతి చెందారు. పెన్నానది రివిట్మెంట్ వాల్ నిర్మాణ కోసం తవ్విన గుంటల వద్ద ఆడుకుంటూ ఇద్దరు పిల్లలు ప్రమాదవశాత్తూ గుంటలో పడిపోయారు. పిల్లలను రక్షించేందుకు వారి తల్లులు గుంటలో దూకారు. పిల్లలను కాపాడుకున్నారు. కానీ అక్కడి బురదలో చిక్కుకొని ఇద్దరు తల్లులు మృతి చెందారు. గత కొంతకాలంగా పెన్నానది కి రివిట్ మెంట్ వాల్ నిర్మాణ పనులు..జెసిబి లతో గుంటలు తవ్వారు. అయితే మూడు రోజుల నుంచి నిర్మాణ పనులు అగిపోవడంతో అక్కడ ఎవ్వరూ లేరు.

## ప్రమాదంలో మృతి చెందిన మహిళ కూలీల కుటుంబాలకు సీఎంసహాయ నిధి పంపిణీ..



**నందికొట్కూరు** నందికొట్కూరు మండల పరిధిలోని శాతం కోట గ్రామానికి చెందిన ఇద్దరు మహిళ వ్యవసాయ కూలీలు ట్రాక్టర్ బోల్తా ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహాయ నిధి నుండి ఒక్కొక్క కుటుంబానికి రెండు లక్షల రూపాయలు చెక్కులను స్థానిక ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ బాధిత కుటుంబాలకు బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాసనకోట గ్రామానికి చెందిన తెలుగు నాగ లక్ష్మమ్మ, తెలుగు అనురాధ అ నీ మహిళలు కూలీ పనులకు వెళ్లి ప్రయాణంలో తిరుగు ప్రయాణంలో ట్రాక్టర్ బోల్తాపడంతో మృతి చెందిన సంఘటన తనను ఎంతో కలచివేసింది అన్నారు. ఆ కుటుంబాలకు అండగా నిలవాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి తో ఆదుకోవడం జరుగుతుందన్నారు. బాధిత కుటుంబాలలోని చిన్నపిల్లల చదువుల కోసం ఈ నిధిని ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే బాధ్యత కుటుంబాల యజమానులు పరుశరాముడు, నరసింహ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో శాతన కోట గ్రామ వైసీపీ నాయకులు ఆర్య వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది.

## పాక్ నుంచి స్వదేశం చేరిన మత్స్యకారులు

**విశాఖపట్నం** నాలుగు సంవత్సరాల రెండు రోజులు పాకి స్తాన్ జైల్లో నరక యాతన అనుభవించిన మత్స్యకా రులు పాకిస్తాన్ జైలు నుంచి విడుదలయ్యారు. ఈమేర కు విశాఖ చెరుకున్న మత్స్యకారులను మత్స్యశాఖ మంత్రి అప్పలరాజుని విశాఖ విమానశ్రయంలో కలిశా రు.పాకిస్తాన్ జైలు నుంచి రిలీజ్ అయ్యేవిధంగా సహ కరించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి కృత జ్ఞతలు తెలిపారు. మత్స్యకా రులు అన్నవరం, నారా యణరావు భాస్కరరావు ను మంత్రి సత్కరించారు. ముగ్గురు మత్స్యకారులు పాకిస్తాన్ జైల్లో వాళ్ళు పడిన బాధను మంత్రితో గోడు వెల్లబుచ్చుకున్నారు.ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## కడప కలెక్టరేట్ వద్ద ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు నిరసన

**కడప** ఏపీ సీఎం జగన్ పాదయాత్ర లో సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే మరిచారని వెంటనే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కడప జిల్లా అధ్యక్షుడు రమేష్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అలవెన్సులు వెంటనే విడుదల చేయాలన్నారు. సీఎం జగన్ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రానున్న కాలంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు. సీపీఎస్ రద్దు, జి.పి.ఎఫ్ అమౌంట్ లను వెంటనే జమ చేయాలని డిమాండ్ చేసారు.

## స్కూటీనుంచి రెండు లక్షలు చోరీ

**ఒంగోలు** ప్రకాశం జిల్లా చీమకుర్తి పట్టణంలో పట్టపగలే దొంగతనం కలకలం రేపింది. బొమ్మల శామ్యూల్ అనే వ్యక్తి ఎస్బిఐ బ్యాంక్ నుండి 2 లక్షలు డ్రా చేసుకొని కార్పొరేషన్ బ్యాంక్ ముందు తన స్కూటీ పార్క్ చేసి బ్యాంకులోకి వెళ్ళాడు. తిరిగి స్కూటీ వద్దకు చేరుకునే సరికి దుండగులు స్కూటీ లో ఉన్న నగదు మాయం చేసారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనకు చేరుకుని సీసీ ఫుటేజ్ ని పరిశీలిస్తున్నారు.

## అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై సునీత తరుపు న్యాయవాది మెమో దాఖలు



**హైదరాబాద్ :** వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి కి మాజీ మంత్రి వివేకా హత్య కేసు లో ముందస్తు బెయిల్ పై వివేకా కూతురు సునీత తరుపు న్యాయవాది మెమో దాఖలు చేశారు. తన తల్లికి ఆరోగ్యం బాగోలేదని అవినాష్ తరుపు న్యాయవాది చెప్పారని.. ఒకవేళ అనారోగ్యం గురించి తప్పైతే చర్యలు తీసుకోవాలని గత విచారణలో అవినాష్ న్యాయవాది కోర్టుకు తెలిపిన విషయం తెలిసిందే. ఈ రోజు కోర్టులో వివేకా కూతురు సునీత తరుపు న్యాయవాది మెమో దాఖలు చేశారు. అవినాష్ తల్లికి ఎలాంటి సర్జరీ జరగలేదని సునీత న్యాయవాది కోర్టుకు తెలిపారు. తన తల్లికి ఎలాంటి సర్జరీ జరగలేదు కాబట్టి అవినాష్ న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలని సునీత మెమో వేశారు.

## ఆక్వా రైతులతో అధికారుల సమావేశం

**గూడూరు** గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆక్వా రైతులు మరియు మత్య శాఖ, ఎలక్ట్రిసిటీ ,అధికారులతో ఆర్డిఓ కిరణ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఆర్డీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల ఆక్వా రైతులు తిరుపతి ఎంపీ గురుమూర్తిని కలిసి పలు సమస్యలు తెలియజేశారని ఎంపీ గారి ఆదేశాల మేరకు సబ్ డివిజనల్ స్థాయిలో ఆక్వా రైతులు ఎలక్ట్రిసిటీ ,ఇరిగేషన్ మత్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించామని తెలిపారు ఆక్వా జోన్ మరియు నాన్ ఆక్వా జోన్ పరిధిలో రైతులకు వస్తున్న సబ్సిడీ భూ సమస్యలపై చర్చించామని వీటన్నిటిపై సమగ్రంగా ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని అన్నారు ఈ సమావేశంలో ఆక్వా రైతులు వైసిపి నాయకులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు .

## బాబు పిట్టకథలకు.. పచ్చ మీడియా పిచ్చి కథలకు పుట్టిందే టీడీపీ చార్జిషీట్

**- బాబు పాలనలో జరిగినవే టీడీపీ చార్జిషీట్ లో అచ్చేశారు..**

**- మంత్రి ఆర్కే రోజా ఫైర్**



**తిరుపతి** వైఎస్ జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించి నిన్నటికి నాలుగేళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా మీ అందరితో నేను కొన్ని విషయాల్ని పంచుకుంటున్నాను. ఈ నాలుగేళ్లల్లో నాలుగు తరాలు గుర్తుంచుకోదగ్గ సంక్షేమాన్ని మా జగన్ గారు అందించారని, వారి కేబినెట్లో మంత్రిగా నేను ఈరోజు గర్వంగా చెబుతున్నాను. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు శ్రీ వైఎస్ జగన్మోహన్రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, ప్రజల కష్టాల్ని నేరుగా చూసి 'నేను ఉన్నాను.. నేను విన్నాను' అని ప్రజలకు ఒక నమ్మకాన్ని-భరోసాను కలిగించారు. ఈ నాలుగేళ్లల్లో ప్రజలకిచ్చిన నమ్మకాన్ని ఆయన వమ్ము చేయకుండా సుభిక్షమైన పరిపాలనతో వారందరి జీవితాల్లో వెలుగులు నింపారు.

**బాబు పిట్టకథలకు, పచ్చ చానళ్ళ పిచ్చి కథలకు పుట్టిన విషపుత్రిక అది..** ఈరోజు జగన్ గారి నాలుగేళ్ల పాలన గురించి నాలుగు మాటల్లో చెప్పాలంటే, సంక్షేమం, సుస్థిరత, సాధికారత, సమ్మిళిత అభివృద్ధి దిశగా ఆయన పాలన అందిస్తున్నారు. ఈ నాలుగేళ్ల జగన్ గారి పరిపాలనను చూసి నవనాడులు చిట్లిపోయి.. నవరంధ్రాల్లో రక్తం చూసిన చంద్రబాబు ఇప్పుడు ఏవిధంగా తయారయ్యాడంటే, ఆయన ఏం మాట్లాడుతున్నాడో కూడా తెలియకుండా పిచ్చిపట్టినట్టుగా ప్రవర్తిస్తున్నాడు. నిన్న జగన్గారి పాలనపై ప్రజా చార్జిషీట్ అంటూ ఒక బోగస్ పత్రాన్ని విడుదల చేశారు. ఎందుకంటే, చంద్రబాబు పిట్టకథలకు.. పచ్చ చానళ్ళ పిచ్చి కథలకు పుట్టిన విషపుత్రిక ఈ చార్జిషీట్ అని చెప్పవచ్చు. రాష్ట్రంలో ఈరోజు జగన్గారు అందిస్తున్న సుస్థిరమైన పాలనతో ప్రజలంతా సంతోషంగా ఉంటే, కడుపుమంటతో రగిలిపోతున్న టీడీపీ నాయకులు మాత్రం రోజుకో విన్యాసంతో వెర్రెక్కిపోతున్నారు. జగన్ పరిపాలనలో నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాల అమలుతో ప్రజల్లో నమ్మకం కలిగింది. సరైన, సమర్థుడైన నాయకుడు తమకు ముఖ్యమంత్రిగా వచ్చారని అందరూ భావిస్తుంటే.. చంద్రబాబు టీమ్ మాత్రం ఆ విషయాన్ని తట్టుకోలేకపోతుంది. బాబు పిచ్చి చార్జిషీట్లో మాది మోసకారి ప్రభుత్వం అని ఏవిధంగా చెబుతారని ప్రశ్నిస్తున్నాను. ఈ విషయంపై బాబు గానీ.. ఆయన పార్టీ నాయకులైనా చర్చించేందుకు సిద్ధమా..? అని సవాల్ విసురుతున్నాను. దమ్ముంటే, వారంతా టీడీపీ మేనిఫెస్టోను పట్టుకుని మాతో చర్చకు రావాలంటున్నాను. తాను ఉన్నాను.. విన్నానంటూ.. ఎన్నికల మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్లా పవిత్రంగా తీసుకుని అందులో చెప్పిన ప్రతీ హామీని నిలబెట్టుకుని ప్రజల్లో పూర్తి విశ్వాసం కలిగించిన నాయకుడు మా జగన్ గారు అని మేం గర్వంగా చెబుతున్నాం. ఆయన తన పరిపాలనతో ప్రజల కష్టాల్ని దూరం చేస్తూ మహిళలు, విద్యార్థులు, రైతులు, శ్రామికులు, వ్యాపారులు ఇలా అందరి కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారు. ఈ నాలుగేళ్ల కాలంలో ఆయా వర్గాలకు డీబీటీ ద్వారా రూ.2.11 లక్షల కోట్లు.. పైసా లంచం లేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసిన ఏకైక ప్రభుత్వం మాది. కుల, మత, ప్రాంత, రాజకీయాల్ని చూడకుండా రాష్ట్రంలోని అన్నివర్గాల పేద ప్రజలు బాగుపడాలని కోరుకున్న గొప్ప మనసున్న నాయకుడు జగన్ గారని రాష్ట్ర ప్రజలు ఘనంగా చెప్పుకుంటున్నారు. కానీ, చంద్రబాబు మాత్రం ఈ ప్రభుత్వంపై నిత్యం బురదజల్లే దుష్ప్రచారానికి ఒడిగట్టి ప్రజల్ని నమ్మించాలనే ప్రయత్నాలు చేస్తున్నాడని ఆమె అన్నారు.

## ఖాళీ ప్రభుత్వ స్థలాలు కబ్జా

**- పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

**- మరుగుదొడ్లు ,పార్కు స్థలాలు కబ్జా చోద్యం చూస్తున్న అధికార**




**నందికొట్కూర్** నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలలో ప్రజల సౌకర్యార్థం కేటాయించిన ప్రభుత్వ స్థలాలను ప్రజాప్రతినిధులు యదేచ్ఛగా ఆక్రమించడంతో పట్టణ ప్రజలకు పార్కు, పబ్లిక్ సామూహిక టాయిలెట్లకు కేటాయించిన కాపాడవలసిన ప్రజాప్రతినిధులే యదేచ్ఛగా ఆక్రమించుకొని దొంగ పట్టాలను పుట్టించుకుని అధిక ధరలకు అమ్ముకుంటున్న స్థానిక మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తూ కాలం వెళ్లదీస్తున్నారు. చివరికి ఆ ప్రాంతాలలో నివసిస్తున్నటువంటి మహిళలు పట్టణ ప్రజలు ఆ స్థలాలను కాపాడుకునేందుకు స్వచ్ఛందంగా ప్రజలే నాయకుల పట్ల తిరుగుబాటు చేస్తున్నడం గమనార్హం. నందికొట్కూరు పట్టణము మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న కాలంలో 1979 వ సంవత్సరంలో పేద బడుగు బలహీన వర్గాల నివాసం కొరకు అప్పటి ప్రభుత్వాలు వడ్డేపేట, వాల్మీకి నగర్ కాలనీలను ఏర్పాటు చేయడం జరిగింది. అప్పట్లో అధికారులు కాలనీవాసుల సౌకర్యార్థము గుడి ,బడి, పార్కులు, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం కొరకు ప్రత్యేక స్థలాలను కేటాయించడం జరిగింది. ప్రస్తుతం నందికొట్కూరు మున్సిపాలిటీగా మారినప్పటి నుండి స్థలాల విలువ పెరగడంతో ఖాళీగా ఉన్న స్థలాలపై కబ్జాదారుల కన్ను పడింది. చివరికి మునిసిపల్ ఆస్తులను కాపాడి ప్రజలకు సౌకర్యాలు కల్పించి కాలనీల అభివృద్ధికి తామెంతో కృషి చేస్తామని ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొంది మున్సిపల్ కౌన్సిలర్లుగా ప్రజలు పంపిస్తే వారే ప్రభుత్వ స్థలాలపై కన్నేసి వాటిని అక్రమంగా యదేచ్ఛగా ఇతరులకు అమ్ముకోవడాన్ని కాలనీవాసులు జీర్ణించుకోలేకపోతున్నారు. చివరికి ప్రజలే కబ్జాకు గురైన మున్సిపల్ స్థలాలను కాపాడుకోవాల్సిన అవసరం ఏర్పడింది. కాలనీ మహిళలంతా ఏకమై కబ్జాకు గురై అమ్ముకున్న స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిని అడ్డుకోవడం జరిగింది. గత మూడు రోజుల క్రితం నందికొట్కూరు మున్సిపల్ పరిధిలోని వడ్డేపేట, వాల్మీకి నగర్ మహిళలు సామూహిక మరుగుదొడ్డి స్థలంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న విషయాన్ని పసిగట్టి కాలనీ మహిళలంతా ఏకమై అక్రమ నిర్మాణాల్ని అడ్డుకోవడం జరిగింది.

4,24 వ వార్డులకు చెందిన కౌన్సిలర్లు అల్లూరి కృష్ణ , చాంద్ భాషలు ఇతరులకు అమ్ముకున్నట్లు మహిళలు ఆరోపించారు. కాలనీ మహిళలంతా ఏకమై ర్యాలీగా బయలుదేరి ప్రభుత్వ స్థలంలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం జరిగింది. అయితే స్థానిక మున్సిపల్ టౌన్ ప్లానర్ అధికారి తమ కార్యాలయంలో ఆ స్థలానికి సంబంధించిన రికార్డులు లేవని అన్నారు. కౌన్సిలర్లు తమను కులం పేరుతో మహిళలు దూషించారని అల్లూరి కృష్ణ ,చాంద్ భాష లు స్థానిక నందికొట్కూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేయడం శోచనీయమని పలువురు విమర్శిస్తున్నారు. పట్టణంలోని 12వ వార్డు మారుతి నగర్ లో కాలనీవాసుల సౌకర్యార్థమై కాలనీ ఏర్పాటు సమయంలో లేఅవుట్ లోని 50 సెంట్లు స్థలాన్ని పార్కు నిర్మాణం కొరకు కేటాయించడం జరిగింది. ప్రస్తుతం గౌరమ్మ అనే ఓ మహిళ 50 సెంట్లు స్థలంలో చర్చి నిర్మాణం చేపట్టి మునిసిపల్ పార్క్ స్థలాన్ని ఆక్రమించుకున్న సంఘటన బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆ ప్రాంత కౌన్సిలర్ సభ దృష్టికి తెచ్చినప్పటికీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయం. అలాగే మారుతి నగర్ లో 20 సంవత్సరాలుగా ఇల్లు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్న పేదలకు ఎక్కడో నివాసం ఉంటూ తమకు గతంలో ప్రభుత్వం వారు పట్టా ఇచ్చారంటూ పట్టాలు తీసుకొని ఆ స్థలం మాదేనంటూ కోర్టులు చుట్టూ పోలీస్ స్టేషన్లో చుట్టూ పేదలు ప్రదక్షిణలు చేస్తున్నారు . మున్సిపాలిటీ పరిధిలో ఆక్రమణలను అరికట్టవలసిన మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా పేదల మధ్య గొడవలు సృష్టించుకునే స్థాయికి తెస్తున్నారు. వీటిపై స్థానిక మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి,కమిషనర్ పి కిషోర్ లను వివరణ కోరగా తమ సిబ్బందిచే విచారించి ఆక్రమణలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# శెట్టి మిస్టర్ నుంచి హతవిది లిరికల్ వీడియో సాంగ్

జాతిరత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి , అనుష్కా శెట్టి కాంబోలో వస్తున్న ప్రాజెక్ట్ %వీఱంం% శెట్టి మిస్టర్ . ఇప్పటికే విడుదల చేసిన టీజర్, పోస్టర్లతోపాటు నో నో నో సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. మిస్టర్ పొలిశెట్టి గుడ్ అండ్ బ్యాడ్ స్టోరీని వీక్షించేందుకు రెడీగా ఉండండి.. అంటూ మేకర్స్ ముందు అందించిన అప్‌డేట్ ప్రకారం హతవిది లిరికల్ వీడియో సాంగ్ లాంఛ్ చేశారు.

హతవిది ఏంటిది.. ఊహలో లేనిది బుల్లి చీమ బతుకుపై బుల్డోజరైనది.. అంటూ సాగుతున్న ఈ పాటను ధనుష్ పాడాడు. రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాటను రాధన్ కంపోజ్ చేశాడు. ధనుష్ స్టైల్‌లో సాగుతున్న ఈ పాట నెట్టింట హల్ చల్ చేస్తోంది. డిఫరెంట్ బ్యాక్‌గ్రౌండ్‌లో సోలో లైఫ్ లీడ్ చేస్తున్న మిస్టర్ పొలిశెట్టి, మిస్ పొలిశెట్టి మధ్య సాగిన ట్రాక్‌ను ఫన్ యాంగిల్‌లో చూపించబోతున్నట్టు టీజర్‌తో చెప్పేశాడు దర్శకుడు. ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్‌లో అనుష్క హ్యాపీ సింగిల్ పుస్తకాన్ని చేతిలో పట్టుకొని.. ఊహల్లో విహరిస్తున్నట్టు కనిపిస్తుంటే.. మరోవైపు నవీన్ పొలిశెట్టి గోడపై కూర్చొని హ్యాపీ మూడ్‌లో కనిపిస్తున్నాడు. మొత్తానికి సింగిల్స్ గా ఉన్న ఈ ఇద్దరి మధ్య ఎలాంటి ట్రాక్ ఉండబోతుందనేది మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది.




# ఏందట్టా చూస్తున్నవ్.. బీడీ త్రీడీలో కనబడుతుందా..
## మహేశ్ బాబు గుంటూరు కారం మాస్ స్ట్రైక్

టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఎస్‌ఎస్ఎంబీ 28 . త్రివిక్రమ్ శ్రీనివాస్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ టైటిల్, ఫస్ట్ గ్లింప్స్ కోసం ఎదురుచూస్తున్న వారికి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ అందించారు మేకర్స్. అంతా అనుకున్నట్టుగానే త్రివిక్రమ్ టీం. ఈ చిత్రానికి గుంటూరు కారం టైటిల్‌నే ఫిక్స్ చేసింది.తాజాగా గుంటూరు కారం మాస్ ట్రీట్ వీడియోను లాంఛ్ చేశారు మేకర్స్. ఏందట్టా చూస్తున్నవ్.. బీడీ త్రీడీలో కనబడుతుందా.. అంటూ మహేశ్ బాబు తనదైన స్టైల్‌లో చెబుతున్న డైలాగ్ ఫ్యాన్స్ లో జోష్ నింపుతోంది. థమన్ గూస్ బంప్స్ తెప్పించే బీజీఎం ప్రేక్షకుల కు సూపర్ మాస్ ట్రీట్ అందించబోతున్నట్టు తాజా వీడియోతో అర్థమవుతోంది. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ ఫ్యాన్స్ కు కావాల్సిన ట్రీట్ అందించేలా ఎస్‌ఎస్ఎంబీ 28 ఉండబోతుందని చెబుతోంది.హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్ రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్న ఈ చిత్రంలో పూజాహెగ్డే, శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. మహేశ్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వచ్చిన అతడు, ఖలేజా తర్వాత మూడోసారి వస్తున్న సినిమా కావడంతో ఎస్‌ఎస్ఎంబీ 28పై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ మూవీని 2024 జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్.



# అల్లరి నరేశ్ ఉగ్రం ఓటీటీ రిలీజ్ టైం ఫిక్స్.. ఏ ప్లాట్‌ఫాంలోనంటే..?

నాంది తర్వాత అల్లరి నరేశ్ , విజయ్ కనకమేడల కాంబోలో వచ్చిన చిత్రం ఉగ్రం . అల్లరి నరేశ్ ద్యుయల్ షేడ్స్‌లో ప్రేక్షకులు ఇదివరకెన్నడూ చూడని లుక్‌లో కనిపించి.. మంచి టాక్ అందుకున్నాడు. ఈ చిత్రంలో మలయాళ భామ మిర్నా మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. కాగా ఉగ్రం చిత్రాన్ని థియేటర్లలో మిస్సైన వారి కోసం సరికొత్త అప్‌డేట్ వచ్చింది. ఉగ్రం ఓటీటీ రిలీజ్ అప్‌డేట్ వచ్చేసింది. ఉగ్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలో జూన్ 2 నుంచి స్ట్రీమింగ్ కానుంది.ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఉగ్రం చిత్రానికి టూమ్ వెంకట్, అబ్బూరి రవి స్టోరీ, డైలాగ్స్ అందించారు. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది తెరకెక్కిస్తుండగా.. శ్రీచరణ్ పాకాల బ్యాక్ గ్రౌండ్ స్కోర్, మ్యూజిక్ అందించాడు. నాంది, ఉగ్రం తర్వాత విజయ్ కనకమేడల, అల్లరి నరేశ్ కాంబినేషన్‌లో మూడో సినిమా కూడా రాబోతున్న విషయం తెలిసిందే. ఈ ఇద్దరు తమ ప్రాజెక్టులు పూర్తి చేసిన తర్వాత మరోసారి మూడో మూవీని సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నారు. వరుస మిస్సింగ్ కేసులు నమోదు కావడం, వాటిని అల్లరి నరేశ్ పోలీసాఫీసర్‌గా ఎలా చేధించాడనే నేపథ్యంలో సాగే సినిమాకు ఓటీటీ ప్లాట్‌ఫాంలో ఎలాంటి స్పందన వస్తుందనేది తెలియాల్సి ఉంది. నరేశ్ మరోవైపు సభకు నమస్కారం సినిమాలో కూడా నటిస్తున్నాడు ఈ సినిమాకు సంబంధించిన కొత్త అప్‌డేట్ రావాల్సి ఉంది.



# రాంచరణ్ అనుకోకుండా కాల్ చేస్తాడు.. జంజీర్ డైరెక్టర్ అపూర్వ లాఖియా



అపూర్వ లాఖియా డైరెక్షన్‌లో తెరకెక్కిన జంజీర్ సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చాడు టాలీవుడ్ స్టార్ హీరో రాంచరణ్ . భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. అయితే ఈ సినిమా ఫెయిల్యూర్ ఎఫెక్ట్ రాంచరణ్‌తో ఉన్న బాండింగ్‌పై ఏదైనా ప్రభావం చూపించిందా.. అనే ప్రశ్నకు అపూర్వ లాఖియా స్పందించాడు. జంజీర్ ఫలితం తమ బాండింగ్‌పై ఎలాంటి ప్రభావం చూపించలేదన్నాడు. అయితే ఇప్పుడు రాంచరణ్ తన కాల్స్‌ను అస్సలు లిఫ్ట్ చేయడం లేదన్నాడు అపూర్వ లాఖియా. కానీ ఆయన సతీమణి ఉపాసన తనకు రిప్లై ఇచ్చారని చెప్పాడు. రాంచరణ్ నాకు మంచి స్నేహితుడు. బాక్సాఫీస్ వద్ద జంజీర్ అంతగా ఆడకపోయినా.. హైదరాబాద్‌లోని రాంచరణ్ ఇంటికి చాలా సార్లు వెళ్లాను. కానీ ఇప్పుడు నా ఫోన్ కాల్స్ లిఫ్ట్ చేయడం లేదని చెప్పాడు. ఆర్ఆర్ఆర్ సమయంలో రాంచరణ్‌కు ఏదైనా మెసేజ్ పెట్టారా..? అని అడుగగా.. రాంచరణ్ ఉక్రెయిన్ నుంచి కాల్ చేసి నన్నేం చేస్తున్నారని అడిగారు. పెద్ద పనంటూ ఏమీ చేయడం లేదని చెప్పా. సెకండ్ యూనిట్‌కి సంబంధించి రెండు మూడు యాక్షన్ సీక్వెన్స్‌లు షూట్ చేయాలి.. మీరొచ్చి చేస్తారా? అని అడిగారు. నేను మీ దగ్గరికి వస్తానని రాంచరణ్‌తో అన్నాను. ఆ తర్వాత రాంచరణ్ మళ్లీ ఫోన్ చేసి మీరు చేయగలరా? అని అడిగారు. అయితే నేను ఏదో షూటింగ్ కానీ, వేరే ఏదో పనిలో ఉండటం వల్ల అప్పుడు వెళ్లలేకపోయాను. నేను రాంచరణ్‌తో మాట్లాడింది అదే చివరిసారి అనుకుంటున్నా. రాంచరణ్ అనుకోకుండా నాకు కాల్ చేస్తాడు కానీ అతను నా కాల్స్‌కు మాత్రం రిప్లై ఇవ్వడంటూ చెప్పుకొచ్చాడు.

# ప్రభాస్ ప్రాజెక్ట్ కెలో కమల్ హాసన్..? రూ. వంద కోట్లకుపైనే రెమ్యూనరేషన్..?



ప్రభాస్ నటిస్తోన్న పాన్ ఇండియా సినిమాల్లో ప్రాజెక్ట్ కె ఒకటి . సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోన్న ఈ చిత్రానికి సంబంధించి ఓ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇప్పటికే ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్ వంటి స్టార్స్ నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా మరో స్టార్ నటుడు ప్రాజెక్ట్ కె లో భాగం కానున్నట్లు తెలుస్తోంది. విలక్షణ నటుడు కమల్ హాసన్ 'ప్రాజెక్ట్ కె' లో కీలక పాత్ర పోషిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రంలో కమల్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. సినిమాలో ఆయన కనిపించేది కేవలం 30 నిమిషాలు మాత్రమే అని ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇంకో విషయం ఏంటంటే.. ప్రతినాయకుడి పాత్రకు కమల్ ఏకంగా రూ.150 కోట్ల వరకు రెమ్యూనరేషన్ తీసుకోనున్నట్లు కోలీవుడ్‌లో టాక్ వినిపిస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె , దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. అమితాబ్ బచ్చన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే సగానికిపైగా చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాని.. 2024 జనవరి 12న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అక్టోబర్ కల్లా ప్రొడక్షన్ పనులను పూర్తి చేసి అనుకున్న టైమ్ లైన్ ప్రకారం సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తారా..? అనేది చూడాలంటున్నారు సినీ జనాలు. ఇక ప్రస్తుతం ప్రభాస్ 'ఆదిపురుష్'లో కూడా నటిస్తున్నాడు. ఈ సినిమా జూన్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రభాస్ మరోవైపు ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో నటిస్తున్న 'సలార్' షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నాడు. దీంతోపాటు మారుతి హార్రర్ కామెడీ ప్రాజెక్ట్ కూడా సెట్స్ పై ఉంది.

# 29 ఏళ్ల ప్రేయసితో..
## నాలుగో బిడ్డకు తండ్రి కాబోతున్న 83 ఏళ్ల స్టార్ నటుడు

హాలీవుడ్ ప్రముఖ స్టార్, 'ది గాడ్ ఫాదర్' సిరీస్ నటుడు ఆల్ పాసినో 83 ఏళ్ల వయసులో నాలుగో బిడ్డకు తండ్రి కాబోతున్నాడు. తన 29 ఏళ్ల ప్రేయసి, చిత్ర నిర్మాత నూర్ అల్ఫాల్లా ప్రస్తుతం ప్రెగ్నెంట్ అని తెలుస్తోంది. మరో నెల రోజుల్లో పండంటి బిడ్డకు జన్మనివ్వబోతున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఆల్ పాసినో- నూర్ మధ్య కరోనా సమయంలో పరిచయం ఏర్పడింది. 2022 ఏప్రిల్ నుంచి ఇద్దరూ డేటింగ్ చేస్తున్నట్లు వారు తెలిపారు. కాగా, ఆల్ పాసినోకు ఇప్పటికే ముగ్గురు పిల్లలు ఉన్నారు. మాజీ ప్రియురాలు, యాక్టింగ్ కోచ్ జాన్ టారెంట్‌తో ఓ కుమార్తెకు తండ్రయ్యాడు. ప్రస్తుతం ఆ కుమార్తె వయసు 33 ఏళ్లు. అనంతరం 1997 నుంచి 2003 వరకు బెవర్లీ డి ఏంజెలో తో కలిసి ఉన్నాడు. వీరిద్దరికీ కవలలు ఆంటోన్, ఒలివియా పుట్టారు . ప్రస్తుతం వారి వయసు 22 ఏళ్లు. ఇక నూర్ అల్ఫాల్లా గతంలో ప్రముఖ గాయకుడు మిక్ జాగర్, బిలియనీర్ నికోలస్ బెర్గ్గాన్‌తో డేటింగ్ చేసింది.

# మామన్నన్ ప్రమోషన్స్ టైం.. కీర్తిసురేశ్ నయా అప్‌డేట్

పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో డైరెక్టర్ మారి సెల్వరాజ్ తెరకెక్కిస్తున్న చిత్రం మామన్నన్ . స్టార్ కమెడియన్ వడివేలు , ఉదయనిధి స్టాలిన్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. నేషనల్ అవార్డు విన్నింగ్ బ్యూటీ కీర్తిసురేశ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ లో బిజీగా ఉంది వడివేలు టీం. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను షేర్ చేసింది. మామన్నన్ ఆడియో లాంఛ్ ఈవెంట్‌ను నెహ్రూ స్టేడియంలో నిర్వహించనున్నారు. కౌంట్‌డౌన్ షురూ.. ఎక్జయిట్‌మెంట్ మొదలు.. అంటూ ఉదయనిధి స్టాలిన్‌తో వర్షంలో గొడుగు పట్టుకొని నిల్చున్న మూవీ పోస్టర్‌ను షేర్ చేసుకుంది కీర్తిసురేశ్. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది.ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో వడివేలుతో ఓ పాట కూడా పాడించాడు ఏఆర్ రెహ్మాన్. ఇప్పటికే సాంగ్ రికార్డింగ్ సందర్భంగా స్టూడియోలో వడివేలుతో కలిసి దిగిన స్టిల్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది.

మామన్నన్ చిత్రంలో మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని రెడ్ జియాంట్ మూవీస్‌పై ఎం షెంగబాగ్ మూర్తి, ఆర్ అర్జున్ దురై నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మామన్నన్ ఫస్ట్ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. వడివేలు ఓ వైపు సిల్వర్ స్క్రీన్‌పై అలరిస్తూనే.. మరోవైపు పాడబోతున్నాడన్న అప్‌డేట్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు మూవీ లవర్స్.



# పవన్ కళ్యాణ్‌కు త్రివిక్రమ్ అంటే అంత ఇష్టమా.. ఇదే నిదర్శనం..!



పవన్ కళ్యాణ్, త్రివిక్రమ్ మధ్య ఎంత మంచి స్నేహం ఉందనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వీళ్లిద్దరూ హీరో, దర్శకుడు అనేకంటే ప్రాణ స్నేహితులు అంటే కరెక్ట్. జయాపజాయాలతో సంబంధం లేకుండా కనెక్ట్ అయిపోయారు. పవన్ చేసే ప్రతి పనిలో కూడా త్రివిక్రమ్ భాగస్వామిగా ఉంటాడు. మరీ ముఖ్యంగా పాలిటిక్స్ తో క్షణం తీరిక లేకుండా ఉన్న పవన్ కళ్యాణ్ సినిమా కెరీర్ దగ్గరుండి చూసుకుంటున్నాడు త్రివిక్రమ్. ఆయన చేసే ప్రతి సినిమాకు బ్యాక్ బోన్‌లా ఉంటున్నాడు గురూజీ. అంతే కాదు తాను ఒక స్టార్ డైరెక్టర్ అయ్యుండి కూడా స్నేహితుడి కోసం ఒక మెట్టు దిగి డైలాగ్ రైటర్‌గా మారాడు. గతేడాది భీమ్లా నాయక్.. ఇప్పుడు బ్రో సినిమా కోసం మాటలు రాశాడు త్రివిక్రమ్ శ్రీనివాస్. ఈ ఇద్దరి మధ్య అంత మంచి సాన్నిహిత్యం ఉంది. అంతేకాదు పవన్ ఎలాంటి సినిమాలు చేయాలి.. ఇప్పుడున్న తక్కువ సమయంలో ఏ సినిమా చేస్తే మంచిది.. ఏది కాదు అనే నిర్ణయం కూడా పూర్తిగా త్రివిక్రమ్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. తన కెరీర్ విషయంలో స్నేహితుడికి అంత ఫ్రీడమ్ ఇచ్చాడు పవన్ కళ్యాణ్. దాన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు ఇద్దరి మధ్య ఉన్న రిలేషన్ ఏంటో..! ఇదిలా ఉంటే తాజాగా త్రివిక్రమ్ కోసం పవన్ కళ్యాణ్ ఒక సంచలన నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. ఒకవైపు పవన్ సినిమాలతో బిజీగా ఉంటూనే.. మరోవైపు మహేశ్ బాబు హీరోగా ఓ సినిమా తెరకెక్కిస్తున్నాడు త్రివిక్రమ్. దీనికి గుంటూరు కారం అనే టైటిల్ ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. ఈ సినిమా జనవరి 12న విడుదల కానుంది. సంక్రాంతి సందర్భంగా దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చాలా రోజుల ముందే దర్శక నిర్మాతలు నిర్ణయించుకున్నారు. అయితే పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న ఉస్తాద్ సినిమా కూడా సంక్రాంతికి విడుదల చేస్తామని దర్శకుడు హరీశ్ శంకర్ చెప్పాడు. నవంబర్ నాటికి షూటింగ్ పూర్తి చేసి.. జనవరిలో సినిమా విడుదల చేయాలి అని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. కానీ తన స్నేహితుడి సినిమా కూడా పండక్కి ఉండడంతో తన సినిమాను సమ్మర్ కు వాయిదా వేయాలని పవన్ భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు తన నిర్మాతలను కూడా ఒప్పించే బాధ్యత పవన్ తీసుకున్నాడు. సంక్రాంతి సీజన్ మిస్ చేసుకుంటే చేతులారా 200 కోట్ల బిజినెస్ వదులుకున్నట్టే. తన స్నేహితుడి కోసం ఇది పెద్ద లెక్క కాదు అనుకుంటున్నాడు పవన్. మరోవైపు సంక్రాంతికి ప్రభాస్ ప్రాజెక్ట్ కే కూడా విడుదల కానుంది. ఇంత పోటీ మధ్య పవన్ సినిమా వస్తే థియేటర్స్ ఇష్యూ కూడా మొదలవుతుంది. అందుకే అన్నీ ఆలోచించి తన సినిమాను తర్వాత తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నాడు పవన్ కళ్యాణ్.

# కాసులకు సై..

# నిబంధనలు జాంతా నై

- రహదారిపై అక్రమ నిర్మాణం చేస్తున్న చర్యలు ఏవి.?
- అధికారుల అవినీతా.? బాధ్యతారహిత్యమా.?
- ఉన్నతాధికారులు డ్యూటీ చేస్తున్నారా.? చోద్యం చూస్తున్నారా.?



దమ్మాయిగూడ( ప్రశ్న న్యూస్) లోగోట్టు పెరుమాళ్ళకే తెలుసు అన్నట్లు అక్రమాల్లో రారాజు లుగా టౌన్ ప్లానింగ్ అధికారులు మారారని అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా దమ్మాయిగూడ మున్సిపల్ మారడంతో ప్రజలు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అవినీతి అంతా ఇంతా కాదు డబ్బులు ఇస్తే చాలు అవినీతే మా డ్యూటీ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల అవినీతి తీరుపై స్థానిక ప్రజలు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. మేడ్చల్ నియోజకవర్గం లోని దమ్మాయిగూడ మున్సిపల్ లో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా నిర్మిస్తున్న కమిషనర్ స్వామి, టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శిస్తున్నారు. దమ్మాయిగూడ చౌరస్తా లో కోటక్ బ్యాంకు పక్కనే దర్జాగా అక్రమంగా భవన నిర్మాణం జరుగుతున్న ఇప్పటివరకు ఎందుకు నిర్మాణ పనులు అడ్డుకోలేదని అసలు నోటీసులు ఇచ్చారా లేరా అన్నది కూడా తెలపడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇష్టా రాజ్యాంగ అక్రమ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని అక్రమ నిర్మాణదారుల నుంచి లక్షల రూపాయల ముడుపులు దండుకుంటున్నారని జోరుగా గుసగుసలు వినిపిస్తున్నాయి. దమ్మాయిగూడ చౌరస్తా ప్రధాన రహదారిలో పట్టపగలు యదేచ్ఛగా నిర్మాణం చేస్తున్న అధికారులు అటువైపు చూడడం లేదు అంటే ఎంత స్థాయిలో అమ్ముడుపోయారో అర్థం చేసుకోవచ్చని స్థానికులు మండిపడుతున్నారు. అవినీతి అధికారులు ప్రభుత్వనికి రావాల్సిన ఆదాయానికి గండికోడుతూ మామూళ్లు తీసుకుంటూ అధికారులు కోట్లకు పడగలెత్తుతున్నారు.

### ఫోన్ ఎత్తని కమిషనర్ స్వామి..



దమ్మగూడ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ప్రజా ప్రశ్న ప్రతినిధి వివరణ కోసం కమిషనర్ స్వామికి ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో చాలామంది అధికారులు అవినీతి, అక్రమాలపై జర్నలిస్టులు వివరణ కోసం ఫోన్ చేస్తే ఎత్తడం లేదు. ఇక కొంతమంది అధికారులు అయితే ఏకంగా జర్నలిస్టుల ఫోన్ నంబర్లను వాట్సాప్ లను బ్లాక్ లిస్టులో పెడుతున్నారు. ఎందుకంటే అవినీతి, అక్రమాలపై సమాధానం చెప్పలేక ఇలా చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# ప్రభుత్వ భూమి కబ్జాకు

# సహకరించిన అధికారులు.?

- నిజాంపేట్‌లో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల నిర్వాకం - నిర్మాణ అనుమతుల కోసం సర్వేనెంబర్ మ్యాప్‌ల్లో మార్పులు
- రెడ్డి అవెన్యూ నుండి రోడ్డు ఇవ్వడం వల్ల కాలనీ వాసుల ఇబ్బందులు
- సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు, బిజెపి నాయకుల డిమాండ్





కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ అధికారులు అవినీతి అక్రమాలే డ్యూటీ గా విధులు నిర్వహిస్తున్నారని నిర్మాణ అనుమతులకు, ప్రభుత్వ స్థలం కబ్జా చేసేందుకు పరోక్షంగా సహకరించేందుకు ప్రయత్నించిన అధికారులు ఏకంగా రెవెన్యూ రికార్డుల్లో ఉన్న మ్యాప్‌ల్లో సర్వేనెంబర్లను సైతం తారుమారు చేస్తున్నారని బీజేపీ స్థానిక కాలనీవాసులతో పాటు నిజాంపేట్ నాయకులు ఆరోపించారు. బుధవారం రెడ్డి అవెన్యూలో స్థానికులతో కలిసి బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఆకుల సతీష్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్వేనెంబర్ 165, 126 నందు జీం 4 అంతస్తుల భవనం నిర్మాణం 6, 144 చ. మీ. విస్తీర్ణంలో నిర్మాణానికి టీఎస్ బీపాస్ ద్వారా అనుమతులు పొందడం జరిగిందని, సర్వేనెంబర్ 165లో అడుసుమిల్లి త్రిపుర సుందరి దేవి పేరుమీద 1.19 ఎకరాలు, సర్వేనెంబర్ 126, ఫ్లాట్ నెంబర్ 41 నందు 203 గజాల స్థలం మొత్తం కలుపుకుని నిర్మాణం కోసం 6144.66 చ.మీ. స్థలానికి అపార్ట్మెంట్ నిర్మాణం కోసం అనుమతులు పొందడం కాకుండా రెవెన్యూ, ఇరిగేషన్ నుంచి కూడా అనుమతులు పొందడం జరిగిందన్నారు. కానీ ఈ నిర్మాణ స్థలానికి ఎలాంటి రహదారి కనెక్టివిటీ (40 ఫీట్) లేకపోవడం వల్ల సర్వేనెంబర్ 126, ఫ్లాట్ నెంబర్ 41లో 203 మూడు గజాల స్థలం కొనుక్కోవడం కాకుండా ఈ ప్రాజెక్టులకి (సర్వేనెం. 165) వచ్చి వెళ్ళడానికి రెడ్డి అవెన్యూన్ కాలనీ గ్రామపంచాయతీ వెంచర్లలో సర్వేనెం. 126, ఫ్లాట్ నెంబర్ 41 కొనుగోలు చేసి రోడ్డుగా చూపించండ జరిగిందని తెలిపారు. కానీ 2018 సంవత్సరంలో అప్పటి బాచుపల్లి తాసిల్దార్ పద్మప్రియ నిజాంపేట్, రెడ్డి అవెన్యూస్లో ప్రభుత్వ భూముల (109,115,118,) ఆక్రమణ, అక్రమ నిర్మాణంపై ఫిర్యాదులు రాగా, సర్వే చేసి స్కెచ్ ప్లాన్, సర్వే రిపోర్ట్ ని (లెటర్ నెం. బి/780/2017, తేది. 10-4-2018-ఎమ్మార్వో, బాచుపల్లి) అప్పటి గ్రామ పంచాయతీ ఈ.ఓ సమర్పిస్తూ, ప్రభుత్వ భూములు ఆక్రమణపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని బాచుపల్లి పోలీస్ అధికారులకి రిపోర్ట్ సబ్మిట్ చేసినప్పుడు, సర్వే నెంబర్ 126 ఫ్లాట్ నెంబర్ 41 తర్వాత మొత్తం ప్రభుత్వ స్థలంగా సర్వే నెంబర్ 109 చూపించడం జరిగిందన్నారు. ఫ్లాట్ నెంబర్ 41 తర్వాత ప్రభుత్వ స్థలం సర్వేనెంబర్109 భూమి ఉండగా, ఆ తర్వాతనే సర్వే నెంబర్ 165లో ప్రైవేట్ భూమి కలదని, సర్వేనెం. 165లో భవన నిర్మాణదారులు ఫ్లాట్ నెంబర్ 41 మీదుగా రెడ్డి అవెన్యూలో 40 ఫీట్ రోడ్ లోకి రావాలంటే, ప్రభుత్వ భూమిని (సర్వేనెం. 109) నుంచి రోడ్డు వేసుకోవాల్సిన అవసరం ఉంది. కానీ అలా ప్రభుత్వ భూమిలో రోడ్డు నిర్మాణానికి అనుమతి పొందకుండానే అదే ప్రభుత్వ భూమి 165 సర్వే నంబర్లు చూపిస్తూ, 2023వ సంవత్సరంలో రెవెన్యూ, కలెక్టర్ (ఇ 1/టఈఎస్ బీపాస్ /2331/2022) ఇరిగేషన్ డిపార్ట్మెంట్ (లెటర్ నెం. ఇఇ/ఐఆర్ఆర్ డివి నెం. 01/హెచ్‌వైడీ/ డీబీ/డీఈఈ-టీ/ఎఇఇ/ డి3/2022-23/261/6) నుండి ఎన్ఓసి పొందినప్పుడు మొత్తం రెవెన్యూ మ్యాప్‌లను మార్చడమే కాకుండా, సర్వేనెం. 126, ఫ్లాట్ నెంబర్ 41 ఆనుకొని 165 సర్వేనెంబర్ ఉన్నట్టుగా చూపిస్తూ, సర్వే నెంబర్ 109 లో 600 గజాల స్థలం 109కి సర్వే నెంబర్లకి కలిపి వేస్తూ స్కెచ్ ప్లాన్, ఎన్వోసీ ఇవ్వడం జరిగిందని వివరించారు. దీని ఆధారంగా ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారుల లాగానే ఎన్వోసీ ఇచ్చారని, ఈ విధంగా రోడ్డు లేకపోయినా సర్వే నెంబరు 109 లో ప్రభుత్వ స్థలం ఆక్రమించుకొని దర్జాగా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను మేనేజ్ చేసుకుని అక్రమ ఎన్వోసీలు పొందడమే కాకుండా హెచ్ఎండిఏ అధికారులకు తప్పుడు రిపోర్ట్లు సమర్పించి, టిఎస్ బి పాస్ ద్వారా నిర్మాణ అనుమతులు పొందడం జరిగిందని ఆకుల సతీష్ ఆరోపించారు. కావున దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి రోడ్డు స్థలం లేకపోవడం, సర్వేనెంబర్ 126-165 మధ్యలో




ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ 109 ఆక్రమించుకొని (600 చ.గ) రోడ్డు స్థలంగా చూపించుకోవడం, రెవెన్యూ మ్యాప్లను మార్చి తప్పుడు అనుమతులు ఇచ్చిన ఎమ్మార్వో ఇరిగేషన్ అధికారుల రిపోర్ట్ ను పునః పరిశీలించాలని, అదేవిధంగా మరొకసారి పూర్తిస్థాయిలో అందరి సమక్షంలో సర్వే జరిపి, పూర్తి దర్యాప్తు తర్వాతనే అనుమతులు ఇవ్వాలని కాలనీవాసులతో కలిసి బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూముల కబ్జాలకు సహకరించిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, రెడ్డి అవెన్యూ కాలనీ ప్రజల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ డాక్టర్ రాజు, కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి బిక్షపతి యాదవ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు, ఉపాధ్యక్షులు మాధవరావు, ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి , కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

### ఈటల చేతులెత్తేశారన్న హరీశ్ రావు వ్యాఖ్యలపై

# విజయశాంతి ఫైర్

- బీజేపీలో ఎవరూ చేరడం లేదన్న హరీశ్
- బీజేపీని గెలిపించేది కార్యకర్తలు, ప్రజల విశ్వాసాలన్న విజయశాంతి
- హరీశ్ చేస్తున్న విమర్శల ప్రచారం ఎన్నటికీ నిలవదని వ్యాఖ్య



**హైదరాబాద్**( ప్రశ్న న్యూస్): బీజేపీలో ఎవరూ చేరడం లేదని, ఆ పార్టీ చేరికల కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ చేతులెత్తేశారని బీఆర్ఎస్ నేత, మంత్రి హరీశ్ రావు నిన్న వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హరీశ్ రావుపై బీజేపీ నాయకురాలు విజయశాంతి విమర్శలు గుప్పించారు. ఇక చేరకలు లేవంటూ చిట్ చాట్ లో ఈటల చెప్పారని హరీశ్ రావు అంటున్నారని... బీజేపీని నిరంతరం గెలిపిస్తున్నది ప్రాణమిచ్చే కార్యకర్తల త్యాగాలు, బీజేపీ నమ్మే ప్రజల విశ్వాసాలు, రక్తమిచ్చే హైందవ ధర్మశ్రేణుల పోరాటాలు మాత్రమేనని ఆమె అన్నారు. చేరికల కమిటీ పేరు చెపుతూ, చిట్ చాట్ లను ప్రస్తావిస్తూ మీరు చేస్తున్న బీజేపీ వ్యతిరేక విమర్శల ప్రచారం ఎన్నటికీ నిలవదని అన్నారు. ఈ విషయం హరీశ్ రావు గారికి తెలవంది కాదని ఎద్దేవా చేశారు.

## రాగల రెండు రోజుల్లో తెలంగాణలో వానలు..!

## హైదరాబాద్‌లో చల్లబడ్డ వాతావరణం



**హైదరాబాద్**( ప్రశ్న న్యూస్) : రాగల రెండు రోజుల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.గురువారం నుంచి శుక్రవారం వరకు పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. శుక్రవారం నుంచి పొడి వాతావరణం ఏర్పడే సూచనలున్నాయని చెప్పింది. ఇదిలా ఉండగా.. బుధవారం హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. మేడ్చల్ జిల్లాలో పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో చిరుజల్లులు కురిశాయి. సూరారం, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ, కేపీహెచ్‌బీ కాలనీ, వివేకానందనగర్, నిజాంపేట, బాచుపల్లి ప్రాంతాల్లో ఈదురుగాలులతో వర్షం కురిసింది.

## ఉత్తర కొరియా

## తొలి అంతరిక్ష ప్రయోగం విఫలం..

- సముద్రంలోకి కూలిపోయిన గూఢచార ఉపగ్రహం



**ఉత్తర కొరియా** (ప్రశ్న న్యూస్): మిలిటరీ కార్యకలాపాల కోసం ఉత్తరకొరియా చేపట్టిన తొలి గూఢచార ఉపగ్రహ ప్రయోగం విఫలమయింది. ఈరోజు శాటిలైట్ ను ప్రయోగించిన కాసేపటికే అది సముద్రంలో కూలిపోయింది. ఈ విషయాన్ని కొరియా అధికారిక మీడియా ప్రకటించింది. ఫియాన్ గాన్ ప్రావిన్స్ లో ఉన్న సోమే శాటిలైట్ లాంచింగ్ గ్రౌండ్ నుంచి ఉత్తరకొరియా కాలమానం ప్రకారం ఉదయం 6.27 గంటలకు దీన్ని ప్రయోగించారు. చొల్లిమా-1 అనే రాకెట్ ద్వారా మల్లిగ్యోంగ్-1 అనే స్పై శాటిలైట్ ను ప్రయోగించారు. అయితే, రాకెట్ లో సాంకేతిక లోపం తలెత్తడంతో అది సముద్రంలోకి కూలిపోయింది. రాకెట్ ప్రయాణం తొలిదశ సక్రమంగానే ఉన్నప్పటికీ... రెండో దశలో ఇంజిన్ అసాధారణంగా పని చేయడంతో ఎల్లో సముద్రంలో కుప్పకూలింది. మరోవైపు, సెంట్రల్ మిలిటరీ కమిషన్ ఉపాధ్యక్షుడు రీ ప్యోంగ్ చోల్ మాట్లాడుతూ... లోపాలను పునఃసమీక్షించుకుంటామని, త్వరలోనే మరో ఉపగ్రహాన్ని ప్రయోగిస్తామని తెలిపినట్టు కొరియా అధికార మీడియా వెల్లడించింది. అణ్వాయుధ ప్రయోగాలు, ఆయుధాల తయారీలో దూసుకుపోతున్న కొరియాకు ఇదే తొలి అంతరిక్ష ప్రయోగం కావడం గమనార్హం. తొలి ప్రయోగమే విఫలం కావడం ఆ దేశ అధినేత కిమ్ జాంగ్ ఉన్ కు నిరాశను కలిగించే విషయమే.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588